ఫిబ్రవరి 2019

స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి : 01 సంచిక : 07 పేజీలు : 60

నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్‌ల శిక్షణ కొరకు ఎంపిక చేసిన శిక్షకులకులతో సమావేశమైన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు

టి.ఎస్.ఐ.ఆర్.డి

TSIRD

స్థానిక పాలన

సంపుటి : 01 సంచిక : 07

ఫిబ్రవరి 2019

ఎడిటర్

పౌసమి బసు, ఐ.ఏ.ఎస్.

సిఇఓ, టిఎస్ఐఆర్‌డి

ఎడిటోరియల్ బోర్డు

ఇ.ఆర్. బి. నరేంద్రనాథ్ రావు

జి. జయపాల్‌రెడ్డి

ఇ.ఎస్. నాయక్

బి. శేషాద్రి

ఎస్. రామకృష్ణ

వి. రఘురామ్

కె. యాదయ్య

ఎ.నాగేశ్వరరావు

కాన్సెప్ట్, ప్లానింగ్, ఎడిటింగ్, డిజైనింగ్

సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, టిఎస్ఐఆర్‌డి మరియు నవతెలంగాణ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాద్

Online Publications

టిఎస్ఐఆర్‌డి

రాజేంద్రనగర్

హైదరాబాద్ - 500 030

తెలంగాణ, ఇండియా.

ఫోన్ : 040 - 24018656

ఫ్యాక్స్ : 040 - 24017005

E-mail:editorsthanikapalana@gmail.com

Website: www.tsird.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికిగాని, టిఎస్ఐఆర్‌డికిగాని చెందినవిగా భావించనక్కరలేదు

విషయ సూచిక

ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్‌ల శిక్షణ కొరకు శిక్షకులకు శిక్షణా కార్యక్రమం ప్రారంభం 5

దేశానికే ఆదర్శంగా కేసీఆర్ ప్రజాహిత పథకాలు 7

చిరు ధాన్యాలు-బహుళ-ప్రయోజనాలు 9

సామాజిక సమస్యల పరిష్కారం కొరకు సామాజిక అభివృద్ధి నిధి 11

సాగుతో శ్రమలేని శ్రీ గంధంను ప్రోత్సహిస్తున్న తెలంగాణ 13

భారత రాజ్యాంగం - నేను ప్రతిపాధిస్తున్న ఈ తీర్మాణాన్ని చిత్తగించండి 16

జాతీయ బాలికల దినోత్సవము 19

టి.ఎస్.ఐ.ఆర్.డి.లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు 21

ప్రతి ఫలాలు ప్రేరణలు 22

గ్రామీణ మహిళల గౌరవం పెంచే సరి కొత్త సాధనం 27

రాళ్ళభూమిలో రతనాల పంట 28

అంతరించిపోతున్న108 జాతుల పక్షులు 29

పర్యావరణంపై మానవ ప్రభావం........31

వ్యవసాయ రంగంపై బడ్జెట్ ప్రభావం 35

తెలంగాణలో సుందర జలపాతాలు 38

అజోల్లా పెంపకం మరియు వ్యవసాయంలో ప్రాముఖ్యత 42

భారత రత్నాలు 44

నూరు శాతం(100%) మరుగుదొడ్ల వాడకం కోసం "స్వచ్ఛ సుందర్ శౌచాలయ్" 47

తెలంగాణ రాష్ట్రములో వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పుచేయు చట్టం, 2006 మరియు సవరణ వివరములు 50

నూతన చట్టమే ధ్యేయంగా...ఆదర్శ గ్రామాలే లక్ష్యంగా 53

వృద్ధులు.. సంపూర్ణ జీవితానికి నిలువెత్తు నిదర్శనాలు.. 55

వేసవిలో నువ్వుల సాగు లాభదాయకం 58

నూతన సర్పంచులు శిక్షణను సద్వినియోగం చేసుకోండి

నూతనంగా రూపుదిద్దుకున్న 2018 కొత్త పంచాయతీరాజ్ చట్టం రాష్ట్రంలో ఆదర్శ గ్రామాలు మరియు పరిపూర్ణమైన గ్రామపంచాయితీలు ఏర్పడాలని ఆశిస్తోంది.

కొత్తగా ఎంపికకాబడిన సర్పంచులు చట్టంలోని అంశాలను అర్థం చేసుకుని వారియొక్క బాధ్యతలను మరియు అధికారాలను గూర్చి అవగాహన కల్పించుకొనవలసిన అవసరం ఉంది. కాబట్టి ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పునాది శిక్షణ మరియు అవగాహనా కార్యక్రమం కొత్తగా ఎన్నికైన సర్పంచులకు దిశా నిర్ధేశం చేయగలదని తద్వారా వారు తమ కార్యకలాపాలను ఎంతో ఉత్సాహంతోను, అంకితభావంతోను నిర్వర్తించగలరని భావిస్తున్నాను.

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తమ సందేశంలో సర్పంచులకు శిక్షణ ఇచ్చే శిక్షకులతో మాట్లాడుతూ వారు ఆయా సర్పంచులు నూతన పంచాయితీరాజ్ చట్టంలోని అంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని తమతమ గ్రామాలను ఆదర్శగ్రామాలుగా తీర్చిదిద్దు రీతిలో శిక్షణ ఇవ్వవలసిందిగా కోరిరి.

ఈ మాసపు స్థానికపాలనలో నూతన సర్పంచుల శిక్షణ గూర్చి పూర్తి ప్రణాళికను సామర్థ్యపెంపు కార్యక్రమాలను గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానాన్ని గూర్చి వివరించడం జరిగింది.

ఈ యొక్క సంచిక ప్రచురణకు సహకరించిన సభ్యులకు అభినందనలు.....

(పౌసమి బసు)

ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్‌ల శిక్షణ కొరకు శిక్షకులకు శిక్షణా కార్యక్రమం ప్రారంభం

నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్‌ల శిక్షణ కొరకు శిక్షకులకు 6 రోజుల పాటు ఇచ్చే శిక్షణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఐ.ఆర్.డి) తేది 06.02.2019 నుండి 11.02.2019 వరకు చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా మొదటి రోజు అయిన 06.02.2019న శిక్షకులతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు ప్రగతిభవన్‌లో సుమారు 6 గంటల పాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధిలో ఎంతో కృషి చేసిన వ్యక్తులను సంస్థలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశ మొట్టమొదటి సామాజిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్.కె.డే దేశంలో పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. గ్రామాల వికాసానికి ఎస్.కె.డీ. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో నెలకొల్పిన ఎన్.ఐ.ఆర్.డి.ను గురించి ప్రస్తావించారు. అదే విధంగా వన్రాయ్ సొసైటీ స్వచ్ఛందంగా మహారాష్ట్రలోని గ్రామాల్లో వైకుంఠధామాలు నిర్వహించి చేసే సేవను వివరించారు. ఈ విధంగా గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి చెందుతాయని ఆనాటి పెద్దలు ఆకాంక్షించారని అందుకు వారు గ్రామాలు వేదికగా ప్రగతి ప్రణాళికలు రూపొందించారని ఈ మార్గంలోనే కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్‌లు సామాజికంగా గ్రామాభివృద్ధికి పాటుపడే విధంగా శిక్షకులు శిక్షణ ఇవ్వాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీలకు అవసరమయ్యే నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందని వాటిని సక్రమంగా ఉపయోగించుకునే విధంగా సర్పంచ్‌లను తీర్చిదిద్దాలని శిక్షకులకు సూచించారు. మంచి నీరు.విద్యుత్ సరఫరా, రహదారుల నిర్మాణం వంటి ముఖ్యమైన పనులన్నీ నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నందున గ్రామపంచాయతీలు మిగిలిన వాటిపై శ్రద్ధ పెట్టె విధంగా ముందుకెళ్ళాలని చెప్పారు. చట్ట సభల్లో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే పదాలు పోవాలని గ్రామాల్లో అధికారం అనే మాట రాకూడదు. ప్రజా ప్రతినిధులంతా తాము ప్రజా సేవకులమే తప్పా అధికారం చెలాయించే వాళ్ళం కాదన్న భావన వాళ్ళలో కలిగించాలని చెప్పారు.

నూతనంగా రూపొందిన పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం పంచాయతీ భాధ్యతలు, విధులు, నిధులు, సమకూర్చే మార్గాలు, ఖర్చు పెట్టె పద్ధతులు, ప్రజా ప్రతినిధులకు నైతిక నియమాలు మొదలగు వాటిపై క్షుణ్ణంగా శిక్షకులు సర్పంచ్‌లకు వివరించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ తన పరిదిలోని వనరులు అవసరాలను బేరేజు వేసుకుని ఐదేళ్ళ గ్రామ ప్రణాళిక గ్రామాభివృద్ధికి తోడ్పడే విధంగా వారిని సమయితం చేయాలని

సూచించారు. గ్రీన్ విలేజ్-క్లీన్ విలేజ్ నినాదంతో గ్రామంలో పచ్చదనంకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామ పరిధిలో పచ్చదనాన్ని పెంచడం గ్రామ పంచాయతీల ముఖ్యమైన బాధ్యతల్లో ఒకటిగా సూచించారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలు గ్రామ పంచాయతీ పంపణీ చేయాలన్నారు.

అందుకు గ్రామ పంచయతీ పరిధిలో అటవీ శాఖల సహాయంతో ఒక నర్సరీ ఏర్పాటు చేసుకోవాలని అదే విధంగా గ్రామంలో పారిశుద్య నిర్వాహణ పక్కాగా జరగాలన్నారు. ట్రై ఆటోసైకిల్స్ సకాళ్ళుల ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలన్నారు. అందుకే గ్రామపంచాయతీ రెండు డబ్బాలను ప్రతి ఇంటికి సరఫరా చేయాలన్నారు. సేకరించిన చెత్తను డంపింక్ యార్డుకు తరలించి దానికి వర్మికం పోస్ట్‌గా తయారు చేసుకునే విధంగా సర్పంచ్‌లకు సూచించాలని చెప్పారు. ప్రతి గ్రామంలో వైకుంతధామం నిర్వాహణ చేసుకోవాలని అన్ని గ్రామాల్లో 6 నెలల లోపు వైకుంతధామం ఖచ్చితంగా ఏర్పాటు చేసుకునే విధంగా సర్పంచ్‌లకు అవగాహన కల్పించాలన్నారు. ఖచ్చితంగా 100 శాతం పన్నులు వసూలు అయ్యే విధంగా సర్పంచ్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్‌లు గ్రామంలోనే ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుని. గ్రామ అవసరాలు గుర్తించి పరిష్కరించడానికి చొరవ చూపడం, పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించడం వీది దీపాలు రాత్రి పూట వెలిగేలా పగటి పూట ఆర్పేలా చర్యలు తీసుకోవడం, వివాహాలు, జనన, మరణ రిజిస్ట్రేషన్‌లు మొదలగు రికార్డులపై సర్పంచ్‌లకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని రిసోర్స్ పర్సన్‌లకు సూచించాలి.

అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ జనాభా 2.2 కోట్లు ఉందని ఈ జనాభాకు కేంద్ర ఆర్థిక సంఘం ద్వారా మన రాష్ట్రానికి 1,628 కోట్ల రూపాలయులు వస్తున్నాయని దీనికి రాష్ట్ర ఆర్థిక సంఘం నుండి ఇంకో 1,628 కోట్లు జతపర్చి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పూనుకుంటునందని తెలిపారు. దీనికి తోడు సంవత్సరమునకు ఉపాధి హామి పనుల నిధులు 3500 కోట్లు, అదే విధంగా రాష్ట్ర బడ్జెట్‌లో కెలాయించే నిధులు మొత్తం కలిపి ఐదేళ్లలో 40 వెల కోట్లు గ్రామలను సమకూరుతాయని వివరించారు. ఈ మొత్తం ఆయా గ్రామ పంచాయతీలు జనాభా సంఖ్యను బట్టి ఇవ్వడం జరుగుతుందని అందువల్ల గ్రామాలను నిధులు విషయంలో కోరత ఉండబోదని ఈ విషయాన్ని సర్పంచ్‌లకు అవగాహన కల్పించాలని శిక్షకులకు వివరించారు.

అదే విధంగా పంచాయతీల్లో నిధులు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారో తెలుసుకోవడానికి 25 బృందాలను త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ బృందాలు గ్రాయపంచాయతీల్లో పర్యటించి జరిగే పంచాయతీల్లో జరిగే అక్రమాలు నిధుల దుర్వినియోగం మొదలగు అంశాలపై సమాచారం సేకరిస్తారని తెలిపారు ఏ విషయంలో ఎక్కడైనా తేడా కనిపిస్తే సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు సెక్రటరీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అవినీతి సర్పంచ్‌లపై చర్యలు తీసుకున్న తరువాత న్యాయస్థానాలకు వెళ్ళే అవకాశం లేకుండా పంచాయతీ రాజ్ చట్టం-2018లో పొందుపరచిన విషయాన్ని కూడా ఈ సర్పంచ్‌లకు తెలియజేయాలన్నారు. రిసోర్సుపర్సన్ లకు అవగాహన కల్పిస్తూ మాట్లాడిన ముఖ్యమంత్రి వరంగల్ జిల్లా గంగదేవిపల్లి గ్రామం గురించి వివరించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దిన కూసం రాజమౌళి ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా మహిళల సాధివకారతకు నిజామాబాద్ జిల్లా అంకాపూర్‌ను ఒక ఉదాహరణగా చెప్పారు. గ్రామాలు స్వయం సంవృద్ధికి, లాభదాయక వ్యవసాయానికి ఆ గ్రామం ఒక రోల్ మోడల్ అని తెలిపారు. హైదరాబాద్ నగర శివారు ప్రగతి రిసార్ట్‌లో ఒక్క దోమ లేకుండా పరిసరాలను ఎలా కాపాడుకోవాలో ఈ రిసార్ట్ చేసి చూపించిందని ఈ మూడు ప్రదేశాలను ఈ శిక్షకులకు చూపించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల రూపురేఖలు మారాలంటే సర్పంచ్‌లు వార్డు మెంబర్‌లు కృతినిశ్చయంతో పని చేసినప్పుడే గ్రామాలు అభివృద్ధికి నోచుకుంటాయని అందుకు రిసోర్స్ పర్సన్స్‌లో వారిలో మార్పు తీసుకొచ్చే ఏజెంట్లుగా తయారు చేయాలని చెబుతూ కార్యక్రమం ముగించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.కె. జోషి ఐ.ఎ.ఎస్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు శ్రీ రాజీవ్ శర్మ ఐ.ఎ.ఎస్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్ ఐ.ఎ.ఎస్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమీషనర్ నీతు కుమారి ప్రసాద్ ఐ.ఎ.ఎస్, టి.ఎస్.ఐ.ఆర్.డి. ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీమతి పౌసమి బసు ఐ.ఎ.ఎస్, సి.ఎం.వో కార్యదర్శి శ్రీమతి స్మితా సబర్యాల్ ఐ.ఎ.ఎస్, కొంత మంది ఎమ్మెల్యేలు మరియు టి.ఎస్.ఐ.ఆర్.డి., సెర్ఫ్ అదికారులతో పాటు 320 మంది రిసోర్స్ పర్సన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇ.ఆర్. బి.నరేంద్రనాథ్ రావు

జాయింట్ డైరెక్టర్, టి.ఎస్.ఐ.ఆర్.డి

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు పథకం దేశానికే ఆదర్శమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో రైతును రాజును చేసేందుకు రైతు బంధు పథకాన్ని ప్రారంభించారు. తెలంగాణలో ఈ పథకం విజయవంతం కావడంతో కేంద్ర ప్రభుత్వం పంట పెట్టుబడి మద్దతు పథకాన్ని ప్రకటించింది. తెలంగాణ ఇరుగు పొరుగు రాష్ట్రాలు కూడా రైతుకు ఆర్థిక తోడ్పాడు ఇచ్చే పథకాలను రచించుకుంటున్నాయి. 2019 – 20 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను రూపొందించుకొనే కసరత్తులో అత్యధిక రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలకు ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభించడంతో పాటు లబ్దిదారులు ప్రభుత్వానికి అండగా నిలబడటంతో దేశమంతా తెలంగాణ వైపు చూస్తుంది. రైతు బంధు పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం 2018 మే 10న ప్రకటించింది. పథకం అమలుకు రూ. 12000 కోట్లు కేటాయించింది. ఎకరాకు రూ. 4000ల చొప్పున ఏటా రెండు విడతలుగా 58.33 లక్షల మంది రైతులకు నగదు అందచేస్తుంది. ఈ పథకం ప్రధాన మంత్రి నరేంద్రమోదీని ఎంతగానో ఆకట్టుకుంది. జాతీయ స్థాయిలో రైతుల కోసం పీఎం కిసాన్ పథకం రూపకల్పనకు దోహదపడింది. కేంద్రం ప్రకటించిన కొత్త పథకం కింద దేశంలోని రైతులకు ఏటా రూ. 6 వేల నగదు సహాయం అందే అవకాశం ఉంది. విడతకు రూ. 2 వేల చొప్పున నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేసేందుకు ప్రణాళిక సిద్ధమవుతుంది. 2019 – 20 లో ఈ పథకానికి కేంద్రం రూ. 75 వేల కోట్లు కేటాయించింది. దాదాపు 12 కోట్ల మంది రైతులు లబ్ది పొందే అవకాశం ఏర్పడింది.

కేసీఆర్ ముందు చూపుతో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు దేశంలోని రైతులందరికీ ఆర్థిక ప్రయోజనం చేకూర్చబోతుంది. తెలంగాణ రైతులతో పాటు దేశంలోని రైతులంతా నగదు సహాయం పొందడానికి దారి చూపింది. దేశంలోని మధ్య తరహా రైతు కుటుంబాలకు కేంద్రం ప్రకటించిన పథకం భరోసాను కలిగించబోతుంది. పెట్టుబడి సాయం అందుతుందనే ధీమా రైతాంగంలో ఏర్పడింది. దీనికంతటికీ కేసీఆర్ కారణమే వాస్తవం ఇప్పటికే దేశమంతా తెలిసిపోయింది.

ఈ పథకం ద్వారా తెలంగాణలోని 5 ఏకరాల్లోపు వ్యవసాయ భూములు కలిగి ఉన్న 47.08 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందబోతున్నారు. మొదటి విడత రూ. 2 వేల చొప్పున రూ. 941 కోట్లు తెలంగాణ రైతుల ఖాతాలో జమ కాబోతున్నాయి. తెలంగాణ రైతుకు ఏటా రూ. 2824 కోట్లు కేంద్ర పథకం ద్వారా జమ కాబోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రెండు విడతల్లో ఎకరానికి రూ. 4 వేల చొప్పున రైతులకు అందచేసింది. ఎన్నికల హామీ మేరకు రాబోవు కాలంలో ఏటా ఎకరానికి రూ. 10 వేల చొప్పున అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో 2019 – 20 వార్షిక బడ్జెట్‌లో రైతు బంధు పథకానికి రూ. 15000ల కోట్లు అవసరమని అధికారులు బావిస్తున్నారు. గత సంవత్సరం

రూ. 12000ల కోట్లు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వం ఇక మీదట మరో రూ. 3000 వేల కోట్లు అదనంగా రైతులకు అందించబోతుంది. కేంద్రం అందించే రూ. 6000లకు తోడుగా తెలంగాణ ప్రభుత్వం ఏటా రూ. 10 వేలు అందిస్తుందా లేక రెండు పథకాలను మిళితం చేస్తుందా అనే అంశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొనవలసి ఉంటుంది. రైతుల ప్రయోజనాలను ఆశించి తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగంపై లక్షల కోట్లు ఖర్చు చేస్తుంది. చెరువులను పునరుద్ధరించడం, సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడంతో కోటి ఎకరాలకు నీరందించేందుకు చర్యలు తీసుకుంటుంది.

ప్రభుత్వం తీసుకొనే చర్యలతో రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నాటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. గులుసుకట్టు చెరువును పూడిక తీయడంతో సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు పంట దిగుబడి భారీ స్థాయిలో పెరిగింది. పంటల అధిక దిగుబడికి తగినట్టుగా మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం. పౌరసరఫరాల సంస్థ ద్వారా ధాన్యం కొనుగోలు చేయడంతో రైతుకు ప్రభుత్వంపై భరోసా ఏర్పడింది. ప్రాజెక్టుల కింద కూడా పంటల దిగుబడి అశించిన దానికంటే కూడా అదికంగా ఉండటంతో రైతు సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టుల పనులు పూర్తయిన పక్షంలో తెలంగాణలో ఇక రైతే రాజు అనే నానుడి ప్రతి గ్రామంలో వినిపించడం ఖాయమంటున్నారు. వ్యవసాయ దండగ కాదు పండుగ అనే నానుడిని నిజం చేయడానికి కంకణం కట్టుకున్న కేసీఆర్ క్రుషి ఫలితంగానే వ్యవసాయ రంగం పరిడవిల్లుతోంది. రైతు సంతోషంగా ఉంటున్నాడు. పంటల దిగుబడిపై ద్రుష్టి కేంద్రీకరిన్తున్నాడు. రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతున్నాయి. రైలులోగిల్లలో ధాన్య రాశులు

దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో పాడీ పంట పరిడవిల్లుతుంది. కేసీఆర్ ముందు చూపు చర్యలు ఇప్పుడు దేశాన్ని ఆకట్టుకుంటున్నాయి.

అనేక రాష్ట్రాలు తెలంగాణ పథకాలను అనుసరించే ప్రయత్నంలో నిమగ్నమయ్యాయి. సాగునీరు, తాగునీరు, వ్యవసాయం, సంక్షేమ పథకాలను ఇరుగుపొరుగు రాష్ట్రలు అధ్యయనం చేస్తున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో అమలు జరిపిన సంస్కరణలను దేశంలోని అత్యధిక రాష్ట్రాలు అమలు జరపడానికి ముందుకొస్తున్నాయి. ప్రజా సంక్షేమ పథకాలను కూడా కేంద్రం పరిగణలోకి తీసుకోవడం వేనుక కేసీఆర్ ముందు చూపే ప్రధాన కారణం. కేసీఆర్ ప్రభుత్వం అమలు జరుపుతున్న రైతుబంధు పథకంతో పాటుగా డబుల్ బెడ్ రూమ్ గ్రుహ నిర్మాణం, కల్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా, హరితహరం, గొర్రెల పంపిణీ పథకాలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశాలయ్యాయి. ఈ పథకాలన్ని విజయవంతం కావడం. పథకాల అమలు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేయడం, పేదల జీవితాలకు భరోసా కలిగించడం ఒకవైపు కాగా విద్య, పారిశ్రామి రంగంలో తీసుకున్న నిర్ణయాలు కూడా అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నాయి.

అన్ని వర్గాల పేద విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం, పెట్టుబడులను ఆకర్శించి ఉపాధి, ఉత్పాదకతను ఊతమివ్వడం లాంటి కార్యక్రమాలు దేశంలోని అన్ని వర్గాలలో చర్చనీయాంశం అయ్యాయి. రాజకీయాలకు అతీతంగా ఇప్పటికే కొన్ని ప్రభుత్వాలు కేసీఆర్ పథకాలను కాపీ కొట్టాయనే ప్రచారం కూడా జరుగుతుంది. అభ్యుదయ ఆదర్శాలతో కేసీఆర్ ముందు చూపుతో తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు జరుపుతున్న పథకాలు తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలుపుతున్నాయి.

– పతంగి శంకర్, సీనియర్ జర్నలిస్ట్

చిరు ధాన్యాలు-బహుళ-ప్రయోజనాలు

మన దేశంలో హరిత విప్లవం ఆహార భద్రతకు బాటలుపరచింది. ఆరు, ఏడు దశకాల్లో అది సాగు రంగం గతిని మార్చింది. మేలైన విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుమందులు, మెరుగైన సాగు నీటి వనరులు, యాంత్రీకరణతో కూడిన హరిత విప్లవం వల్ల ఆహారం, వాణిజ్య పంటల అధికోత్పత్తికి మార్గం సుగమమైంది. విప్లవాత్మక సాగు విధానాలకు రైతులూ అలవాటుపడ్డారు. నీటి సౌకర్యాలు, అధిక దిగుబడినిచ్చే వంగడాలు, కృత్రిమ ఎరువులు ఉపయోగించుకొని మంచి ఫలసాయం సాధించారు. ఇవన్నీ సానుకూలాంశాలు. అయితే ఇదే సమయంలో పర్యావరణం, పౌష్టికాహార సమస్యలు తలెత్తాయి. పంటల సాగు సరళి మారిపోయింది. సంప్రదాయ పంటలు కనుమరుగయ్యాయి. చిరు ధాన్యాలకు ఆదరణ మందగించింది. రైతులూ ఆహార, వాణిజ్య పంటలవైపు పరుగుతీశారు. తృణధాన్యాల సాగును విస్మరించారు. దరిమిలా 1960 నుంచి నేటి వరకు సాగు విస్తీర్ణం సగానికి సగం తగ్గిపోయింది. కాలుష్య, రసాయనపూరిత ఆహార పంటల వల్ల వ్యాధుల సమస్య పెచ్చరిల్లడంతో ఇన్నేళ్లకు ప్రజల చూపు చిరుధాన్యాలవైపు మళ్లింది. ఇటీవలి కాలంలో సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమయ్యే విధానాలపై అవగాహన విస్తరిస్తోంది. ఆ పంటలకు గిరాకీ ముమ్మరిస్తోంది. అయినా వాటిని కొనాలంటే రైతుల వద్ద, దుకాణాల్లో ఆ ఉత్పత్తులు దొరకడంలేదు. తెలుగు రాష్ట్రాల్లో వీటి సాగు తక్కువగా ఉన్నందువల్ల ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. చిరుధాన్యాలు లేదా తృణధాన్యాలు (millets) ఆహారధాన్యాలలో చిన్న గింజ కలిగిన గడ్డిజాతి పంటలు. వీటిని ప్రపంచవ్యాప్తంగా ఆహారంకోసం మరియు పశుగ్రాసం కోసం పెంచుతున్నారు. ఇవి ఒక శాస్త్రవిభాగం కాదు వీటి సామాన్య లక్షణం చిన్న విత్తనాన్ని కలిగియుండడం మాత్రమే. ఇవి నీరు తక్కువగా అందే మెట్టప్రాంతాలలో పండి, పేదదేశాల ప్రజలకు ఆహారపు అవసరాల్ని తీరుస్తాయి.

చిరుధాన్యాలలో రకాలు

చిరుధాన్యాలలో చాలా జాతుల మొక్కలు (Poaceae) కుటుంబంలో ముఖ్యంగా (Panicoideae) ఉప కుటుంబంలో ఉన్నాయి.

వీనిలో ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యత ననుసరించి ముఖ్యమైన జాతులు

1. జొన్నలు (Sorghum)
2. సజ్జలు (Pearl millet)
3. కొర్రలు (Setaria italica)
4. వరిగెలు (Proso millet)
5. రాగులు (''Finger millet)

చిరుధాన్యాల ఉపయోగాలు

చిరుధాన్యాలు ప్రాచీనకాలం నుంచి మానవ పరిణామక్రమంలో ప్రముఖపాత్ర పోషించాయి. వర్షాభావ మరియు ఎడారి ప్రాంతంలో ఈ ధాన్యాలు మానవులకు, పశువులకు ముఖ్య ఆహారం. భారతదేశములో జొన్నలు, సజ్జలు, రాగులు, వరిగెలు ఈనాటికీ వాడుకలో ఉన్నాయి. ఆఫ్రికా ఖండంలో కూడా త్రుణధాన్యాలు ప్రధానాహారం.

ఈజిప్ట్ నందు, గ్రీస్ లో క్రీ.పూ లోనే చిరుధాన్యాలతో మద్యమును తయారుచేసారు. చైనా, జపాన్, ఇండొనేషియా లలో నూడుల్స్ తయారీకి ఈనాటికీ వాడుచున్నారు.

ఈ ధాన్యాలను ప్రాంత ఆహార అలవాట్లను బట్టి జావ గానూ,

రొట్టె గానూ, లేదా సంకటి గానూ వాడెదరు. ఈ ధాన్యాల గడ్డి పసుగ్రాసంగా పనికి వచ్చును. నవీనకాలంలో త్రణధాన్యాల వాడుక తగ్గిననూ ప్రస్తుతకాలంలో వీటి వాడుక పెరుగుతున్నది.

పోషక విలువలు

చిరుధాన్యాలు పోషక విలువలలో దాదాపు గోధుమలతో సరితూగును. మాంసకృత్తులు దాదాపు 10% బరువును కలిగివుంటాయి. విటమిన్ బి12, బి17, బి6, కూడా ఎక్కువ శాతం వుంటాయి. ఎక్కువ పీచుపదార్థాలు కలుగివుంటాయి కాబట్టి చిరుధాన్యాలు అరుగుదలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. ఇంకా చిరుధాన్యాలు పిల్లలకు, వృద్ధులకు కావలసిన పోషకాలు ఎక్కువగా వుండుటచేత భారతదేశంలో వీటివాడుక ఎక్కువ.

అల్పాహారం అనేది రోజులో అతి ముఖ్యమ్కైన భోజనం. ఈ పోషక ఆహారం మీ శరీరానికి చాలా అవసరం. ఆరోగ్యకరమ్కైన అల్పాహారంలో తృణధాన్యాలు అనేవి ఒక పరిపూర్ణ మైన ఎంపికగా ఉన్నాయి. ఇప్పుడు ఎందుకు ఆశ్చర్యపోతున్నారు? నేడు ఈ ఆర్టికల్ లో దాని గురించి తెలుసుకోవడానికి వీలు ఉంది. అల్పాహారంలో తక్కువ కేలరీలు, అధిక ప్రోటీన్ విటమిన్లు మరియు ఖనిజాలు ఎక్కువ మొత్తంలో ఉండాలి. ఈ మొత్తం కలయిక రోజులో ఒక ఆరోగ్యకరమ్కైన ప్రారంభం పొందడానికి అవసరం. మరోవైపు,ఒక బిజీ షెడ్యూల్ తో, మీకు ఒక ఆరోగ్యకరమ్కైన అల్పాహారంపై దృష్టి పెట్టటానికి సమయం లేకపోవచ్చు. ఈ కారణంగా, మేము వండటానికి సులభంగా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహార ధాన్యాల గురించి చెప్పుతున్నాం. వాణిజ్య పరంగా అందుబాటులో ఉండే తృణధాన్యాల కిట్ లోని పదార్థాల గురించి సరైన సమాచారాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. అదే సమయంలో ఒక కప్పు ఉత్తమ త ృణధాన్యాల సులభమైన ఎంపిక ఆరోగ్యకరముగా ఉంటుంది. ఒక ఆరోగ్యకరమ్కైన తృణధాన్యాల విషయానికి వచ్చినప్పుడు అనేక ఎంపికలు ఉన్నాయి. మీరు మార్కెట్ లో అధ్యయనం మరియు వివిధ రకాల తృణధాన్యాలను పొందవచ్చు. కాబట్టి మీకు కేవలం ఒకే రకంతో విసుగు రాదు.

ఫ్రోస్టెడ్ గోధుమ (Frosted wheat)

ఇది అత్యంత ఆరోగ్యకరమ్కైన అల్పాహార ధాన్యాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఫ్రోస్టెడ్ గోధుమలో ప్రోటీన్ మరియు ఫైబర్ సమృద్ధిగా ఉన్నాయి. దీనిలో మంచి పోషక విలువలు ఉన్నాయి.

పోస్ట్ గ్రేప్ నట్స్ (Post Grape nuts)

ఇవి చిన్న చిన్న నగ్గెట్స్ గా ఉంటాయి. అలాగే ఇవి చిన్న పరిమాణంలో కనిపిస్తాయి. ఫైబర్ ఏడు గ్రాములతో ఒక అద్భుతమ్కైన మూలంగా ఉంది. గ్రేప్ నట్స్ లో ప్రోటీన్, ఇనుము మరియు అవసరమ్కైన పోషకాలు ఉన్నాయి.

చీరియోస్ (Cherios)

ఇది తక్కువ కేలరీల ఆహారంగా ఉంది. ఇది అత్యంత ఆరోగ్యకరమైన అల్పాహార ధాన్యాలలో ఒకటి. దీని తక్కువ చక్కెర కంటెంట్ మరొక ప్రయోజనంగా ఉంది. పిల్లల కోసం ఉత్తమ ఎంపికగా ఉంది.

హోల్ గ్రెయిన్ పఫ్స్ (Whole grain puffs)

ఆ ధాన్యపు పఫ్స్ కూడా మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. ఈ ధాన్యం పౌష్టికాహార విలువ జోడించడంలో సహాయం చేస్తుంది. తృణధాన్యాలలో చక్కర సున్నా గ్రాములు ఉంటుంది.

ఫాస్ట్ ఫుడ్ కల్చర్ తోనే రాగోలు ఎక్కువైపోతున్నాయి. రోగాల బారి నుంచి గట్టెక్కాలంటే చిరుధాన్యాలు తీసుకోవాలని న్యూట్రీషన్లు అంటున్నారు. చిరు ధాన్యాలు మన శరీరానికి కావాలసిన పోషకాలను అందిస్తాయి. బియ్యం, గోధుమలు, బార్లీ, సజ్జలు, మొక్కజొన్నల్ని వండి తినడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఇంకా ఫాట్ తగ్గుతుంది. ఊబకాయాన్ని దూరం చేసుకోవచ్చునని న్యూట్రీషన్లు చెబుతున్నారు. రాగి, మొక్కజొన్న, సజ్జలు వంటి ధాన్యాలను వండి తినడం ద్వారా మధుమేహం, ఒబిసిటీని దూరం చేసుకోవచ్చు. చిరుధాన్యాల్లో ఫైబర్, సున్నం, ఫాస్ఫరస్ వంటివి పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీర్ణశక్తిని పెంపొందింపజేస్తాయి. శరీర ఉష్ణోగ్రతను క్రమంగా ఉంచుతాయి. అనవసర కొవ్వును తగ్గిస్తాయి. బిడ్డతల్లులకు పాలుపడుతాయి. ఐరన్, క్యాల్షియం పుష్కలంగా ఉండే చిరు ధాన్యాలను తీసుకోవడం ద్వారా మహిళల్లో నెలసరి సమస్యలకు కూడా చెక్ పెట్టవచ్చు.

పాలిష్ పట్టిన బియ్యం, శుద్ధి చేసిన గోధుమ వంటకాలు రోగాలకు కారణమవుతున్నాయన్నది పరిశోధనల సారాంశం. చిరుధాన్యాల ఆహారం ఈ సమస్యను తప్పిస్తుంది. చక్కెర వ్యాధి అవకాశాన్ని తగ్గిస్తుంది. మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి కావాల్సిన మాంసకృత్తులు, పిండిపదార్థాలు, ఖనిజ లవణాలు, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇటీవలి కాలంలో చిరుధాన్యాల గొప్పదనాన్ని అంతా గుర్తిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వమూ 2014 నుంచి జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా చిరుధాన్యాల సాగు, వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. ఏపీ, తెలంగాణ సహా 13 రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు అమలవుతున్నాయి. చిరుధాన్యాల విప్లవంకోసం 'మిల్లెట్ మిషన్'ను ప్రారంభించింది. 2018 ను జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా అనుసరించింది. 2023 ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా యునెస్కో ప్రకటించింది.

బి.ప్రసన్న కుమార్
రీసెర్చ్ స్కాలర్

సామాజిక సమస్యల పరిష్కారం కొరకు

సామాజిక అభివృద్ధి నిధి

గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) ఆవిర్భావం నుండి అనేక సంక్షేమ కార్యక్రమాలు, జీవనోపాధుల ద్వారా అదాయాభివృద్ధి కార్యక్రమాలతో పాటు మహిళల సమస్యల పరిష్కారానికి జెండర్ ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా వరకట్న వేధింపుల నివారణ, మహిళల అక్రమ రవాణాను అరికట్టుట, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలను అరికట్టడం మొదలగునవి. వీటి కోసం మండల సమాఖ్య స్థాయిలో ఉచిత కుటుంబ సలహా కేంద్రాలను ఏర్పాటు చేసి సోషల్ యాక్షన్ కమిటి (SAC) సభ్యుల ద్వారా కౌన్సిలింగ్ పద్ధతిలో కుటుంబ తగాదాలను పరిష్కరించడం, మహిళలకు రక్షణగా నిలుస్తున్న చట్టాలు, మహిళలు మరియు కిషోర బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు మరియు బాధిత మహిళలకు అండగా నిలబడడం, లింగ నిర్ధారణ పరీక్షలపై నిఘా లాంటి కార్యక్రమాలను చేపడు తున్నారు. మహిళలకు సామాజిక స్పృహ కల్పించటం, వారి హక్కులను తెలుసుకొని సాధించడంలో జెండర్ విభాగం ప్రధాన భూమిక పోషించింది. ఈ చక్కని కార్యక్రమం మరింత సమర్ధవంతంగా కొనసాగుటకు మహిళా సంఘాలు మరింత భాధ్యతాయుతమైన పాత్ర పోషించుటకు, తమ వంతు భాగస్వామ్యాన్ని అందించాలని గుర్తించడం జరిగింది.

గ్రామ స్థాయిలో పేద మహిళలు వారికి వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు లేక సెర్ప్ సంస్థ ద్వారా విడుదలయ్యే నిధుల గురించి ఎదురుచూడక సంఘ సభ్యులందరూ జెండర్ నిధిని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించి, తదనుగుణంగా 2009వ సంవత్సరంలో ప్రతీ సంఘ సభ్యురాలు నెలకు ఒక రూపాయి చొప్పున అనగా సంవత్సరానికి రూ. 12/- చెల్లించి జెండర్ ఫండ్ సమకూర్చుకొని అట్టి నిధి ద్వారా పూర్వ 9 గ్రామీణ జిల్లాలలోని కొన్ని మండలాలలో జెండర్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

అయితే ప్రస్తుతం జెండర్ కార్యక్రమాలతో పాటు దివ్యాంగుల మనో వికాస కేంద్రాల నిర్వహణ, సామాజిక సమస్యలు చేపట్టడం, శిక్షణలు, ఆరోగ్యం, పోషణ పారిశు ద్ధ్యం, విద్య మరియు వివిధ సామాజిక అంశాలపై పని చేయుటకు ప్రస్తుతం అన్ని జిల్లాలలో నిధి సేకరణ చేయాలని నిర్ణయించి, ప్రతీ సభ్యురాలు నెలకు రెండు రూపాయల చొప్పున అనగా సంవత్సరానికి రూ. 24/- చెల్లించి సామాజిక అభివృద్ధి నిధి (జెండర్ నిధి)ని ఏర్పాటు చేసుకోవాలని మరియు ఇట్టి నిధుల సేకరణ, వినియోగం పారదర్శకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధంగా అమలు చేసే విధంగా ఉండాలని మార్గదర్శక సూచనలు రూపొందించినారు, దీనిలో బాగంగా జిల్లాలలోని

ప్రతి మండలం నుండి 5గురు పాలకవర్గ సభ్యులతో జిల్లా సమాఖ్యల సమావేశాలు నిర్వహించి, సామాజిక అభివృద్ధి నిధి యొక్క ప్రాధాన్యత మరియు అవసరాన్ని తెలియచేయడం మరియు నిధి ఏర్పాటుకై 30 జిల్లా సమాఖ్యల సమావేశాల ద్వారా తీర్మాణం చేయడం జరిగింది.

సామాజిక అభివృద్ధి నిధి సేకరణ

ఈ మార్గదర్శక సూచనల ప్రకారం ప్రతి సంవత్సరం, ప్రతీ సభ్యురాలు చెల్లించే రూ.24/-ల సామాజిక అభివృద్ధి నిధిని చిన్న సంఘం సమావేశంలోనే వసూలు చేయాలి. వసూలైన మొత్తాన్ని ఖచ్చితంగా సంఘం పుస్తకాల్లో నమోదు చేసి, గ్రామ సంఘం సమావేశంలో చెల్లించి మరల అక్కడ నుండి చెక్కు ద్వారా గానీ/ ఆన్ లైన్ బదిలీ ద్వారా గానీ మండల సమాఖ్యకు ఖాతాకు చెల్లించాలి.

మండల సమాఖ్యకి వచ్చిన మొత్తం సామాజిక అబివృద్ధి నిధి నుండి 20% నిధిని మండల సమాఖ్య సామాజిక అభివృద్ధి నిధి ఖాతాలో పెట్టుకొని మిగిలిన 80% నిధిని ప్రత్యేకంగా తీసిన జిల్లా సమాఖ్య సామాజిక అభివృద్ధి నిధి ఖాతాకు చెక్కు ద్వారా గానీ/ ఆన్ లైన్ బదిలీ ద్వారా గానీ చెల్లించవలెను.

సామాజిక అభివృద్ధి నిధి నిర్వహణ/వినియోగం

సామాజిక అభివృద్ధి నిధిని సామాజిక సమస్యల గుర్తింపు, పరిష్కారం, శిక్షణలు మరియు మనోప్రగతి కేంద్రాల నిర్వహణ కోసం ఈ క్రింద తెలిపిన కొన్ని కార్యక్రమాలకు వినియోగించవలెను.

సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు నెలవారీ సమీక్షా సమావేశాల నిర్వాహణ ఖర్చు, జిల్లా కాల్ సెంటర్ ఖర్చులు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు కేసులు పరిష్కరించేందుకు అయ్యే స్టేషనరీ, జిరాక్స్, ప్రింటింగ్, కేస్ ఫైల్ నిర్వహణ ఖర్చులు, కేసులను పరిష్కరించినందుకు గౌరవ వేతనము మరియు రవాణా భత్యము ఖర్చులు, మనోప్రగతి కేంద్రాల నిర్వహణకు మరియు సిబ్బంది గౌరవ వేతనము ఖర్చులు, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకొనుటకు, సంఘాలలోని సభ్యులకు ఆరోగ్యం-పోషణ, పారిశుద్ధ్యం, విద్యా మరియు జెండర్ కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఉపయోగించవచ్చును.

ఒకవేళ జిల్లాలో వసూలైన సామాజిక అభివృద్ధి నిధి నుండి పై కార్యక్రమాల నిర్వహణకు నిధులు సరిపడకపోయినట్లయితే జిల్లాలలోని ఏదేని ప్రభుత్వరంగం లేక ప్రయివేట్ సంస్థల నుండి CSR నిధులు సేకరించి కూడా నిర్వహించవచ్చును.

- రవి పూరేటి , సెర్ప్ తెలంగాణ

సాగుతో శ్రమలేని శ్రీ గంధంను ప్రోత్సహిస్తున్న తెలంగాణ

"రైతు బంధు, రైతు భీమా" పథకాలను ప్రవేశ పెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల జీవితాలలో వెలుగులు నింపడానికి మరో సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచ వ్యాపితంగా మంచి గిరాకి కలిగిన అవసరాలకు సరిపడ ఉత్పత్తి జరగని, ప్రపంచంలో కేవలం ఎనిమిది దేశాల్లో మాత్రమే సాగుకు అనువైన వాతావరణం కలిగిన, మంచి ధరనందిస్తూ, సాగుదారులకు ఊహించినంతటి ఆధాయాన్ని సమకూర్చే సాగుదారుల కుటుంబాలలో సిరులు కురిపించే శ్రీగంధం సాగును ప్రోత్సహంఇచే దిశగా తెలంగాణ ఉద్యాన శాఖ ముందుకు సాగుతుంది.

శ్రీ గంధం శ్రమ పడకుండా ఆధాయం తెచ్చే పంట. పెట్టుబడి తక్కువతో రైతుల్ని ఆర్థిక ఇబ్బందులకు గురి చేయని పంట, ప్రత్యేకంగా ఎరువులు, క్రిమి సంహారక మందులు అవసరం లేని పంట అంతే కాదు శ్రీగంధం తోటలకు లేదా చెట్లకు ప్రత్యేకంగా నీటి తడులు అందించాలి అవసరం కూడా లేని పంట కాపలా చేయాల్సిన అవసరం గాని లేని పంట శ్రీగంధం. శ్రీగంధం మొక్కలు పొలమంతా పోదులు చేసి మొక్కలునాటే ఖర్చు మాత్రమే రైతుకు ఖర్చు అలా నాటిన మొక్కలను మొదటి రెండు సంవత్సరాలు గొర్రెలు, మేకలు లాంటివి తినకుండా కాపాడుకోగలిగితే ఆపైన నిశ్చింతగా రైతు నిద్ర పోగలడు. నాటిన పన్నెండెళ్ళ తరువాత ఎకరం శ్రీగంధం నాటిన చిన్న రైతు కూడా కోట్లల్లో కూడబెట్టుకునే అపురూపమైన పంట శ్రీగంధం. ఒక చెట్టు నుంచి 70 కిలోల నాణ్యమైన "గంధం చేవ"ను తీసిన నల్లగొండ జిల్లా, నాంపల్లి మండలం, పసునూరు గ్రామానికి చెందిన పి. ఇస్తారపు రెడ్డి రూ. 4,20,000లు ధర పొందానుకోవడం వింతగాను, విచిత్రంగాను ఉంటుంది. కాని ఇది నిజం అక్షరాల లక్షలు యదార్థం. అంతటి విలువైన పంటను ప్రోత్సహించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ముందుగు సాగడం ప్రశంశనీయదగిన విషయం. అంతటి విలువైన పంటను ప్రోత్సహించడం కోసం తొలి దశలో మొక్కలను సబ్సిడికి అందిస్తున్నామని తెలంగాణ ఉద్యానవన శాఖ కమిషనర్ చెబుతున్నారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పడక ముందు, 10 జిల్లాలలో తెలంగాణ రాష్ట్రం కొనసాగిన కాలంలో మెదక్ జిల్లాకు చెందిన ములుగు లోని "ఉద్యాన సెంటర్ ఫర్ ఎక్సలెన్" ఆధీనంలో శ్రీగంధం మొక్కలు పెంచడం ప్రారంభించింది. ఉద్యాన శాఖ ప్రస్తుతం 18 లక్షల మొక్కలను పెంచుతున్నామని కమిషనర్ చెబుతూ ఉద్యాన శాఖ పెంచుతున్న ఈ మొక్కలను రాయితీ ధరలో రైతులకు పంపిణీ చేసి శ్రీగంధం సాగు విస్తీర్ణం పెంచే దిశగా ముందుకు సాగుతున్నట్లు వివరిస్తున్నారు. జూలై-ఆగస్టు నాటికి మొక్కలు తయార వుతాయని ఒక మొక్కకు 15-20 రూపాయల చొప్పున

సరఫరా చేయగలమని ఆయనంటున్నారు. శ్రీగంధం పెంచే రైతులకు ప్రభుత్వం కొంత సబ్సీడికీ ఇస్తుంది. కాబిట్టి శ్రీగంధం సాగుకు పెద్దగా శ్రమించాల్సిన అవసరం, ఆర్థిక ఇబ్బందులు పడాల్సిన అవసరం గాని లేదని వెంకట్రామ్ రెడ్డి అంటున్నారు.

ఒక చెట్టు ద్వారా 4,20,000లు ఆధాయం పొందిన ఇస్తారపు రెడ్డి అనుభవాలు ఒకసారి పరిశీలిస్తే శ్రీగంధం సాగుపై రైతులకున్న అనేక అనుమానాలు పటాపంచలు అవుతాయి. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసుకుంటున్న ఇస్తారపు రెడ్డికి స్వస్థలం పసునూరులో స్వంత జామ, బత్తాయి తోట వుంది. సెలవు రోజుల్లో వచ్చి తోట పెంపకం చూసుకొని వెళుతూ ఉండేవారు. అలాంటి దశలో శ్రీగంధం మొక్కలు అమ్మకానికి వస్తే 20 మొక్కలు కొని బత్తాయి తోటలో నాటాడు. అప్పటికి అవి శ్రీగంధం మొక్కలని ముందు ముందు కిలో వేల రూపాయలు ధర వస్తుందని ఆయనకు తెలియదట ఫారెస్ట్ డిపార్టుమెంట్‌లో పని చేస్తున్న చిన్న నాటి స్నేహితుడు కాకతాళీయంగా ఆ తోటలోకి వచ్చి, అవి శ్రీగంధం చెట్లని, ముందు ముందు వాటికి మంచి ధర వస్తుందని చెప్పడంతో అప్పటి నుండి వాటిని జాగ్రత్తగా పెంచే ప్రయత్నం చేశారట. ఇస్తారపు రెడ్డికి ఆ చెట్ల ప్రాధాన్యత తెలిసే సరికే ఒక చెట్టు పడిపోవడం జరిగింది. చెట్లను ఎంత జాగ్రత్తగా కాపాడుకున్న ఒక చెట్టును దొంగలు నరుక్కు పోయారు ఇక మిగిలినవి 18 చెట్లు 2003లో శ్రీగంధం మొక్కలు నాటితే 2014 నాటికి పక్వ దశకు వచ్చాయని నిపుణులు చెప్పడంతో అమ్ముకొనే ప్రయత్నం చేశారు. ఇస్తారపు రెడ్డి అటవీ శాఖ వారు 2015 నాటికి పూర్తి స్థాయిలో అనుమతులు రావడం, హైదరాబాద్‌లోని ఓ వ్యాపారికి అమ్ముకోవడం జరిగింది. మనం ముందుగా చెప్పుకున్న ఒక చెట్టు 70 కిలోల, నాలుగు లక్షల ఇరవై వేల రూపాయల ధర పలికిన చెట్టు ఈ 18 చెట్లు మనుషులంతా ఒకేలా ఉండునట్లు మనిషి అయిదు వ్రేళ్ళు ఒకేలా ఉండనట్లు ఇస్తారపు రెడ్డి పొలంలోని 18 చెట్లు ఒకే లా ధర లేదు. అక్కడ మాత్రమే కాదు ఎక్కడ కూడా ఏ చెట్టు ఒకే బరువు తూగడం, ఒకే విధంగా ఆధాయం ఇవ్వడం జరగదు. ఇస్తారపు రెడ్డి పొలంలోని శ్రీగంధం చెట్లు కూడా రకరకాల బరువు తూగగా మొత్తం రూ.36 లక్షల ఆధాయం ఆయనకు సమకూరినది.

ముందే వివరించినట్లు శ్రీగంధం సాగుకు పెట్టుబడి బరువు లేక పోవడమే కాదు పొలం దీని కోసమే కేటాయించ వలసిన అవసరం లేదు కూడా. వృక్ష జాతిలో అతి విలువైన శ్రీగంధం ఒక్కటే పెంచి, అది పక్వానికి వచ్చేవరకు 12 ఏండ్ల పాటు పొలాన్ని దానికే కేటాయించి, ఆధాయం నష్టపోవడం అవసరం లేదు. మామిడి, జామ, దానిమ్మ, బత్తాయి, సపోటా లాంటి పండ్ల మొక్కలను గాని, వేప మలవాడ వేప, సుబాబుల్ లాంటి కలప చెట్లను గాని పెంచుకోవచ్చు ఆ చెట్ల మధ్యన శ్రీగంధం మొక్కలు నాటినా ప్రధాన చెట్ల ద్వారా సమకూరే ఆధాయానికి కొంత ఉండదు. ఇంకో విషయం ఏమిటంటే శ్రీగంధం నాటలంటే ఆ పొలంలో ఏదో ఒక చెట్ల సముదాయం వుండి తీరాలి. శ్రీగంధం పరాన్న బుక్కు దానికి స్వతహాగా తేమ పోషకాలు స్వేకరించే శక్తి లేదు. శ్రీగంధం చెట్టు వేరు 20-25 మీటర్లు విస్తరించినా, తేమను గాని, పోషకాలను గానీ స్వీకరించలేవు. శ్రీగంధం వేర్లు విస్తరణలో ఏ చెట్టు వేర్లు అడ్డం వస్తే ఆ వేరుకు శ్రీగంధం వేరు చుట్టుకొని, దాని ద్వారా పోషకాలను, తేమను స్వీకరించే విలక్షణతత్వం శ్రీ గంధంది.

వేల రకాల చెట్లు మనకు అందుబాటులో వున్న శ్రీగంధం లాంటి విలక్షణ స్వభావం మరో చెట్టుకు లేక పోవడం గమనార్హం. అంతే కాదు శ్రీ గంధం నాటాలంటే ఆ పొలంలో విధిగా ఏవో కొన్ని చెట్లు వుండి తీరాల్సిందే ఏ చెట్టు అందుబాటులో లేకుంటే శ్రీగంధం మొక్క పెరగదు. సత్ఫలితాలను ఇవ్వలేదు. కాబట్టి ఏదో ఒక చెట్టు ద్వారా ఆధాయం పొందుతూ, కొద్ది పాటి ఆధాయం సమకూర్చుకుంటూ అదే పొలంలో శ్రీగంధం నాటలన్న విషయం గుర్తుంచుకోవాలి.

2015లో ఇస్త్రారపురెడ్డి కిలో శ్రీగంధం చేవ (హార్డ్‌వుక్) రూ.6 వేలు రూపాయలకు అమ్మారు. 2017 నాటికి కిలో 10 వేలకు దాటింది. ప్రస్తుతం కిలో 20 వేల రూపాయలు పలుకుతోందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. శ్రీగంధం పెంపకానికి అనువైన వాతావరణంలో పాటు అనువైన భూములు తెలుగు రాష్ట్రాలలో వున్నాయి. పెంచిన శ్రీగంధం అమ్ముకునే మార్కెటింగ్ సదుపాయం ఈ రాష్ట్రంలో లేకపోవడం మన రైతాంగానిది దురదుష్టమని చెప్తాలి. శ్రీగంధం సాగును ప్రోత్సహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మార్కెటింగ్ సదుపాయం కల్పించితే ఆ సాగుదారులంతా కోటీశ్వరుల జాబితాలో చేరి పోవడం ఖాయం.

ప్రపంచమంతా శ్రీగంధం సాగుకు అనువైన వాతావరణం కేవలం ఎనిమిది దేశాల్లో మాత్రమే వుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాటిలో భారతదేశం ఒకటి. శ్రీగంధం ఉత్పత్తిలో భారత్ ప్రథమ స్థానంగా వుంది. కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు శ్రీగంధం సాగును అనువైన వాతావరణం భూములు తెలుగు రాష్ట్రాలలో వున్నా అమ్ముకునే

సదుపాయం లేక ఇతర రాష్ట్రాలలో అమ్ముకునే సత్తా లేక మన రైతులు ఆ సాగుపై ఎక్కువ దృష్టి సారించలేక పోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ మారుమూల రైతు అయినా శ్రీగంధం పెంపకానికి అనువైనదే. మంచి దిగుబడి రావడానికి అపూర్వ అవకాశాలున్నాయి. కాబట్టి కొనే శ్రీగంధం సాగును ప్రోత్సహించ దానికి ప్రభుత్వం ముందుకు వస్తుందనవచ్చు సన్న, చిన్నకారు రైతులు కూడా శ్రీగంధం సాగుకు ముందుకు రావాలంటే 12 ఏళ్ళు తరువాతైనా దాన్ని సులభతరంగా అమ్ముకునే అవకాశం కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లైతే దాన్ని సాగు చేసిన ప్రతి రైతు కోటీశ్వరుడు కావడం తథ్యం. ప్రతి ఇంటసిరులు కురవడం సాధ్యం ప్రభుత్వ ప్రతిష్ట మరింత పెరగడం సుసాధ్యం.

దాసరి ఆళ్వార స్వామి

అగ్రిజర్నలిస్ట్,

భారత రాజ్యాంగం - నేను ప్రతిపాధిస్తున్న ఈ తీర్మాణాన్ని చిత్తగించండి

గత సంచిక తరువాయి :-

రిపబ్లిక్ అన్న పదంలోనే ప్రజాస్వామ్యం స్పష్టంగా నిక్షిప్తమై ఉందని మనం భావించినందుచేతనే ఈ తీర్మానంలో "ప్రజాస్వామ్యం" అనే పదం వాడలేదు. అనవసరం, అతిశయం అయ్యే మాటల్ని వాడకూడదనుకున్నందుచేత. అయినా ఆ పదాన్ని ఉపయోగించినదానికంటే ఎక్కువే చేశాం. ఆ రకంగా ఈ తీర్మానంలో ప్రజాస్వామ్య సారాంశాన్ని పొందుపరిచాము. అంతే కాకుండా ఆర్థిక పరమైన ప్రజాస్వామ్య భావనని కూడా జతపరిచాము.

సోషలిస్టు రాజ్యాంగంగా పేర్కొన లేదని కొందరు దీనిపై వ్యతిరేకత చూపవచ్చు. నేను సోషలిస్తు భావాలవైపు నిలిచేవాడిని. **మనదేశం సోషలిజంవైపే ఉంటుంది. మన రాజ్యాంగం సోషలిస్ట్ రాజ్యాంగంగానే ఉంటుంది. ప్రపంచమంతా సోషలిజం వైపుకే అడుగులు వేస్తుందనే నా నమ్మకం.** ఏ తరహా సోషలిజం అన్నది మీరు నిర్ణయించవలసిన మరో విషయం. అయితే మరో ముఖ్య విషయమేమిటంటే ఇలాంటి తీర్మానాల విషయంలో మనకు సోషలిస్టు రాజ్యమే కావాలి అని నేను ఉటంకిస్తే అది చాలామందికి రుచించవచ్చు. కొందరికి రుచించకపోవచ్చు. ఇలాంటి విషయాల వల్ల ఈ తీర్మానం వివాదాస్పదం కాకుండా ఉండాలని కోరుకుంటాం. కాబట్టే సిద్ధాంత పరమైన మాటల్ని సూత్రాలను ఉటంకించ కుండానే మనం కోరుకునే విషయపు సారాంశాన్ని అందులో పొందుపరచాము. అది ముఖ్యం. దీనిపై వివాదం ఉండబోదని నేను భావిస్తున్నాను. మనం వాడిన రిపబ్లిక్ అనేమాట భారత సంస్థానాల పాలకులకు రుచించక పోవచ్చునని కొందరు నాకు సూచించారు. కావచ్చు వాళ్ళకది అసంతృప్తి కలిగించవచ్చు. రాచరిక విధానం ఎక్కడవున్నా దానిపై నాకు నమ్మకం లేదన్న విషయాన్నీ అది నేటి ప్రపంచంలో శీఘ్రంగా అంతరించి పోతున్న వ్యవస్థ అన్న విషయాన్నీ నేను వ్యక్తిగతంగా స్పష్టం చేయచలిచాను. ఈ విషయాలు సభకు తెలిసున్నవే. ఏది ఏమైనా ఈ విషయంలో నా వ్యక్తిగత నమ్మకం ప్రధానం కాదు.

చాలాకాలంగా భారత సంస్థానాల గురించి మన అభిప్రాయం ఏమంటే; అన్నింటి కంటే ముందు ఆ సంస్థానాల ప్రజలు మనం పొందే స్వాతంత్ర్యంలో పూర్తిగా భాగస్వాములు కావాలి. ఆ ప్రజలకీ మిగిలిన భారత ప్రజలకీ మధ్య వాళ్ళు అనుభవించే స్వాతంత్ర్యం విషయంలో తేడాలుండడం నేను అంగీకరించలేను. ఆ సంస్థానాలు ఏ విధంగా మన యూనియన్‌లో మమేకం కావాలన్న విషయాన్ని, ఈ సభ, సంస్థానాల ప్రతినిధులు కలసి ఆలోచిస్తారు. వాటికి సంబంధించిన అన్ని విషయాల్లోనూ ఈ సభకూ ఆ సంస్థానాలలో అర్హులైన ప్రతినిధులకూ మధ్యనే వ్యవహారాలు సాగుతాయి. ఈ విషయాలన్నింటిలో ఆ పాలకులతోనయినా, వారి ప్రతినిధులతోనయినా వ్యవహరించడానికి మాకు పూర్తిగా అంగీకారమే. అయితే రాజ్యాంగాన్ని తయారు చేసుకునే సమయంలో, దేశంలో తతిమ్మా ప్రాంతాల్లోలాగానే, ఆ సంస్థానాలలో ప్రజా ప్రతినిదులతోనే వ్యవహరించవలసి

వస్తోంది. మనము భారతదేశములోని రాష్ట్రాల ప్రతినిధులతోటి మాత్రమే పరిపాలన ఉంటేటట్లుగా అంతిమంగా మన రాజ్యాంగాన్ని తయారు చేసుకుందాం. అలాగే పరిపాలకులు, వారి తోటి ప్రతినిధులతోటి కూడా, వారికి సంబంధించిన విషయాలలో వ్యవహరిస్తాము. ఏ రాష్ట్రములో అయినప్పటికీ స్వాతంత్ర్యం ఒకే కొలతకు సరితూగేలా ఉండడాన్ని మనం అంగీకరిస్తాం. అలానే ప్రభుత్వ యంత్రాంగం మరియు ఉపకరణాల విషయంలోకూడా ఒకేరకమైన కొలబద్ధ ఉండడం సాధ్యమే. వ్యక్తిగతంగా నేను దాన్నే ఇష్టపడతాను. ఐనప్పటికీ ఇది రాష్ట్రాలతోటి జరిపే చర్చలకు, వాటి మధ్య సహకారానికి సంబంధించిన విషయంగా పరిగణించవలసి ఉంటుంది. ఈ రాష్ట్రాల ఉద్దేశాలకు వ్యతిరేకంగా వాటిపై బలవంతంగా రుద్దాలని నేను కోరుకోను. ఈ రాజ్యాంగ సభ దేనిని గాని ఏదైనా ఒక రాష్ట్ర ప్రజలు ఒక పరిపాలనా విధానాన్ని కోరుకొన్నట్లైతే, అది ఒకవేళ రాచరిక విధానమైనప్పటికీ ఆ నిర్ణయాన్ని దాని ఇష్టానికే వదిలివేస్తాను. బ్రిటీష్ కామన్‌వెల్త్‌లో భాగంగా వుంటూనే ఐర్ (ఇ.ఐ.ఆర్.ఇ) ఒక గణతంత్ర వ్యవస్థగ ఉండడాన్ని ఈనాడు ఈసభ గుర్తుతెచ్చుకోవచ్చు. కావున అది అంగీకరించబడకూడనిదేమీ కాదు. మనకు సంబంధించినంత వరకు ఈ విషయం ఈ సభ అంగీకారం మీద కొంత, ఇతరుల నిర్ణయం మీద కొంత వున్నది గనుక ఏమి జరుగుతుందో నాకు తెలియదు. ప్రజలకు అసలైన పాలకులుగా ఉండి పూర్ణ స్వాతంత్ర్యంలో బాధ్యతగా ప్రవర్తించగల ప్రభుత్వం ఉంటే రాష్ట్రాలలో పరిపాలన నిర్ధిష్ట రూపంలో ఉండడం అసాధ్యమేమీ కాదు. ఏదైనా ఒక ప్రత్యేక రాష్ట్ర ప్రజలు రాచరికపాలన కోరుకుంటే నాకిష్టమైనా కాకున్నా నేను దానిలో జోక్యం చేసుకోను. భవిష్యత్‌లో జరిగే ఎలాంటి చర్చలకు సంబంధించి ఈ రాజ్యాంగ సభ యొక్క భవిష్యత్ కార్యక్రమం ఏదైనప్పటికీ ఈ తీర్మానం లేదా ప్రకటన వాటితో ఈ విధంగానూ జోక్యం చేసుకోదని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. ఒకరకంగా చెప్పుకుంటూ మీరు ఇష్టపడితే, ఈ ప్రకటనలో పొందుపరిచిన నిర్ధిష్ట మౌలిక ప్రాతిపదికలు ఏమీ కూడా మాట వరసకైనా వివాదాస్పదమైనవిగావని నేను విన్నవించుకుంటున్నాను. భారతదేశములో ఎవ్వరూ వాటిని సవాలు చేయరు, చేయలేరు. ఒకవేళ ఎవరైనా సవాలు చేసినప్పటికి, ఈ సవాలును స్వీకరించి మనము మన స్థానాన్ని నిలబెట్టుకొనగలము.

మనము భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోబోతున్నాం. మిగిలిన ప్రపంచాన్ని మొత్తాన్ని మనం ప్రభావితం చేసేవిధంగా, మనం భారతదేశాన్ని నిర్మించుకో గలుగుతున్నామన్నది స్పష్టం. **ప్రపంచంలోకి కొత్త స్వేచ్ఛా స్వతంత్రమైన దేశమొకటి ఆవిర్భవించడమే కాక, సువిశాలమైన దేశంగా, ఎక్కువ జనాభాతోనే కాకుండా, ఎక్కువ వనరులతో, ఆ వనరులను ఉపయోగించుకోగల సమర్థత కలిగి యున్న దేశంగా నిర్మిస్తున్నాం.** అందువలన రాజ్యాంగ నిర్మాతలు ఈ విశాలమైన అతర్జాతీయ దృష్టి కోణాన్ని తమ మనసులో వుంచుకోవడం సరైనదవుతుంది.

మనము మిత్ర దృష్టితోనే ఈ ప్రపంచానికి దగ్గరౌదాము. అన్ని దేశాలతోటి మిత్రత్వం నెరుపుదాం. ఒకవేళ గతంలో మనకు ఎవరితోనైనా సంఘర్షణాత్మక సంబంధాలు కొనసాగిన దీర్ఘచరిత్ర కలిగివున్నప్పటికీ అట్టివారితోనూ మిత్రత్వాన్నే కోరుకుందాం. ఇగ్లాండుతోనైనా సరే. ఇటీవల నేను ఇగ్లాండు యాత్ర చేయడం ఈ సభకు తెలిసిందే. నిజానికి అక్కడికి వెళ్ళటానికి నాకు ఇష్టంలేదు. దానికి కారణాలు కూడా ఈ సభకు బాగా తెలుసు. అయినప్పటికీ గ్రేట్ బ్రిటన్ ప్రధానమంత్రి యొక్క వ్యక్తిగత అభ్యర్థన కారణంగా నేను అక్కడికి వెళ్ళడం జరిగింది. వెళ్ళిన ప్రతిచోటా నేను మర్యాద పూర్వకంగా వ్యవహరించాను. **ప్రపంచం నుండి ముఖ్యంగా చాలా కాలంగా ఘర్షణ సంబంధాలతో కొనసాగుతూ వచ్చిన ఇగ్లాండు నుండి కూడా ప్రోత్సాహం, మిత్ర, సహకార సందేశాలకై ఆశగా ఎదురుచూస్తున్న ఈ ఉద్విగ్నభరిత సమయంలో దురదృష్టవశాత్తూ నేను అవేవీలేకుండానే నిరాశతో తిరిగి వచ్చాను. బ్రిటిష్ మంత్రివర్గము, దాని అధికారులు చేసిన కొన్ని ప్రకటనలవల్ల మనకు కొత్త ఇబ్బందులు వచ్చాయి.** అది ప్రతి ఒక్కరికీ తెలుసు. అయినప్పటికీ, ఇక్కడికి హాజరైన, హాజరుకాని వారందని సహకారంతో మనం విజయపథంలో ముందుకు సాగే క్రమంలో అవేవీ మనదారికి అడ్డుపడలేవు. **మనం అభివృద్ధి మార్గంలో గెంతబోయే ఈ తరుణంలో పూర్వం ప్రస్థావనకు రాని కొత్త పరిమితులు, ప్రక్రియలు, ఇబ్బందులు మనకు విధించబడ్డాయి. ఆ ప్రక్రియ నన్ను దెబ్బకొట్టింది. మనసును గాయపరిచింది.** అయినా వాటిని నిర్దేశించిన ఏ వ్యక్తి నిజాయితీని సవాలు చేయాలని నేను కోరుకోవటం లేదు. కాని దేశమంతా, పెల్లుబికిన స్వాతంత్రపిపాసతో ఉన్నప్పుడు

అటువంటివాటి విషయంలో న్యాయపరమైన పద్ధతులపై ఆధారపడటం బలహీనమైన పోకడే అవుతుంది. మనలో చాలామంది ఒక తరం లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగం పంచుకున్న వాళ్ళమే. మనము ఆ కష్టాల తోలులు అనుభవించిన వాళ్ళమే. అట్టివాటికి అలవాటు పడిపోయాము. ఒకవేళ అవసరమొస్తే మరలావాటిని అనుభవిద్దాం. దీర్ఘకాలంగా ఇన్ని కష్టాలు పడుతున్నప్పటికీ, మనము పోరాడడానికి లేదా విధ్వంసానికి కాక, సృష్టించడానికి మరియు నిర్మించడానికి గల అవకాశముల కోసం ఎదురు చూస్తున్నాం. ఆ విధంగా నిర్మించాలనే యత్నానికి సమయం వచ్చేసిందనుకుంటున్న ఈ తరుణంలో కొత్త సమస్యలు మన మార్గంలో ఎదురవుతున్నాయి. దీని వెనుక ఉన్న శక్తులు ఏమైనప్పటికీ మన ప్రజలు తెలివైనవారు, సమర్థులు, మేధావులు అయినప్పటికీ పదవిలో ఉన్న వారికి ఉండవలసిన ఊహాత్మక శక్తితో కూడిన సాహసం వారిలో లోపించింది. నీవు ప్రజలతో వ్యవహరించాలంటే, వారిని ఊహాత్మకంగానే కాక, వారి ఉద్వేగాలను, వారి తెలివితేటలను కూడా అర్థం చేసుకోవాలి గతంనుండి వెంటాడుతున్న మన వారసత్వంలో ఉన్న దురదృష్టమేమంటే భారతీయ సమస్యలను ఊహాత్మకంగా అర్థం చేసుకోలేకపోవటం. ఈ రోజున నిర్మితమైన భారతదేశానికి ఎవరి సలహాగాని, వారి ఆలోచనలను బలవంతంగా రుద్దడంగానీ అవసరంలేదన్నది అర్థం చేసుకోకుండానే, తరచుగా సలహాలివ్వటానికి ప్రజలు చొరబడుతుంటారు. **భారతదేశాన్ని స్నేహ సహకార సంబంధాల ద్వారా మాత్రమే ఎవరైనా ప్రభావితం చేయగలరు. బలవంతంగా రుద్దాలనుకునే ఎట్టి చిన్న ప్రయత్నాల నైనా తిరస్కరించాలి. తిరస్కరించబడుతుంది.** నిజాయితీగా చెప్పాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదురు అయినప్పటికీ మేము కొద్ది నెలలు ఆ సహకారపూర్వకమైన వాతావరణాన్ని సృష్టించడానికే ప్రత్నించాము, ఈ కృషినే మేము కొనసాగిస్తాము. అయినా ఇతరుల నుండి తగినంత స్పందన లేకుంటే ఆ వాతావరణానికి భంగము కలుగుతుందని భయపడుతున్నాను. అయినప్పటికీ మనం ఈ బృహత్ కార్యక్రమాల వైపు మొగ్గివున్నాం కనుక, ఇదే కృషిని కొనసాగిద్దామని, విజయం కలుగుతుందని ఆశిస్తున్నాను. ఎక్కడైనా మన దేశస్తులతోనే వ్యవహరించాల్సి వచ్చినప్పుడు వారిలో ఎవరైనా తప్పుదోవ అనుసరిస్తున్నప్పటికీ మనము వారితో అనివార్యంగా సహకార దృష్టితో కలిసి పనిచేయవలసే ఉంటుంది. మనం ఏ భవిష్యత్తుని సృష్టించుకోవడానికి యత్నిస్తున్నామో దాని విషయంలో కొత్త ఇబ్బందిని సృష్టించేవి వర్తమానంలో ఉంటే వాటిని తొలగించుకోవాలి. కాబట్టి మనదేశస్తులకు సంబంధించినంత వరకూ వారి నుండి పెద్ద మొత్తంలో సహకారం పొందటానికి పూర్తి ప్రయత్నం చేయవలసి ఉంటుంది. వారి సహకారమంటే మనం ఇప్పటి వరకు ఏ విలువల కోసం నిలబడ్డామో, దేనికోసం నిలబడ్డామో దాన్ని వదులుకోవడమనడం కాదు. మనం మన జీవితాలకు విలువ నిచ్చేవాటిని వదులుకోవడమే సహకారం కాదు. ఒకరినొకరం అనుమానించుకుంటున్న ఈ దశలో కూడా ఇగ్లాండ్ సహకారాన్నే మనం కోరుకుందాం. మనం ఈ విధంగా సహకరించుకోకుంటే మనకూ నష్టం, ఇగ్లండుకు ఖచ్చితంగా మరింత నష్టం. ప్రపంచానికి కూడా ఎంతో కొంత మేర నష్టదాయకమే. మనం ఇప్పుడే ప్రపంచయుద్ధం నుండి బయటపడ్డాం. కొత్త యుద్ధాల ప్రసక్తి వచ్చినప్పుడల్లా ప్రజలు చాలా క్రూరంగా పాశవికంగా మాట్లాడుకుంటారు. అలాంటి సమయంలోనే శక్తివంతంగా, భయరహితంగా మన నవ భారతదేశం అవతరిస్తుంది. ప్రపంచం సంక్షోభం నుండి కొత్త జన్మ ఎత్తడానికి అదే తగిన సమయం కావచ్చు. రాజ్యాంగాన్ని నిర్మించడమనే మహాయత్నంలో మనం ఈ తరుణంలో ఈ సమూహానికో లేక మరొక సమూహానికో చిన్న చిన్న ప్రయోజనాలనాశిస్తూ కొట్టుకు పోకుండా వర్తమానంలోనూ, భవిష్యత్తులోనూ సాధించాల్సిన గొప్ప అభివృద్ధి కొరకు మనం ఆలోచించాలి. మగతనమూ, ప్రపంచమంతా మనలను చూస్తుంటుంది. ఎందుకంటే ప్రపంచవేదిక మీద మనం క్రియాశీలంగా వున్నాము. మనము ఏం చేస్తున్నామన్న దానికి మన చరిత్ర సాక్ష్యం. అయినప్పటికీ భవిష్యత్ కూడా మనవైపే చూస్తుంటుంది. అందువలన శక్తివంతమైన గతాభివృద్ధిని, రాబోయే భవిష్యత్‌ని, వర్తమాన సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ తీర్మానాన్ని గురించి ఆలోచించండి. నేను దీనిని ప్రతిపాదిస్తున్నాను.

మిగతా వివరాలు తరువాయి సంచికలో....

శ్రీ జి. జయపాల రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్
టి.ఎస్.ఐ.ఆర్.డి

జాతీయ బాలికల దినోత్సవము

ఏ సమాజం అయిన మహిళాభివృద్ధి, జరగాలంటే దేశంలో ముందుగా బాలికల అభివృద్ధి పై దృష్టి సారించాలి. ఎందుకంటే నేటి బాలికలే రేపటి మహిళలు అందువలలనే ఐక్యరాజ్య సమితీ ప్రతి సంవత్సరం "అంతర్జాతీయ బాలికల దినోత్సవం" జరుపుతుంది.

అదే విధంగా మన భారతదేశంలో కూడా ప్రతి సంవత్సరం "జాతీయ బాలికల దినోత్సవం" జరుపుకుంటున్నాము. ఈ వేడుక ద్వారా దేశంలో వున్న బాలికలందరికి మరింత ఎక్కువ మద్దతు మరియు సహకారం కల్పించడానికి మరియు వారికి నూతన అవకాశాలు కల్పించడానికి ప్రారంభించారు. ఈ వేడుక జరుపుకోవడం వల్ల సమాజంలో బాలికిలు ఎదురుకొంటున్న అవమానాలపై ప్రలజలలో అవగాహన కల్పించడానికి ఉపయోగపడుతుంది. బారత సమాజంలో బాలికల పట్ల అసమానతలు చూపడం అనేది ఒక విస్తృతమైన సమస్య ఇవి విద్య పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య, సంరక్షణ, రక్షణ, గౌరవము, బాల్య వివాహాలు లాంటి అనేక విషయాలలో కనబడుతుంది.

మహారాష్ట్రలో శ్రీమతి సావిత్రి బాయి పూలే గారు 1848 జనవరి 3న మొట్ట మొదటి బాలికల పాఠశాలను స్థాపించారు. దీనిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 3వ తేదిన "బాలికల దినోత్సవం"ను జరుపుతున్నారు.

మొదటగా జాతీయ బాలికల దినోత్సవంను బాలికల అభివృద్ధి మిషన్ ద్వారా జరుపుకొనుటకు నిర్ణయించారు. సమాజంలో బాలికల యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రచారాలు నిర్వహించి దేశ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. తద్వారా బాలికల తల్లిదండ్రులకు మరియు ఇతర సామాజిక సభ్యులలో అవగాహన పెరిగి వారు బాలికలకు క్రియాశీలక నిర్ణయాలను తీసుకోవడంలో ఒక అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తారు.

జాతీయ బాలికల దినోత్సవం జరుపుకోవాల్సిన ఆవశ్యకత :

ఈ కార్యక్రమము జరుపుకోవడం వలన సమాజంలో మహిళల యొక్క హోద మరియు వారి యొక్క జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది.

రోజు రోజుకు సమాజంలో బాలికలు మరియు స్త్రీలపై వివిధ రకాలైన అఘాయిత్యాలు మరియు దోపిడి, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. వీటిని సంఘటితంగా ఎదురుకోవడం చాలా అవసరం అందుకని భారతదేశంలో కల్పించబడ్డ బాలికలకు చట్టబద్దమైన హక్కులు, విద్య మరియు ప్రాథమిక స్వేచ్ఛా అన్ని రంగాలలో సమాన అవకాశాలు మొదలగు విషయాలపై రాజకీయ నాయకులు, కమ్యూనిటీ పెద్దలు మరియు ఇతర సంఘ సేవకుల చేత ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు ఇప్పించడం ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించడం

జరుగుతుంది.

సమాజంలో బాలికలకు పూర్తి రక్షణ, సురక్షితమైన మరియు అనుకూల వాతావరణాన్ని కల్పించడము చాలా అవసరము. వారికి సమాజంలో ఉన్న అన్ని చట్టబద్ధమైన హక్కులు మరియు ఇతర జీవన వాస్థవాలపై పూర్తి అవగాహన కల్పించాలి. మంచి పోషణ, సరియైన విద్య మరియు దృడమైన ఆరోగ్యం కలిగి ఉండటం వారి యొక్క హక్కు అని దానికోసం ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాలైన పథకాల గురించి వారికి పైర్తి అవగాహన తెలిసి ఉండాలి. అంతే కాక చట్టబద్ధంగా కల్పించబడిన వరకట్న నిషేధ చట్టం-2006, గృహహింస చట్టం-2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్-2006 నిర్భయ చట్టం లాంటి ముఖ్యమైన చట్టాలపైన వారికి పూర్తి అవగాహన కల్పించాలి.

ఇప్పటికి మనదేశంలో మహిళ అక్షరాశ్యత 53.87% మాత్రమే ఉన్నది. మరియు ప్రతి ముగ్గురు మహిళలలో ఒకరు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. లింగ వివక్ష కారణం చేత వారికి చిన్న తనం నుంచే సరియైన పౌష్టిక ఆహారం అభించక ఎంతో మంది స్త్రీలు వారి ప్రత్యుత్పత్తి వయస్సులో తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దడం కోసం మరియు సమాజంలో వారి స్థాయిని పెంచడం కోసం భారత ప్రభుత్వ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా వివిధ రకాలైన పథకాలను కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలో ప్రవేశ పెట్టారు. ఉదా:-
బేటి బచావ్, బేటి పడావ్, సర్వశిక్ష అభియాన్, కె.సి.ఆర్. కిట్, కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్, కిశోర బాలికల సమృద్ధి యోజన, ఇమ్యునైజేషన్, అంగన్‌వాడీ కేంద్రాలు మొదలైనవి.

జాతీయ బాలికల దినోత్సవంను ఎలా జరుపుకోవాలి :

సమాజంలో బాలికల స్థాయిని పెంచడానికి 2008 నుంచి భారత ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దీని ద్వారా సమాజంలో బాలికలు ఎదురుకొంటున్న అసమానతలను హైలెట్ చేస్తూ వివిధ రకాలైన ప్రచార మాధ్యమాల ద్వారా "సేవ్ ద గర్ల్ చైల్డ్" (బాలికలను రక్షించండి) అనే నినాదంతో ప్రచార కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళుతుంది. ప్రభుత్వంతో పాటుగా పౌరులు ఇతర సామాజిక సంస్థలు అన్ని సంఘటితంగా ఏర్పడి సమాజంలోని బాలికలపై ఉన్న మరియు అసమానతలను రూపుమాపడానికి పోరాడుతున్నాయి.

బాలికల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు :

- ప్రజలలో చైతన్యాన్ని పెంచి సమాజంలో బాలికలకు నూతన అవకాశాలను కల్పించడము
- భారత సమాజంలో బాలికలు ఎదురుకొంటున్న అసమానతలు రూపుమాపడము
- భారత సమాజంలో నివసిస్తున్న బాలికలందరికి సరియైన గౌరవము, రక్షణ మరియు విలువలను కల్పించి సమాజంలో వారికున్న చట్టబద్ధమైన హక్కులను వారు పొందేలా చేయడానికి
- సమాజంలో బాలికలపై ఉన్న చిన్న చూపును రూపుమాపి తద్వారా లింగ సమానత్వపై అవగాహన కల్పిస్తూ లింగ నిష్పత్తిలోని తేడాలను తగ్గించడానికి మరియు బాలల హక్కులపై ప్రచార కార్యక్రమాలను నిర్వహించడము.
- సమాజంలో బాలికల యొక్క ప్రాముఖ్యత మరియు వారి పాత్రలపై దంపతులకు అవగాహన కల్పిస్తూ వారికి ఆడపిల్లలపై ఉన్న అఇష్టాలను పోగొట్టి వారి ఆడపిల్లలను ప్రేమగా ఇష్టంగా పెంచేలా చేయడం
- బాలికలు సమాజంలో అనునిత్యం ఎదురుకొంటున్న సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించేలా చేయడం లాంటి మొదలైన ముఖ్య ఉద్దేశ్యాలతో ఈ కార్యక్రమాము జరుపుకొవడము జరుగుతుంది.

సమాజంలో బాలికలు ఎదురుకొంటున్న అసమానతలు రూపుమాపి సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషి చుస్తున్నాయి. అంతే కాక చట్టబద్ధంగా కూడా హక్కులు కల్పిస్తూ అన్ని రంగాలలో బాలికల అభివృద్ధికి ప్రోత్సహిస్తుంది. సమాజంలో బాలికల పరిస్థితి మెరుగు పడాలంటే ప్రభుత్వంతో పాటుగా ప్రజలు స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రభుత్వంతో సంఘటితంగా పని చేసినప్పుడే సమాజంలో బాలికల స్థాయి మెరుగుపడుతుంది.

ఎ.విజయలక్ష్మి
జే.ఆర్.పి-సి.డబ్యూ.సి.డి

టి.ఎస్.ఐ.ఆర్.డి. లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఐ.ఆర్.డి)లో 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐ.ఏ.ఎస్ జాతీయ పతాకాన్ని అవిష్కరించి గౌవరవందనం స్వీకరించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీమతి పౌసమి బసు ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ఈ 70వ గణతంత్ర దినోత్సవం రోజు అందరు హాజరై భాగసాములు కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ మంచి ప్రణాళికతో ముందు కెళ్ళాలని సూచించారు. టి.ఎస్.ఐ.ఆర్.డి విభిన్న శిక్షణలతో ముందుకెళ్తుతుందని అందులో భాగంగానే నూతనంగా ఎన్నిక కాబోతున్న సర్పంచ్‌లకు మరియు వార్డు మెంబర్‌లకు దాదాపు 1,20,000 మందికి శిక్షణ ఇచ్చేందుకు టిఎస్ఐఆర్‌డి నూతన పంచాయతీ రాజ్ చట్టం-2018 అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. ఫలితంగా పని చేసే సిబ్బందిపై ఎక్కువ బాధ్యత ఉందని తెలిపారు. కాబట్టి ఎవరికి కేటాయించిన పనిని వారు ఎంతో ఇష్టంతో, నిబద్ధతతో పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా సంపూర్ణ పారిశుధ్యం సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని మనిషి అప్పుడే మంచి ఆరోగ్యంగా, ఆహ్లాదంగా ఉండగలుగుతాడని ఈ సందర్భంగా సూచించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టి.ఎస్.ఐ.ఆర్.డి జాయింట్ డైరెక్టర్ శ్రీ బి.నరేంద్రనాథ్ రావు మాట్లాడుతూ టి.ఎస్.ఐ.ఆర్.డి ఎన్నో నూతన శిక్షణలతో పాటు నూతన పద్ధతులతో ముందుకెళ్తుతుందని కావున సంస్థలో పని చేసే సిబ్బంది శిక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచుకొని నూతనంగా సమర్థవంతంగా సేవలందించుటకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం దేశ భక్తి గీతాలు, దేశ భక్తి నృత్యాలతో ఈ కార్యక్రమం ముగిసింది.

ఈ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో టి.ఎస్.ఐ.ఆర్.డి సెంటర్ హెడ్స్ శ్రీ బి.శేషాద్రి, శ్రీ కె.యాదయ్య, శ్రీ ఎ. నాగేశ్వరరావు, శ్రీ రఘురామ్, శ్రీ రామకృష్ణతో పాటు టి.ఎస్.ఐ.ఆర్.డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ట్రైనింగ్‌కై విచ్చేసిన బేర్‌ఫుట్ టెక్నిషన్స్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, పిల్లలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రతి ఫలాలు ప్రేరణలు

ప్రతిఫలాలు రెండు రకాలుగా ఉంటాయి. వీటి కారణంగానే మనుషులు చర్యలకు దిగుతారు. అవే అంతర్గత ప్రతిఫలాలు, బహిర్గత ప్రతిఫలాలు. అంతర్గత ప్రతిఫలాలు అంటే మనకు ప్రేరణ కలిగించే సంతోషాలు, గుర్తింపులు, ప్రేమ, అవగాహన, సంతృప్తి, ప్రశాంతత, అమోదం మొదలైనవి. దీర్ఘకాల ప్రేరణలుగా ఈ అంతర్గత ప్రతిఫలాలు విశేషంగా ఉపయోగపడతాయి.

బహిర్గత ప్రతిఫలాలు స్పష్టంగా కనిపిస్తాయి. అంటే ధనము, అవార్డులు, పదోన్నతులు, బహుమతులు వంటివి. ఇవే ప్రేరణను ఇస్తాయి. ఈ బహిర్గత ప్రతిఫలాలు సమకూర్చడం తేలికే. ఇవి తక్కువ కాలవ్యవధి ప్రేరణకు బాగా బలంగా ఉపకరిస్తాయి. దీని వల్ల ఒక ఇబ్బంది ఉంటుంది. అప్పటికి బానిసలుగా మారి నిత్యం వాటి కోసం ఎదిరిచూస్తూ ఉంటాయి.

ఒక సారి బాహ్యప్రతిఫలం కారణంగా మనిషి చర్యకు దిగాడంటే మరొక్క సారి చర్యకు దిగడానికి ఈ బాహ్య ప్రతిఫలం కోసం ఎదిరుచూస్తూ ఉంటాడు. ఇంకా దుర్భరమైన పరిస్థితి ఏమిటంటే తాను చేసే ప్రయత్నాన్ని నిరంతరం ఈ బాహ్య ప్రతిఫలాలు రావాలని ఎదిరుచూస్తూ ఉంటాడు.

నియంత్రిత ప్రతి స్పందన :-

ప్రేరణ అనేది తరచూ సామాజిక నియంత్రణ, అనుభవాలు ఫలితంగా ఉంటూ ఉంటాయి. అనుభవం గల యువకులు డబ్బుకు ప్రేరణ పొందుతాయి. ఎందుకంటే డబ్బుతో సులువుగా తమకు కావలసిన వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చు.

నిజానికి డబ్బు అనేది కాగితాల రూపంలోనే చలామణిలో ఉంది. కాని మిగిలిన కాగితాల మాదిరి కాకుండా ఈ కరెన్సీ కాగితాలకు విలువ ఉంటుంది. ఏడాది బిడ్డకు వంద రూపాయల నోటు ఇస్తే దానిని ఆ బిడ్డ నలిపి వేసి ముక్కలు ముక్కలుగా చింపేస్తాడు. అదే నోటు ఏడెళ్ళ పిల్లవాడికి ఇస్తే దానిని తీసుకొని షాప్‌కి వెళ్ళి ఏదో ఒక వస్తువు అతడికి కావలసినది తీసుకుంటాడు.

అనుభవం కారణంగా ఒక్కొక్కప్పుడు ప్రేరణ ప్రతికూలంగా మారవచ్చు. వైఫల్యం అనే అనుభవాన్ని మనిషి జీవితంలో ఒక రంగం నుండి మరొక రంగానికి బదిలీ చేసుకుంటూ ఉంటాడు. ఉదాహరణకు : హరణ్‌కు ఒక యువకుడుకి ఉద్యోగాల ప్రయత్నంలో అనేక సార్లు వైఫల్యాలు ఎదురయ్యాయి అనుకుందాం. మంచి శిక్షణ తీసుకుంటే ఉత్తమమని కోచింగ్‌కు వెళ్ళమంటే మళ్ళీ వైఫల్యం అనివార్యంగా ఎదురవుతుదని వెళ్ళడు.

నిజానికి అతడికి తగిన శిక్షణలేక వైఫల్యాలు ఎదురవుతున్నప్పటికిని, కావలసిన శిక్షణ తీసుకునేందుకు ఇష్టపడక నిరాకరిస్తాడు.

ప్రేరణ లేక తంత్రమా ?

ఒకొక్కప్పుడు ప్రేరణకు, తంత్రానికి మధ్యనున్న గీత మసగ్గా తయారైపోతూ ఉంటుంది. ప్రేరణకు సంబంధించిన అనుకూల చర్యలు, తంత్రానికి సంబంధించిన ప్రతికూల చర్యలుగా ఎప్పుడు మారిపోతాయి? తంత్రము అంటే ఒకరిని మోసగించి అతని చేత తను చేయలేని పనిని చేయించడం.

ప్రేరణ అంటే ఒక వ్యక్తి చేయగల్గిన పనిని అతనిని ప్రోత్సహించి చేయించగలగడం. అయితే ఆ పనిని ప్రేరకుడు పూర్తి చేయలేక పోవచ్చు.

ఏదైన చేయమని ఒకరికి ప్రేరణ కలిగించాలంటే అతడికి ఆ పని చేయాలనే కోరికవున్నప్పుడే సాధ్యమౌతుంది. ఇతరుల చేత తంత్రము ఉపయోగించి పని చేయించేందుకు వారిలో ఒక తప్పుడు కోరికను ప్రేరేపించవలసి వస్తుంది.

ఉదాహరణకు ఒక బేస్‌బాల్ టీమ్‌ను తీసుకుందాం. అందులో ఒక మోస్తారుగా ఆడే క్రీడాకారుడు ఇంకా బాగా ఆడగలడని కోచ్ నమ్మకం, కాని అతడు తన శక్తిని పూర్తిగా క్రీడపై కేంద్రీకరించడం లేదు. ఆ క్రీడాకారుడు కోచింగ్ తీసుకునేందుకు సమయానికి రావడం, కోచ్ సూచనలు తూచా తప్పకుండా పాటించడం చేస్తూ ఉంటాడు. కాని అతని నైపుణ్యాన్ని సంపూర్తిగా ప్రదర్శించేందుకు కావలసిన ఆవేశిత శక్తిని వినియోగించడం లేదు. బాగా ఆడాలనుకుంటున్నాడు కాని ఆ కోరికను ఆటలో చూపించలేకపోతున్నాడు. ఈ క్రీడాకారుడికి ప్రేరణ కల్పించేందుకు అతడికి కొన్ని లక్ష్యాలు కోచ్ నిర్దేశిస్తాడు. వారం రోజుల్లో ఈ లక్ష్యాలను సాధించగలిగితే టీమ్‌లో ప్రత్యేక స్థానం కల్పిస్తానని కోచ్ వాగ్దానం చేస్తాడు. క్రీడాకారుడు తన పటిమను అభివృద్ధి చెందించుకునే ప్రయత్నం చేస్తాడు. కోచ్ కావలసిన మార్గదర్శక విధానాలు చెబుతాడు.

తంత్రము విషయంలో ఈ విధంగా జరగదు. ఒక కోచ్ ఉన్నాడనుకుందాం అతడు అంతంగా టీమ్‌ను పట్టించుకోడు. పైగా ఒక మంచి క్రీడాకారుడితో అతనికి విభేదాలున్నాయి. అతనిని ఎలాగైనా టీమ్‌లోంచి తప్పించాలంటే ఆలోచనతో ఉంటాడు కోచ్.

ఒక మోస్తారుగా ఆడే క్రీడాకారుడికి ప్రోత్సాహిస్తూ ఉంటాడు. నువ్వు కొంచెం ఆటను అభివృద్ధి పరుచుకుంటే ఆ మంచి క్రీడాకారుడి స్థానంలో నిన్ను ఉంచుతాను అని అతనికి చెబుతూ ఉంటాడు. పైగా ఆ మంచి క్రీడాకారుడు ఇతనిని తేలిగ్గా మాట్లాడాడని, దుర్భాషలాడుతున్నాడని అతనికి చెబుతూ ఉంటాడు.

దీని వలన ఈ సామాన్య క్రీడాకారుడికి మంచి క్రీడాకారుడిపై కోపం, ద్వేషం మొదలవుతాయి. ఆ మంచి క్రీడాకారుడిపై అపవాదులు, పుకార్లు పుట్టించడం మొదలుపెడతాడు. అంతేకాదు అతడి క్రీడా సామాగ్రిని దాని వేయడం, ప్రాక్టీసుకు ఆలస్యంగా వచ్చేటట్లు చేయడం వంటి పనులు ప్రారంభిస్తాడు.

తంత్రము అనేది తెలివి తక్కువ ప్రతికూల ప్రేరణ

రూపం కాల క్రమంలో ఇద్దరి క్రీడాకారులకు కోచ్ ఆడుతున్న నాటకం తెలిసి పోతుంది. అతనికి ఇద్దరు ఎదురుతిరుగుతారు. అంటే తంత్రము అనేది తక్కువ సమయం పనిచేసేది. మాత్రమే. ఈ తరువాత పరిస్థితులు ఎదురుతిరుగుతాయి.

అసమర్థులు తంత్రాన్ని ఉపయోగిస్తూ ఉంటాడు. దీనిని సమాజంలో ఎవ్వరూ హర్షించరు. అన్ని తెలిసినా కొంత మంది ఒక్కొక్కప్పుడు ఇటువంటి నీచమైన ఎత్తుగడలకు వెడుతూ ఉంటాడు.

ప్రేరణ విషయంలో గుర్తుంచుకోవాలి !

- మీకున్న దానిని గుర్తుంచుకుని అభినందించుకోవాలి.
- ఏదీ నమ్మదగానది కాదు, కాబట్టి అటువంటి వాటిపై పందెం వేయకూడదు
- అసంభవం అంటే అర్థం ప్రణాళిక ప్రకారం జరగకపోవచ్చు. ఆ పని జరగడానికి మరికొంత ఎక్కువ కాలం పడుతుందని అర్థం
- మీరు ప్రయాణం చేసే దిశను మీ తొలి అడుగు నిర్ణయిస్తుంది.
- స్ఫూర్తి లేని లక్ష్యాలు స్ఫూర్తి లేని ఫలితాలను ఇస్తుంది.
- మీ మార్గంలో అడ్డగించే ఎటువంటి పెద్ద ఆటంకము ఎప్పుడూ ఉండదు లేదా దానిని అధిగమించలేక పోవడం ఉండదు.
- అలవాటుకు మించి మారేది మీ జీవితాన్ని మరింత లౌకికం చేయలేదు.
- మంచి లేదా చెడు అనుభవం ఏదైనా మీకు విలువైన ఆస్తి
- సీమ కుందేలు, జిత్తుల మారిన నక్కకు దొరక్కుండా పారిపోగలదు. ఎందుకంటే నక్క ఆహారం కోసం పరుగు తీస్తుంటే కుందేలు జీవితం కోసం పరుగులు తీస్తుంది.
- మీ పరిస్థితి ఎంత చెడుగావున్నా, మీ గురించి మీకు కొత్తగా తెలుసుకునే స్వేచ్ఛ మీకు ఉంటుంది.
- మీకు రావలసిన దాని గురించి, లేదా మీకు కావలసిన

దాని గురించి గరిష్ఠ స్థాయిలో కృషి చేయాలి.

- చేయడం సాధించడానికి దారి తీస్తుంది. ఉనికి ఆకర్షణీయంగా ఉంచుతుంది.
- సమస్యలు ఉపాధ్యాయులు అవి అడ్డంకులు కావు.
- మీరు అనుకున్నట్లు మీరు ఉంటారు
- శక్తిని ఉపయోగించుకోవచ్చు లేదా పోగొట్టుకోవచ్చు.
- ఏది బలంగాలోనికి వెడుతుందో అది ఏది బయటకు వస్తుందో దానిని పోలి ఉంటుంది.
- ఎక్కడ ప్రారంభించారు ముఖ్యం కాదు, ఎక్కడికి వెడుతున్నారో ముఖ్యం
- విపత్తు అనేది అవకాశాన్ని చుట్టేసిదాసే కాగితం లాంటిది.
- మీ లక్ష్యం గురించి మరేమి అనుకుంటున్నారో అది ముఖ్యంగాని ఇతరులు ఏమనుకుంటున్నారనేది ముఖ్యం కాదు.
- సమస్యను మీరు ఏమి చేయబోతున్నారు అనేది ముఖ్యం గాని సమస్య మిమ్మల్ని ఏమి చేస్తుంది అనేది ముఖ్యం కాదు.
- కలలు కనాలి, ఒకొక్కప్పుడు అవి నిజరూపం దాల్చవచ్చు
- అడ్డు అనేది లక్ష్యం మీద దృష్టి కేంద్రీకరించడం అగినప్పుడు కల్పిస్తుంది.
- ఒక కెరటం వచ్చినప్పుడు అది తనతో పాటు అన్ని వస్తువులను పైకి లేపుతుంది.

అనువర్తనం :-

- అత్యాసక్తిని అలవాటుగా చేసుకోవాలి.
- కృషి చేయాల్సిన సమయాన్ని ఎప్పుడూ మరచి పోకూడదు.
- నిత్య జీవితంలో ప్రతి రోజు సంతృప్తిని పొందుతూ ఉండాలి. ఎప్పుడో పెద్ద బ్రేకు వస్తుందని ఎదిరి చూడకూడదు.
- మీకు ఇష్టమైన 20 పనులు రాసుకోవాలి. ఒకొక్కపని పూర్తి చేయడానికి ఎంత సమయం పట్టిందో చూసుకోండి. మీ వ్యక్తిగత సంతోషాన్ని నిర్లక్ష్యం చేయడం వ్యతిరేఖ స్ఫూర్తికి దారి తీస్తుంది.
- మీకు అవకాశం ఏనిమిషంలోనైనా మీ ముందు ఉండవచ్చు. తయారుగా ఉండాలి.
- మీ చుట్టూ ఎప్పుడు అనుకూల ధోరణి, అత్యంతశక్తి గల వ్యక్తులు ఉండేటట్లు చూసుకోవాలి.
- పని సంబంధంలేని స్పోర్ట్స్, మీ సరదాలు వంటి వాటిలో పాల్గొని జీవితాన్ని అనుభవిస్తూ విజయ మార్గం సుగమం చేసుకోవాలి.
- ఏ ఆటలో పాల్గొన్న మీరు ఆడగల్గినంత ఉత్తమంగా ఆడాలి.
- మీ లక్ష్యాన్ని చేరుకునేందుకు మీకు మీరే స్పష్టమైన నియమాలు ఏర్పర్చుకొని ఎటువంటి దోరణులకు, వెర్రిభ్రమలకు లోనయి కలత చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- లక్ష్యాలు స్పష్టంగా ఏర్పర్చుకోవాలి. సాధించలేని మీకు సత్తాలేని లక్ష్యాలను పెట్టుకోకూడదు. జీవితంలో ఐ.ఎ.ఎస్. లక్ష్యంగా పెట్టుకోవాలంటే అంతకు ముందు మీకు కొన్ని హిట్ రికార్డులు ఉండాలి. లేకపోతే లక్ష్యాన్ని చేరుకోవడం కష్టం అవుతుంది.
- మీ ప్రేరణకు నష్టం కల్గించే 'ఓటమి భయం' ప్రాధాన్యతలో మార్పు 'అనిశ్చలత', 'ఒంటరితనం' అసూయ, కోపం, నిరుత్సాహం, తెలియని భయం వంటి వాటిని గుర్తించుకుని వాటిని దరి చేయనీయకూడదు.
- ఇతరుల వ్యతిరేఖ ధోరణి ప్రభావం మీ మీద పడకుండా జాగ్రత్త పడాలి.
- మీ బలహీనతలు మీ బలాలను కప్పి వేయకుండా చూసుకోవాలి.
- మీ లక్ష్యం వెనక కారణాలను నిర్వచించగలగాలి.
- నాకు ఫలానా ఈంశం లేదు కాబట్టి లక్ష్యాన్ని చేరుకోలేను అనడం కన్నా ఆ అంశం సాధించడంలో లేదా ఆ అంశం లేకుండా విజయం సాధించడం తెలుసుకోవాలి.
- మీరు ఒకే ఒక్క వ్యక్తికి మీ జీవితంలో జవాబు చెప్పుకోవాల్సి వస్తుంది అది మీరే!

వీటిని పాటించండి :

- మీరు ప్రేమించే పనిని చేయండి.
- చిన్న చిన్నవిగా సమస్యలు ఉన్నప్పుడే వాటిని ఎదుర్కోవాలి. అశ్రద్ధ చేస్తే అవి మీరు ఎదుర్కొలేనంత పెద్దవిగా తయారవుతాయి.
- ఒక వేల బెదిరించే సమస్య ఎదురైనప్పుడు మీ దగ్గరవున్న సామార్థ్యంతో ఏమి చేయాలి? అనేది మీరు ఆలోచించి దానిని ఎదురుకోవాలి.

- తక్షణమే జరిగే లక్ష్యాలను ఏర్పర్చుకున్నప్పుడు వాటి సాధనకు వెంటనే కృషి చేయడం ప్రారంభించాలి. లేకపోతే ప్రాధాన్యతలు మారిపోయే అవకాశం ఉంటుంది.
- మీ జీవితంలో అనవసరపు వ్యతిరేకతలను రానివ్వకూడదు. అంటే చెడు వార్తలతో బాదపడటం, ఇతరుల సమస్యలకు మీరు కారణమని నిందించడం, చిన్న చిన్న తప్పులను వెతికి దూషించే వారికి గురి కావడం, సుదీర్ఘకాల నిరాశలతోవున్న వారికి లక్ష్యంగా కావడం, అసమర్ధ సహ ఉద్యోగుల విమర్శలకు బలికావడం, కోపిష్టి, సహఉద్యోగుల కోపతాపాలు మీ మీద ప్రదర్శించే వారిని దూరంగా ఉంచాలి.
- మీరు ఏమి కావాలనుకుంటున్నారో దాని మీదనే మీ దృష్టిని కేంద్రీకరించాలి.

మీ చుక్కాని :

- ఆనందం, సంతోషం అనేవి మనిషి యొక్క ఒక మానసిక స్థితి
- మనస్సులో హాయిగా, ఉల్లాసంగా ఉన్నప్పుడు మనిషికి నీరసం నిత్తేజం అంత సులువుగా దరిచేరవు.
- జీవితతం పట్ల మనిషికి ఉండే దృక్పథమే అతని జీవితంలో అత్యంత నిర్ణయాత్మకమైనది.
- మన చుట్టూ ఉండే సమాజం ఒక అద్దం లాంటిది. మనం దానిలోనికి చూస్తే అది మన ప్రతిబింబాన్ని చూపిస్తుంది. మనం కోపంగా చూస్తే అది కూడా మనల్ని కోపంగా చూస్తుంది. మనం చిరు నవ్వులు చిందిస్తే అది కూడా నవ్వుతుంది.
- ఈ సమాజంలో ఏదీ పూర్తిగా చెడ్డది కాదు. ఏదీ పూర్తి గా మంచిది కాదు. ఒక సందర్భంలో మంచిదిగా కనిపించినది మరొక్క సందర్భంలో అలా కన్పించకపోవచ్చు.
- మనిషి సుఖ దు:ఖలకు, సంతోషాలకు పరిస్థితులను కారణంగా చూపించడం కాని, మన చేతగాని తనానికి పరిస్థితులను ఒక సాకుగా చూపించడం సరియైన పద్ధతి కాదు. పరిస్థితులను సరియైన దృక్పథంలో అర్ధం చేసుకోవడం అలవర్చుకోవాలి

పరిస్థితులు :

- మనిషి తన కోరికలు, ఆశలకు తగినట్లుగా చుట్టూ సమాజాన్ని మార్చలేడు. కాని తన కోరికలను, ఆశలను పక్కన పెట్టగలడు. బయటి సమాజం పట్ల తన ఆలోచనా సరళి మార్చుకోగలిగితే ఆ సమాజం కొత్త రూపంలో అతడికి కనిపిస్తుంది.
- ఇతరులు తన పట్ల ప్రవర్తించే తీరును మనిషి మార్చలేడు, కాని ఇతరుల పట్ల తన ప్రవర్తన సక్రమంగా ఉండేలా తాను మారగలడు.
- సులువుగా చెప్పుకోవాలంటే తన చుట్టూ ఉన్న పరిస్థితుల గట్టి గోడలను మనిషి పగల గొట్టలేడు గాని, వాటిని తనకు అనువుగా మార్చుకోగలడు.
- బయటి విషయాలు మన ఆలోచనలను అనుసరిస్తాయి. మన ఆలోచనలను మార్చుకుంటే బయటి విషయాలు వాటంతటవి సవరించుకుంటాయి.
- మనిషికి సరియైన దృక్పథం లేకపోవడమే అతని ప్రగతికి పెద్ద అవరోధం.
- తానున్న పరిస్థితులు తన శక్తియుక్తులను ప్రోత్సహించే వనరులుగా భావించేవారు తన గమ్యాన్ని చేరుకునేందుకు తన లోని లోటు పాట్లను సోపానాలుగా వాడుకోగల్గుతాడు, అవరోధాలను సాధనాలుగా వాడుకోగల్గుతాడు.

అవకాశాలుగా తీసుకోవాలి :

- సమస్యలను అడ్డంకులుగా తీసుకోక వాటిని అవకాశాలుగా తీసుకోగల్గితే ఉన్నతిని చేరుకోగల్గుతాడు. తెలివైన వారు ప్రతి అడ్డంకిని అవకాశంగా తీసుకుంటారు. తెలివి తక్కువ వారు ప్రతి అవకాశాన్ని ఒక అడ్డంకిగా భావిస్తారు.
- ఒక విషయం మరువకూడదు. సమస్యలు, ఆడ్డంకులు ఎదురవుతాయని భయపడి ఏ పని ప్రారంభించరు. పని ప్రారంభించి సమస్యలు ఎదురవుతాయని ఆ పనిని మధ్యములు ఆపేస్తూ ఉంటారు. ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని ఎదురుకొంటూ తాము చేపట్టిన పనిని ఉత్తములు పూర్తి చేస్తారు.
- మనిషితో పట్టుదల విజయానికి స్వాగతం పలుకుతుంది.
- మనిషి తనలోని సృజనాత్మకథకు ప్రానం పోసుకుంటూ, పని ఏ విధంగా చేయాలో ప్రణాళికలు వేసుకుంటూ పని స్వరూప స్వభావాలను అర్థం చేసుకుంటూ ముందుకు సాగే

వారికి అపజయం ఎదురుకాదు.

సమస్య ఒక పరిస్థితి మాత్రమే :

- మనిషి ఏ పరిస్థితిలో తన ఆలోచనా శక్తిని ఉపయోగించి పరిష్కారం కనుగొనవలసిందో ఆ పరిస్థితిని ఒక సమస్యగా అభివర్ణించవచ్చు.
- సమస్యను పరిష్కరించే పద్ధతి తెలుసుకుంటే ఇక ఆ సమస్యే ఉండదు. సమస్య అనేది కిలంతో కదిలే ఒక పరిస్థితి మాత్రమే
- ఒక సమస్య ఎదుర్కొన్నప్పుడు మనిషికి కొంత అనుభవం వస్తుంది. లేదా దానిపై కొంత అవగాహన ఏర్పడుతుంది. అటువంటి సమస్య మళ్ళీ ఎదురైతే దానిని సులువుగా పరిష్కరించగలిగే నైపుణ్యం మీకు అలవడుతుంది.
- అందుకే సమస్యను 'సమస్య' అని భావించే కన్నా నైపుణ్య అభివృద్ధి చెందించే ఒక అవకాశంగా దానిని భావించాలి.
- మనిషికి 'సమస్య' ఎదురైతే దానిని ఆసక్తిగా, యుక్తిని వినియోగించుకొని పరిష్కరించడం అలవర్చుకుంటే ఎటువంటి సమస్యలనైనా సులువుగా పరిష్కరించగలగడం అలవడుతుంది.
- సమస్యలు లేకపోతే మనిషి అసమర్ధుడిగా మిగిలి పోతాడు. సమస్యలు మనిషిని మరింత సమర్ధవంతుడిగా తయారు చేస్తాయి. సమస్యలు లేకపోతే మనిషి వికలాంగుడిగా తయారవుతాడు తాను ఎంత బలంగా తయారు కాగలడో అంత బలంగా తయారు కాలేడు.

ఎలా ఆలోచించాలి ?

- సరిగ్గా ఆలోచించేవారు గడిచి పోయినదాని గురించి, జరిగిన తప్పులు గురించి ఆలోచించి కలాన్ని వృధా చేసుకోరు.
- సమస్య గురించి తోటి వారితో చెప్పడం, లేదా పరిస్థితులను నిందించడం వల్ల ఎవరికి ఏవిధమైన ప్రయోజనం సిద్ధించదు.



- మీ ఏ విషయాన్ని చూసినా అందులో న్యాయం కనబడదు. పెద్ద జంతువులు చిన్న జంతువులను తింటాయి. బలవంతులు బలహీనుల్ని లోబర్చుకుంటారు. ప్రకృతి అందరి పట్ల న్యాయం చూపించదు.
- మానసిక ప్రవృత్తి మార్చుకోవడం ద్వారా మనుషులు తమ జీవితాలను మార్చుకోగల్గుతారని కనుగొన్న నిజం శాస్త్ర విజ్ఞానంలో మనకు కన్పించే ఒక గొప్ప విజయం.
- కాబట్టి అయితే గియితే అలా ప్రవర్తించి ఉంటే వంటి ఆలోచనలకు స్వస్తి చెప్పి ఎలా? ఆలోచించాలో ప్రారంభించాలి.
- మనిషి తనను తాను మరచి సమాజ స్వభావంతో ముందగుడు వేసి పని చేయ్యడంమే సరియైన పని.
- మనిషి పనిలో లీనమైన తమను తాము మరచిపోయి ఆకలిదప్పులను కూడా గుర్తించరో వారికి సమస్యాత్మకమైనది ఏదీ ఉండదు.
- సిగ్గుతో కన్పించే మనుషుల్లో లోపల అహంకారం ఉంటుంది. వాళ్ళకి ప్రతీది 'నేను–నాది అనే మమకానం, పెన వేసుకొని ఉంటుంది ఇటువంటి వారు ఆరోగ్యాన్ని పొందాలంటే తమను తాము మరచిపోవడం ప్రాక్టీసు చేయాలి.
- ఫలితాల గురించి ఎక్కువగా ఆలోచించేవారు ప్రతి పని కష్టంగా ఉందని వంకలు పెడుతూ ఉంటారు.
- మనిషి పరిష్కరించడానికి సిద్ధంగా లేని పరిస్థితే మనిషికి సమస్యగా తయారువుతుంది. దానిని పరిష్కరంచడానికి సిద్దపడితే మరుక్షణం అది సమస్యగా మిగలదు.
- మన మనుసుకి నచ్చిన అనుభవాన్ని మనం బాధగా భావిస్తాం. ఇష్టా ఇష్టాలు మనిషి మనిషికి మారి పోతూ ఉంటాయి.
- తోటి వారు మన మీద విసిరిన ఇటుకలతో గట్టి పునాదిని నిర్మించుకునే వాడే సృజనాత్మకమైన మనిషి.
- పక్క వారి వల్ల మీకు తగిలిన గాయం మీరు చేసిన పనికి ప్రతిఫలంగా నచ్చినదే, వాళ్ళు పనిముట్లు మాత్రమే అసలు కారణాలివి మీరే
- ఇతరులకు మనం అవకాశం ఇచ్చినప్పుడే తోటివారు తమ మానసిక వ్యధకు కారణం అవుతారు.
- బలమై వ్యక్తిత్వము, అనుకున్నది సాధించే శక్తి వున్న వారిని ఎవ్వరూ బెదిరించి నిరుత్సాహపరచలేరని నిజం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

సి.వి. సర్వేశ్వరశర్మ

గ్రామీణ మహిళల గౌరవం పెంచే సరి కొత్త సాధనం

మహిళలు ఇంటి నుండి బయటకు వస్తే మూత్ర విసర్జన ఒక పెద్ద సమస్య. పబ్లిక్ టాయిలెట్స్ ఉన్నా ,అపరిశు భ్రంగా ఉంటాయి. కాలేజీ, రెస్టారెంట్లు, పర్యాటక ప్రదేశాలు, మాల్స్ లేదా సినిమా హాల్స్ ప్రదేశాల్లో మహిళలు మూత్ర విసర్జన కోసం నిత్యం అసౌకర్యం గురవుతుంటారు. గర్భిణీ మహిళలు, మోకాలి నెప్పులున్న వారు, కూర్చొని పోసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. బయటకు చెప్పుకోలేని ఇలాంటి సమస్యలను నుండి మహిళలను విముక్తి చేయడానికి , మగాళ్లు లాగే నిలబడి సౌకర్యవంతంగా పోసుకోవడానికి ఒక అరుదైన డివైస్ ఇపుడు వచ్చింది. దాని పేరు 'పీ కోన్' డిస్పోసల్ యూరినేషన్ డివైస్. ప్రదీప్ యాడ్ ఇండియాసంస్థ దీనిని తెలంగాణ మార్కెట్‌లోకి అందుబాటులోకి తెచ్చారు.

ప్రతీ ఇంటికి అవసరమైనది...

'మహిళలు వేలాది సంఖ్య లో ఉపయోగించే టాయిలెట్స్ అపరి శుభ్రంగా మారుతాయి, వాటిని వాడటం వలన స్త్రీలకు మూత్ర సంబంధ వ్యాధులు వస్తున్నాయి. ఇది అందరూ అలోచించాల్సిన పెద్ద సమస్య. ప్రతీ ఇంట్లో సమస్య దీనికి సరికొత్త పరిష్కారం ఈ 'పీ కోన్'. గర్భిణీ స్త్రీలు కూడా అంటురోగాలకు గురవుతున్నారు. వీటి నివారణకు ఈ డివైస్ ఎంతగానో ఉపయోగ పడుతుంది." అని ప్రముఖ యువనటులు రామ్ కార్తీక్,ప్రణీత్ రెడ్డి వీటిని మార్కెట్‌లోకి విడుదల చేస్తూ, అన్నారు.

మహిళల ఆత్మగౌరవం పెంచేది...

" తరతరాలుగా స్త్రీలు ఎదుర్కొంటున్న ఈ సున్నిత సమస్య ను గుర్తించిన తమ సంస్థ, రీసెర్చ్ చేసి ఈ పీ కోన్ ని, తయారు చేశాం. దీని ద్వారా ఎలాంటి పబ్లిక్ టాయిలెట్స్‌లోనైనా, పరిశు భ్రం లోపించినా, సునాయాసంగా పీ కోన్ ని ఉపయోగించి, నిలబడి మూత్ర విసర్జన చేయ వచ్చని, ఈ విధాన వలన యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్(మూత్ర నాళ ఇన్ఫెక్షన్లు) రాకుండా ఉంటాయి. ఇది పోర్టబుల్ మరియు డిస్పోసల్ కోన్ దీన్ని మహిళలు తమ హ్యాండ్ బాగ్ , హ్యాండ్ పర్సు లో వుంచు కో వచ్చు. మగాళ్లలాగే మహిళలు కూడా ఇక నిలబడి పోసుకోవచ్చు. వారి ఆత్మగౌరవం మొదలయ్యేది అక్కడే." అని పిఏపి,నేషనల్ సేల్స్ మేనేజర్ అపూర్వ త్రిపాఠి అన్నారు.

మహిళల్లో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలు

నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ నిర్వహించిన ఇటీవలి అధ్యయనం:

1, పురుషుల కన్నా మహిళలలో యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ ఎక్కువగా వస్తున్నాయి.

2, భారతదేశంలో 10 మందిలో 7 గురు యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ సమస్యను ఎదుర్కొంటున్నారు.

3, సుమారుగా 50-60 శాతం మంది స్త్రీలు వారి జీవితకాలంలో కనీసం ఒకసారి యుటిఐ తో బాధపడుతున్నారు.

మన దేశంలో సుమారుగా. 117 మిలియన్ స్త్రీలు పబ్లిక్ టాయిలెట్‌లను ఉపయోగిస్తున్నారు. అక్కడి బ్యాక్టీరియా వల్లనే యుటిఐ సమస్యలు ఎదురవుతున్నాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సమస్యలకు చక్కని పరిష్కారం ఈ కొత్త సాధనం. అన్ని షాపింగ్ మాల్స్‌లో 'పీ కోన్' లు లభ్యమవుతాయని ఉత్పత్తి దారులు తెలిపారు. తెలంగాణ గ్రామీణ మహిళల్లో యుటిఐ సమస్యలు రాకుండా అవగాహన కల్గించే కార్యక్రమాలు నిర్వహించ డానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు ఈ సందర్భంగా అపూర్వ చెప్పారు.

కె.పూర్ణిమ

రాళ్ళభూమిలో రతనాల పంట

కెతావత్ గెమ్యా, కేతావత్ కమ్లి దంపతులు ఒకరి కళ్ళలోకి మరొకరు చూసుకున్నారు. "మరోసారి నష్టపోయాం" అనే భావన, బాధ ఒకరి కళ్ళలో మరొకరికి కనిపించింది. అయితే ఆడకూతురు కావడం వల్ల కమ్లి కళ్ళలో బాధతోపాటు కన్నీరు కూడా సుడులు తిరుగుతున్నాయి. కమ్లి చెంగుతో కళ్ళను ఒత్తుకుంది. ఇలా ఆమె కళ్ళను ఒత్తుకోవడం ఎన్నోసార్లో...

అడుగడుగునా నిరాశ....

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, పల్లెగడ్డ తాండాలో నివసించే ఈ దంపతులు తమకున్న నాలుగెకరాల భూమిలో పంటలు పండించాలని ఆశపడేవారు. ఆ రాళ్ళభూమిలో పంటలు పండుతాయా ? అని అనుమానిస్తూనే కొన్ని రకాల మొక్కలు పెంచే ప్రయత్నం చేశారు కానీ వారి ప్రయత్నం ఫలించ లేదు. చివరికి ధైర్యం చేసి మొక్కజొన్న పంటను వేశారు. అయితే వీళ్ళు ఇలా మొక్కజొన్న విత్తనాలను నాటగానే అదేరోజు రాత్రికి అడవి పందుల మంద వీళ్ళ భూమి మీద దాడి చేసేవి. మొక్కజొన్న విత్తనాలను ఒక్కటి కూడా మిగల్చకుండా తినేసేవి. అలా ఎన్నోసార్లు జరిగింది. అలా జరిగిన ప్రతిసారీ ఆ దంపతులు "మరోసారి నష్టపోయాం" అనుకోవడం పరిపాటిగా మారింది. అయితే ఇలా కాదని మెట్ట పంటలు సాగు చేయాలని వీరు పండ్ల తోటను పెంచడం ప్రారంభించారు. 250 మామిడి చెట్లు, 90 జామ చెట్లు, సరిహద్దుల్లో 250 టేకు చెట్లు నాటారు. టీడాస్ స్వచ్ఛంద సంస్థ ఈ తోటకు మొక్కలను అందించడం మాత్రమే కాకుండా, బోరు వేయడం, కరెంటు సరఫరా ఇవ్వడం, ఉద్యానవన శాఖ ద్వారా డ్రిప్ పైపులు లాంటి సదుపాయాలన్నీ కల్పించింది. ఏ రాళ్ల భూమినెలాగైనా సాగు లోకి తేవాలనే పట్టుదలతో ఉన్న కమ్లి భర్తతో కలిసి భూమిని దున్ని, పెద్ద రాళ్లను తొలగించి, చిన్న రాళ్లతో సరిహద్దులు పటిష్టం చేసుకున్నారు. దీని వల్ల జంతువులు తోటలోకి రాకుండా ఫెన్సింగ్ ఏర్పడింది.

ఫలించిన శ్రమ

వీరి రెక్కల కష్టం ఫలించింది. అంతకు ముందు వరకూ రాళ్ళతో బీడులా కనిపించే వారి భూమి పచ్చని మొక్కలతో కళకళలాడుతూ కనిపించడంతో ఆ దంపతులలో కూడా ఉత్సాహం పెరిగింది. రాత్రివేళల్లో కూడా తమ భూమిలో కాపలా వుంటూ మొక్కలను రక్షించుకున్నారు.

నాలుగేళ్ళలో ఆ మొక్కలు చెట్లయ్యాయి. వాటి నుంచి ఈ ఏడాది ఈ దంపతులు ఇరవై వేల రూపాయలు ఆదాయం పొందారు. అలాగే తోటలో అంతరపంటలుగా వేసిన బీర, టొమేటో, పెసర ద్వారా సంవత్సరానికి పాతికవేల రూపాయల అదనపు ఆదాయాన్ని అందుకున్నారు. వారి శ్రమ చైతన్యాన్ని చూసి ఊరంతా ముచ్చట పడుతున్నారు.

ఇవీ ఫలితాలు

1, అసాధ్యం అనుకున్న రాతి నేలలో పండ్ల తోటలు పండిస్తామని వీరు ఏనాడు అనుకోలేదు. మొక్కల పెంపకం నుండి ఎరువుల వాడకం వరకు నిపుణుల సూచనలతో సాగు చేసి విజయం సాధించారు. సాగునీటి సదుపాయం లేకపోయినా, ఉన్న నీటినే డ్రిఫ్ ఇరిగేషన్‌తో మొక్కలకు అందించారు.

2, రాళ్ల వల్ల వీరికి అనుకోని మేలు జరగింది. వానలు కురిసినపుడు నీరు వెంటనే ఆవిరయి పోకుండా, రాళ్లు కాపాడాయి. రాళ్ల కింద ఉన్న తేమ సాధారణ నేలలో కంటే ఎక్కువ సేపు ఉండటం వల్ల అంతర పంటలు అధిక దిగుబడినిచ్చాయి.

కె.మాలతి

అంతరించిపోతున్న108 జాతుల పక్షులు

ఒకపుడు ఉదయం లేవగానే పిచ్చుకలో,కాకులో మన పెరటి గోడమీద సందడిగా కనిపించేవి. వాటినిప్పుడు సెల్‌ఫోన్లో తప్ప ఎక్కడా చూడలేక పోతున్నాం. వాటిని చూడాలంటే, అడవులకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పక్షులను, పర్యావరణాన్ని పట్టించుకోక పోతే, ఎన్నో అనర్థాలను మనకు మనంగా తెచ్చుకున్నట్లే. మనుషులు చేసే కొన్ని పనుల వల్ల ఎన్నో రకాల పక్షులు,జంతువులు నేడు అత్యంత ప్రమాదంలో పడ్డాయి. అసలు పక్షులను, పర్యావరణాన్ని కాపాడటానికి మన వంతు ఏం చేయాలి?

జీవవైవిధ్యంలో మనదేశానికి, ప్రత్యేక స్థానం. పశ్చిమ కనుమలు, హిమాలయాలు, ఇండో-బర్మా సరిహద్దు ప్రదేశాల్లో ఎన్నో రకాల పక్షులు, జంతువులు కనిపిస్తాయి. మానవులు చేసే అనేక తప్పిదాల వల్ల ఎన్నోఅరుదైన పక్షులు వాటి ఆవాసాన్ని కోల్పోతున్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ సంస్థ 2014 లో చేసిన సర్వేలో 15 జాతుల పక్షులు, 12 జాతుల క్షీరదాలు, 18 జాతుల సరీసృపాలు, జలచరాలు అత్యంత ప్రమాదకర జాబితాలో ఉన్నాయి. మొత్తంగా 1000కి పైగా జీవ జాతులు ప్రమాదంలో ఉన్నాయి. పర్యావరణ సమతుల్యం సమంగా ఉండాలంటే జంతువులను, పక్షులను, సరీసృపాలను కాపాడుకోవాలి.

గత దశాబ్దకాలంలో వాటి సంఖ్య 80 శాతానికి తగ్గిపోయినప్పుడు అవి అత్యంత ప్రమాదంలో ఉన్నట్టే లెక్క. క్రమం తప్పకుండా పక్షుల సంఖ్య తగ్గిపోతుంటే అవి అత్యంత ప్రమాదంలో ఉన్నట్లే.

పక్షుల సంఖ్య తగ్గడానికి కారణాలు

వివిధ అవసరాల కోసం మానవులు చెట్లను నరికివేస్తున్నారు. తద్వారా పక్షులు వాటి ఆవాసాన్ని కోల్పోతున్నాయి. వాటి సంఖ్య తగ్గడానికి ఇది అసలు కారణం. వేటాడటం వల్ల కూడా అనేక రకాల పక్షులు చనిపోతున్నాయి. వాయు, నీటి కాలుష్యాలు కూడా మరో కారణం. కాలుష్యం ద్వారా అనేక రోగాలు వచ్చి పక్షులు అంతరించి పోతున్నాయి. వాతావరణ మార్పులు, భూమి వేడెక్కడం, మంచు కరగడం మొదలైన వాటి వల్ల కూడా వాటికి ముప్పు పొంచి ఉంది. భారీ సాగునీటి ప్రాజెక్టుల వల్ల అటవీ ప్రాంతం తగ్గిపోవడం మరో ముఖ్యమైన కారణం.

టెక్నాలజీ వల్ల పక్షులకు ముప్పు..

సెల్‌ఫోన్లు వాడకం వల్ల పక్షులు అంతరించిపోతున్నాయి. రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ ద్వారా పక్షుల ఉనికి, వాటి నివాస స్థావరాలపై డ్యూక్ యూనివర్సిటీ చేసిన పరిశోధనలో కొన్ని జాతుల పక్షులు అంతరించిపోయే దశకు చేరుకున్నట్లు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 600 పక్షి జాతులు ఉండగా.. అందులో 108 పక్షుల రకాలు అంతరించిపోయే దశకు చేరుకున్నట్లు డ్యూక్ వర్శిటీ వెల్లడించింది.

"పక్షులు అంతరించి పోకుండా ఉండాలంటే, అవి గూడుకట్టుకొని ఉండటానికి చెట్లు కావాలి. మనం వాటిని నాశనం చేయడం వల్లనే పక్షుల ఉనికి ప్రశ్నార్థకం అవుతోంది?. అందుకే పక్షులను కాపాడాలంటే వాటి ప్రదేశాలను నాశనం



చేయకూడదు." అంటారు హైదరాబాద్‌కి చెందిన పక్షిప్రేమికుల సంస్థ డెక్కన్ బర్డర్స్ సంస్థ. వీరు నీళ్లమీద ఆధారపడే పక్షులను లెక్కపెట్టే ప్రాజెక్టులో పనిచేస్తున్నారు.

పక్షులను రక్షించడం మన చేతుల్లోనే...

నేషనల్ పార్కుల్లో, లేదా కన్సర్వేటివ్, ప్రొటెక్టెడ్ ప్రదేశాల్లో వాటికి ఆవాసం కల్పించడం.

వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం. ప్లాస్టిక్‌ని వీలైనంత వాడక పోవడం.

వేటాడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం, పేపర్ను రీసైక్లింగ్ చేయడం వల్లఎన్నో చెట్లను రక్షించవచ్చు. ప్రాజెక్టుల కోసం అటవీ భూములను సేకరించినపుడు అక్కడ కోల్పోతున్న చెట్లను తీసి వేరొక చోట నాటాలి.

పక్షి అభయారణ్యాలు !

ప్రకృతి ప్రేమికులు, పక్షి ప్రేమికులు, ఫోటో గ్రాఫర్‌లకు చక్కటి మనోహర దృశ్యాలను అందిస్తుంది. తెలంగాణాలో పక్షి అభయారణ్యాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.

ఏటూరు నాగారం వన్యప్రాణుల అభయారణ్యం...

వరంగల్ ఏటూరు నాగారం వన్యప్రాణుల అభయారణ్యం వరంగల్ జిల్లాలో కలదు. దీనిని 1952వ సంవత్స రంలో ఆనాటి ప్రభుత్వం జీవ వైవిధ్య అభయారణ్యంగా ప్రకటించింది. గోదావరి నది ఈ నాగారం అభయారణ్యం గుండా ప్రవహిస్తుంటుంది. ఇక్కడ అనేక రకాల అడవి జంతువులు చూడవచ్చు. అరుదుగా కనిపించే సాంబార్, కృష్ణజింక ఇక్కడ కనిపిస్తాయి.

కవాల్ వైల్డ్ లైఫ్ శాంక్చురీ...

ఆదిలాబాద్ కవాల్ వన్యప్రాణుల అభయారణ్యం ఆదిలాబాద్ జిల్లాలో కలదు. ఇక్కడ 893 చ. కి. మీ. మేరకు విస్తరించిన దట్టమైన అడవుల్లో పులులు, చిరుత, జింక, ఎలుగుబంటి వంటి అనేక అడవిజంతువులతో పాటు వివిధ రకాల పక్షులు, అనేక జాతుల సరీస ృపాలను కూడా ఈ అభయారణ్యంలో చూడవచ్చు. అనేక అడవి జంతువులకు సహజ ఆవాస ప్రాంతం.

కిన్నెరసాని అభయారణ్యం...

ఖమ్మం కిన్నెరసాని అభయారణ్యం ఖమ్మం జిల్లాలో భద్రాచలానికి సమీపంలో ఉన్నది. ఇది సుమారుగా 635 చ. కి. మీ. వరకు విస్తరించి ఉన్నది. అంతరించిపోతున్న అరుదైన జంతుజాలాన్ని రక్షించేందుకు పాల్వంచ కేంద్రంగా ఈ అభయారణ్యాన్ని నెలకొల్పారు. అడవి జంతువులతో పాటుగా, 300 రకాల అరుదైన పక్షులు ఇక్కడ గమనించవచ్చు.

మంజీరా బర్డ్ సాంక్చురి, సంగారెడ్డి మంజీరా బర్డ్ సాంక్చురి మెదక్ జిల్లా సంగారెడ్డి కి సమీపంలో 20 చ. కి. మీ. వైశాల్యంలో విస్తరించి ఉన్నది. మంజీరా నది ఒడ్డున ఉన్న ఈ చిన్న సాంక్చురి అనేక పక్షి జాతులకి ఆవాసంగా ఉంది. మొసళ్ళు, వివిధ రకాల చేపలు, సరీశ్నృపాలు ఇక్కడ గమనించవచ్చు.

పాకాల అభయారణ్యం...

వరంగల్ జిల్లా వరంగల్ నగరానికి దగ్గరలో ఉన్న మానవ నిర్మిత సరస్సు పాకాల కి చేరువలో పాకాల అభయారణ్యం ఉన్నది. 860 చ. కి. మీ. వైశాల్యంలో ఉన్న ఈ అభయారణ్యం లో జింకలు, సాంబార్, పైథాన్, అడవి కుక్కలు, నక్కలు, హైనా, పులులు, బాతులు ఇంకా వివిధ రకాల జంతు, పక్షి జాతులు కనిపిస్తాయి.

పోచారం అభయారణ్యం, మెదక్ పోచారం అభయారణ్యం మెదక్ నుండి 15 కిలోమీటర్ల దూరంలో, హైదరాబాద్ నుండి 115 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ అభయారణ్యంలో అపారమైన వృక్ష, జంతు జాతులున్నాయి. అడవి కుక్కలు, తోడేళ్ళు, చిరుతలు, అడవి పిల్లులు, జింకలు, లేళ్ళు, ఎలుగుబంట్లు వంటి జంతువులను మరియు కొంగలు, పట్టీ వంటి తల ఉన్న బాతులు, బ్రాహ్మినీ బాతులు వంటి పక్షులను చూడవచ్చు.

కె. శ్యామ్ మోహన్ రావు

పర్యావరణంపై మానవ ప్రభావం

సహజ సిద్ధ పర్యావరణంలో భూమి మీద నివసించే భిన్న రకాల జీవజాతులు, చుట్టు ఉన్న పరిసరాలకు అనుగుణంగా, పరిసరాలకు లోబడి నివసించేవి. ప్రతి జీవి యొక్క జీవన చర్యలను వాటి చుట్టు ఉన్న పర్యావరణంలోని వనరులు నియంత్రిస్తాయి. అనగా సహజసిద్ధ పర్యావరణంలో జీవులకు, వాటి చుట్టు ఉన్న పరిసరాలకు మధ్య గల సంబంధాలు సకారాత్మకంగా (Positive) ఉన్నందున పర్యావరణ సమతుల్యం స్థిరంగా ఉండే జీవరాసులన్నింటిలో ఒక్క మానవునికి మాత్రమే తన పరిసరాలలోని మరియు తన పరిసరాలకు దూరంగా ఉన్న సహజ వనరులను వివిధ రూపాలలో వినియోగించుకొనే సామర్థ్యం ఉంది. మానవునికి గల ఈ సామర్థ్యాలే ప్రకృతి సృష్టించే ప్రతిబంధకాలను అధిగమించి తను అభివృద్ధిపరిచిన శాస్త్ర సాంకేతిక విజ్ఞాన సహాయంతో ఇంత పెద్ద నాగరికతా సౌధాలను నిర్మించాడు, ప్రాచీన మానవుడు తన కనీస అవసరాల (గాలి, నీరు, నేల, ఆవాసము) మేరకే సహజ వనరులను వినియోగించేవాడు. ఇందులో భాగంగా ఏర్పడే వ్యర్థాలను తన చుట్టూ ఉన్న పర్యావరణం సులభంగా తనలో ఇముడ్చుకొనేది., మానవుడు నిప్పును కని పెట్టడంతో పర్యావరణంపై మావన ప్రభావం ప్రారంభమైనదని చెప్పవచ్చు. దీనితో క్రూరమృగాలను దెబ్బ తీయడం, అడవులను తగులబెట్టి వ్యవసాయం భూములుగా మార్చడం, స్థిర వ్యవసాయాన్ని ప్రారంభించడంతో ఆవరణ వ్యవస్థ లపై మానవుని ప్రభావం వేగవంతమైందని చెప్పవచ్చు. పారిశ్రామిక విప్లవ ప్రారంభంతో ఇది మరింత తీవ్రతరం కావడాన్ని మనం గమనించవచ్చు. పారిశ్రామిక విప్లవం తరువాత పర్యావరణంపై మానవ ప్రభావం పెరగడానికి, పర్యావరణ వనరులు క్షీణించడానికి గల కారణాలు

జనాభా పెరుగుదల, వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామీకరణ, పట్టణీకరణ, ఆధునిక ప్రపంచ ఆర్థిక పోకడలయిన సరళీకరణ, ప్రపంచీకరణ, బహుళ జాతి కంపెనీలు లాంటి మార్కెట్ శక్తులు, అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానము

ఈ పైన తెలిపిన కారణాల వలన పర్యావరణంపై మానవుని ప్రభావం 3 రకాలుగా ఉంటుంది.

అవి:

1. ఉపాధి, విద్య, వైద్య మరియు విలాసవంతమైన (లగ్సరీ) జీవనాన్ని వెతుక్కుంటూ ప్రపంచంలోను మరియు భారతదేశంలోను, గ్రామీణ ప్రాంతాల్లో నుంచి నగరాలకు దారి తీసే వలసలు నగర ఆవరణ వ్యవస్థలను కలుషితానికి లోను చేస్తున్నాయి. దీనివలన నగరాలలో మురికివాడల సంఖ్య పెరగడం, త్రాగునీటి మరియు ఆరోగ్యపరమైన సమస్యలు తీవ్రతరం కావడం మనం గమనిస్తున్నాము.
2. మానవుడు తన సాంకేతిక నైపుణ్యం ద్వారా తన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని తనకు అనుకులంగా మార్చుకునే ప్రయత్నంలో సహజ వ్యవస్థల స్వభావాన్ని మార్చడంతో సహజ వనరుల నాణ్యత తగ్గితోంది, జీవవైవిధ్యత

దెబ్బతింటుంది. ఉదా!! పశ్చిమ రాజస్థాన్ లోని ఎడారి ప్రాంతాలకు సాగునీటిని అందిస్తూ ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి నిర్మించిన ఇందిరాగాంధీ కాలువ నిర్మాణం వలన జొన్న, సజ్జలు వంటి ఆహార పంటల సాగు తగ్గి చేరుకు, పత్తిలాంటి వాణిజ్య పంటల సాగు విస్తరించడం వల్ల, సాంద్ర వ్యవసాయ విధానాల వల్ల భూ వనరులు క్షారనేలలుగా మారిపోతున్నాయి. అంతేకాకుండా పర్షియా సింధూ శాఖప్రాంతంలో చమురు నిక్షేపాలు వెలికితీయడం ప్రారంభంకావడంతో పరిశ్రమల సంఖ్య పెరిగి ఆ ప్రాంత భూవనరులపై ఒత్తిడి పెరుగుతుంది.

3. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ధాన్యాల ఉత్పత్తిని అధికం చేసే ప్రయత్నంలో హరిత విప్లవ సాంకేతిక పద్ధతులైన రసాయనిక ఎరువులు, పురుగుల మందుల వినియోగాన్ని అధికం చేయడం వల్ల భూ మరియు జల వనరులు కాడ్మియం, ఫ్లోరిన్, లెడ్ లాంటి భారలోహకాలతో కలుషితమైనాయి. ఉదా!! నేడు మానవుడు ఎదుర్కొంటున్న ఫ్లోరోసిస్ (ఫ్లోరైడ్), ఇటాయి-ఇటాయి (కాడ్మియం), మినిమిటా(మెర్క్యురీ) లాంటి వ్యాధులకు కారణం త్రాగే నీటిలో ఈ కాలుష్యకాలు పరిమితికి మించి చేరడమే.

పై వాటితో పాటు నివాస, పారిశ్రామిక ప్రాంతాల నుంచి విడుదలయ్యే మురుగు మరియు పంట పొలాలు, చేపల చెరువులు, రొయ్యల చెరువుల నుంచి విడుదలయ్యే వ్యర్థాలు, పోషకాలు జలశయాలలో చేరడం వల్ల జలాశయాలు యూట్రిఫికేషన్ కాలుష్యానికిలోనై సాగు, తాగునీరు పనికిరాకుండా పోతున్నాయి. అదేవిధంగా కోస్టల్ కారిడార్ నిర్మాణా విధానాల వల్ల కోస్తా ఆవరణవ్యవస్థలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. సెజ్లు, నివాస ప్రాంతాల పేరుతో అటవీ నిర్మూలన గావించబడుతుంది. మొత్తం మీద మానవుడు అభివృద్ధి కార్యకలాపాల పేరిట స్వల్పకాలిక ఆర్థిక ప్రయోజనాల కొరకు, విలాస వంతమైన జీవనం కోసం భవిష్యత్తు తరాలకు కూడా అందించాల్సిన వనరులకు కూడా దుర్వినియోగపరుస్తూ పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీస్తున్నారు. దీని ఫలితమే ఈనాడు మనం చూస్తున్నటువంటి గ్లోబల్ వార్మింగ్, ఆమ్ల వరాలు, ఓజోన్ పొర క్షీణత, జల వనరుల పరిమాణం తగ్గిపోవడం, బంజరు విస్తృతి, ఎడారీకరణ, పరదలు, దుర్భిక్షం, భూకంప మరియు సునామీల తీవ్రత పెరగడం, జాతుల అంతర్ధానము, అంటు వ్యాధులు ప్రబలడం మొదలగునవి.

పైన తెలిపిన ధోరణులను పరిశీలిస్తే మానవుడు తన జీవన శైలిని పర్యావరణ సామర్థ్యానికి అనుకూలంగా మార్చుకోవాలి. పర్యావరణానికి మానవునికి మధ్య సంబంధాలు సకారాత్మకంగా ఉండాలి లేకపోతే పర్యావరణ ఆధిపత్యం శీతోష్ణస్థితిలో మార్పుల రూపంలో మానవునిపై అధికమై జీవజాతి మనుగడే ప్రమాదంలో పడుతుంది.

ఆ పైన తెలిపిన కారణాల వల్ల పర్యావరణం కొన్ని సమస్యలను ఎదుర్కొంటుంది. జల కాలుష్యం, ధ్వనికాలుష్యం, వాయు కాలుష్యం

రసాయనిక ఎరువుల స్థానంలో కంపోస్ట్ మరియు వర్మీకంపోస్ట్ లాంటి జీవ ఎరువులు మరియు సేంద్రీయ ఎరువుల వినియోగంను ప్రోత్సహించాలి.

అయాన్ల వినిమయము, అధిశోషణ విద్యుత్ విశ్లేషణలాంటి ప్రక్రియ ద్వారా బయోకెమికల్ కాలుష్యకాలను నీటి నుండి తొలగించాలి.

సముద్రజలాలలో పేరుకుపోయే ముడిచమురును సుడోమోనాస్ బ్యాక్టీరియా ద్వారా విక్షాళనం చెందించాలి.

జలకాలుష్య నివారణ కొరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 258 ని అనుసరించి 1974లో జలకాలుష్య నివారణ నియంత్రణ చట్టాన్ని చేయడం జరిగింది.

జలకాలుష్యము (Water Pollution)

జీవికి ప్రాణాధారం అయిన భూమిపై గల మొత్తం నీటిలో 97% ఉప్పునీటి స్వభావం కలిగి ఉండగా మిగిలిన 3% మాత్రమే మంచినీరు ఉంది. ఇందులో కూడా 2% ఆర్కిటిక్, అంటార్కిటికా ప్రాంతాలలో మంచు రూపంలో ఉండగా మిగిలిని 1% మంచి నీటిని కూడా మానవుడు అభివృద్ధి కార్యక్రమాల పేరుతో పరిమితికి మించి వినియోగించటమే కాకుండా దాని సహజ గుణంను నిర్వీర్యం చేస్తున్నారు మరియు నీటి కొరతను తనకుతానే సృష్టించు కుంటున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నిర్వచనం ప్రకారం జలకాలుష్యం అనగా ఏదైనా అవాంచనీయమైన పదార్థాలు నీటితో కలిసి భౌతిక, రసాయనిక, జీవ సంబంధమైన మార్పులకు గురిచేసి, దానిని త్రాగటానికి వీలులేని స్థితికి చేర్చడాన్నే జలకాలుష్యంగా పేర్కొనటం జరిగింది. జల కాలుష్యం మూలాలు, వాటి నుండి విడుదలయ్యే కాలుష్యకాలు, వాటి వలన మానవుడు మరియు ఇతర జీవజాలంపై సంభవించే దుష్ఫలితాలను ఎదురుకోవాల్సి ఉంది.

జలకాలుష్యం నివారణ పద్ధతులు:

1. మురుగును జలాశయాలలోకి విడుదల చేయకముందే సీవేజ్ట్రేలిమెంట్ ప్లాంట్స్ (మురుగు నీటి శుద్ధి యంత్రాలు) ద్వారా శుద్ధిచేసి హానికరం కాని రీతిలో మార్చి విడుదల చేయాలి.
2. పురపాలక, పారిశ్రామిక వ్యర్థాలను పునశ్చక్రీకరించాలి.
3. మురుగును జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా అనగా చిల్లగింజలను ఉపయోగించి ఖర్చులేకుండా ఈ శుద్ధి చేయవచ్చు.

ధ్వనికాలుష్యం (Sound Pollution)

ఈ అవాంచనీయమైనటువంటి దుర్భరమైన, వినసొంపుగా లేని ధ్వనులు వాతావరణంలో కలవడాన్ని ధ్వనికాలుష్యము అంటారు. దీనికారణంగా మానవునిలో చికాకు, కోపం కలగటం, మానసిక ప్రశాంతత దెబ్బతినడం జరుగు తుంది.

ధ్వని తీవ్రతను డెసిబెల్స్ అనే ప్రమాణాలలో కొలుస్తారు. మానవుడు వినగలిగిన కనీస ధ్వని స్థాయి 1డెసిబెల్, గరిష్ట ధ్వనిస్తాయి 80 డెసిబెల్స్.

ధ్వని కాలుష్యానికి గల కారణాలు:

1. గృహాలలో ఉపయోగించే గ్రైండర్లు, వాషింగ్ మిషన్స్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు చేసే శబ్దాలు
2. పరిశ్రమలలో యంత్ర పరికరాల నుండి వెలువడే శబ్దాలు
3. త్రవ్వక ప్రదేశాలలో యంత్రాల నుండి వెలువడే శబ్దాలు
4. నగర కూడళ్ళలో వాహనాల నుండి వెలువడే శబ్దాలు
5. రాజకీయ సభలు మరియు ప్రార్థనా మందిరాలలో లౌడ్ స్పీకర్స్ నుండి వెలువడే శబాలు

ధ్వని కాలుష్యం వలన మానవునిలో కలిగే దుష్ఫలితాలు:

1. చికాకు, కోపం కలగటం, మానసిక ప్రశాంతత దెబ్బ తినడం.
2. తీవ్ర ఒత్తిడికి లోను కావడం వలన రక్తపోటు, డయా బెటిస్, ఎసిడిటీ లాంటి వ్యాధులు సంభవించే అవకాశాలు ఇబలు ఎక్కువగా ఉండడం,
3. గుండె వేగంగా కొట్టుకోవడం వలన రక్తనాళాలు సంకోచించి గుండెపోటుకు దారితీస్తుంది.

స్పీకర్ల వినియోగంను నిషేధించాలి.

వాయుకాలుష్యం (Air Pollution)

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ, హెచ్.ఓ) నిర్వచనం ప్రకారం వాయుకాలుష్యము అనగా ఘన, ద్రవ, వాయు' స్థితిలో ఉన్న కొన్ని అవాంచనీయ పదార్థాలు గాలి వాతావరణంలోకి పరిమితికి మించి చేరినప్పుడు అవి వాతావరణ సంఘటనంలో మార్పుతీసుకురావడం వలన జీవులకు, వాటి పరిసరాలకు హాని కలిగించే స్థితినే "వాయు కాలుష్యం" గా పేర్కొనడం జరిగింది.

4. చిన్నపిల్లలలో మెదడు అభివృద్ధి చెందక బుద్ధిమాంద్యం (క్రెటినిజం) వస్తుంది.
5. కాలేయ, మూత్రపిండాలపై కూడా తీవ్ర ప్రభావం కలుగుతుంది.
6. అద్దాలు పగలటం, స్త్రీలలో గర్భస్రావం జరగడం, నెలలు నిండకుండా ప్రసవాలు జరగడం లాంటి ప్రమాదాలు ఏర్పడుతాయి.

నివారణా చర్యలు:

1. పరిశ్రమలలో యంత్రాల నుండి వెలువడే శబ్దాలను ప్రెసిపిటేటర్స్, ఇన్సులేటర్స్ అనే పరికరాలు ద్వారా నిర్వీర్యపరచాలి.
2. పరిశ్రమలలో పనిచేసే కార్మికులు చెవిప్లగ్లను ఉపయోగించాలి.
3. రోడ్డుమార్గాలకు ఇరువైపుల పారిశ్రామిక ప్రాంతాలలో ధ్వని తీవ్రతలను నియంత్రించే వృక్షజాతులను పెంపొందించాలి.
4. పరిశ్రమలను మానవ ఆవాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలి.
5. వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయిస్తూ సైలెన్సర్ల ను ఉపయోగించాలి. దీని అమలుకు చట్టపరమైన పర్యవేక్షణ నిరంతరము ఉండాలి.
6. యంత్రాల డిజైనింగ్లో మార్పుచేయడం, యంత్రాలకు Sound Proof Cabs ఏర్పాటు చేయాలి.
7. ప్రజోపకరమైన వాహనాలను మినహాయించి మిగతా వాహనాలను నగరాలకు దూరంగా మళ్ళించాలి
8. ప్రార్థనా మందిరాలు, రాజకీయ సమావేశాలలో లౌడ్

మానవ జనాభా పెరుగుతున్న కొలది, జనాభా అవసరాలను తీర్చే క్రమంలో మానవుడు చేపట్టే అభివృద్ధి ప్రక్రియల కారణంగా వివిధ రకాల మూలల నుండి విడుదల అయ్యే కాలుష్యకాలు వాతావరణంలో చేరి మానవునిపై మరియు ఇతర జీవరాసులపై అనేక రకాల దుష్ప్రభావాలను కలుగజేస్తున్నాయి.

వాయు కాలుష్యం పట్టణాలు, నగరాల్లోనే ఎక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, విద్య-వైద్య సదుపాయాలు కొరవడటం వంటి కారణాలతో పట్టణాలు, నగరాలకు వలసలు పెరిగాయి. గత ఒకటి, రెండు దశాబ్దాలుగా మన పట్టణ జనాభా అపరిమితంగా పెరుగుతోంది. తాజా అధ్యయనం ప్రకారం, వాయు కాలుష్యం వల్ల దేశంలో 66 కోట్ల మంది ఆయుష్షు సగటున 3.2 సంవత్సరాలు తగ్గుతోంది. అందులో అత్యధికులు నగర, పట్టణ ప్రాం తాల్లో ఉండేవారే! వాయు కాలుష్యం వల్ల ఆయుర్దాయం తగ్గడమే కాదు, పనిలో సామర్థ్యం, ఉత్పాదకత తగ్గిపోతున్నాయి. అనారోగ్యం, వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. విశ్వ ప్రమాణాల ప్రకారం ఢిల్లీ మహానగరమే అత్యం త కాలుష్య నగరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. దేశ రాజధాని పరిస్థితే ఇలా ఉంటే, ఇక ఇతర నగరాలు, పట్టణాల్లో పరిస్థితి ఏమిటన్నది పెద్ద ప్రశ్న. పారిశ్రామిక వ్యర్థాలతో, వాహనాలు వెలువరించే విష వాయువులతో, పచ్చదనాన్ని మింగేస్తూ విస్తరిస్తున్న కాంక్రీట్ నిర్మాణాలతో, ప్లాస్టిక్ తదితర చెత్త కాల్చివేతలతో పట్టణ ప్రాంతాలు కాలుష్య కాసారాలవుతున్నాయి. సగటు మనిషి జీవనం అత్యంత దుర్భరంగా తయారవుతోంది.

సి. హెచ్ రేణుక

వ్యవసాయ రంగంపై బడ్జెట్ ప్రభావం

ప్రభుత్వం యొక్క సంవత్సర ఆదాయ పట్టికనే శాఖ బడ్జెట్, ప్రతి ప్రజాసామ్య దేశంలో కార్యనిర్వాహణ కాని బడ్జెట్‌ను రూపొందించి శాసన సభ (పార్లమెంట్) అమోదంతో బడ్జెట్‌ను అమలు పరుస్తుంది. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలకు వేరు వేరు బడ్జెట్‌లు ఉన్నవి. మన దేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మొదటి తేదిన ప్రారంభమై మార్చి 31వ తేదిన ముగుస్తుంది. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ. ప్రభుత్వం బడ్జెట్‌లో కొన్ని మార్పులు చేసింది. సాంప్రదాయ బద్దంగా మన దేశంలో బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి రోజున ప్రవేశ పెట్టేవారు ఆర్థిక మంత్రి ఇందుకు భిన్నంగా ఎన్.డి.ఏ. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి మోదటి రోజున ప్రవేశ పెడుతుంది. ప్రభుత్వ వ్యవహారాలు అన్నింటికి ఒకే బడ్జెట్ ఉండాలనే నియమం ఉంది. ఇందుకు భిన్నంగా మన దేశంలో కేంద్ర ప్రభుత్వం రెండు బడ్జెట్‌లను ప్రవేశ పెట్టెది. మొదట రైల్వే మంత్రి రైల్వే బడ్జెట్‌ను ప్రవేశ పెట్టెవారు. తరువాత ఆర్థిక మంత్రి సాదారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టెవారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ. ప్రభుత్వం రైల్వే బడ్జెట్‌ను కేంద్ర బడ్జెట్‌లో విలీనం చేసింది.

ఈ సంవత్సరం మే నెలలో లోక్‌సభకు ఎన్నికలు జరగవలసి ఉంది. సంప్రదాయ సిద్దంగా సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టదు. జోట్ ఆన్ ఎకౌంట్ మాత్రమే ప్రవేశపెడుతుంది. ఈ రకంగా చేయడం వలన ఎన్నికల తరువాత ఏర్పడే ప్రభుత్వానికి వారి విధి విధానాలకు అనుగుణంగా బడ్జెట్‌ను రూపొందించు కొవడానికి వీలుకలుగుతుంది. ఎన్.డి.ఏ. ప్రభుత్వం తరపున 7వ వార్షిక బడ్జెట్‌ను తాత్కలికంగా ఆర్థికశాఖ నిర్వహిస్తున్న పీయూస్ గొయిల్ 1.2.2019 నాడు లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. ఇది జోట్ ఆన్ ఎకౌంట్ కాకుండా తాత్కలిక బడ్జెట్ ఈ సంవత్సరం ఎన్నికల సంవత్సరం కావడంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యేకంగా రైతులను, మధ్య తరగతి ప్రజలను, అసంఘటిత కార్మికులను సంతృప్తి పరచడం కోసం బడ్జెట్‌లో అనేక చర్యలను ప్రతిపాదించారు.

కిసాన్ సమ్మాన్ నిధి పథకం :–

వ్యవసాయ రంగానికి భారత ఆర్థిక వ్యవస్థలో నేటికి ప్రముఖ స్థానం ఉంది. ఇటీవలి కాలంలో రైతులు అనేక కష్ట నష్టాలకు గురి అవుతున్నారు. వ్యవసాయ వ్యయం భారీగా పెరిగింది. పెట్టుబడికి తగిన రాబటి రాకపోవడం వలన, అతివృష్టి, అనావృష్టి వల్ల, సకాలంలో ఎరువులు, క్రిమి సంహారక మందులు లభించక సరియైన సమయంలో అవసరమైన ఋణం లభించక రైతులు అనేక కష్టనష్టాలకు గురి అవుతున్నారు. కొన్ని సందర్భాలలో అప్పుల భాదలు పడలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఏడాదిన్నర వ్యవధిలో దేశ వ్యాప్తంగా రైతులు

18 సార్లు రోడ్డున పడి ఆందోళనలకు దిగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, పంబాజ్, రాష్ట్రాలకు చెందిన 184 రైతు సంఘాలు దేశ వ్యాప్త నిరసనలకు దిగడంతో రైతన్న ఆగ్రహజ్వాలలు డిల్లీ పీఠాన్ని తాకాయి.

2019-20 తాత్కలిక బడ్జెట్‌లో రైతుల సంక్షేమం కోసం కొత్త పథకం ప్రతిపాదించారు. విత్తనాలు, ఎరువులు, పనిముట్లు, వంటి పెట్టుబడి వ్యయాలు సమకుర్చు కునేందుకు పెద్ద రైతులకు ఆధాయ మద్దత్తు కల్పించాల్సిన అవసరం నెలకొన్న పరిస్థితుల్లో "ప్రధాన మంత్రి కిసాన్ నిధి" వంటి ప్రత్యేక పథకాన్ని రూపొందించారు. రైతులు అప్పుల బారిన పడకుండా పరిష్కరించడం, ఋణదాతల వలలో చిక్కుకోకుండా చూడటం ఈ పథకం ఉద్దేశ్యం. చిన్న మధ్యతరహ రైతులకు ఆర్థిక సహాయం అందజేయడమే " ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి" పథకం ఆశయం. ఈ పథకం ప్రకారం చిన్న సన్నకారు రైతులకు లాభం చేకూరుతుంది. 5 ఎకరాలు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఈ పథకం వర్తింస్తుంది. ఈ పథకం ప్రకారం 5 ఎకరాలలోపు వ్యవసాయ భూమి కలిగి ఉన్న చిన్న సన్నకారు రైతులకు ప్రతి సంవత్సరం రూ.6000.00 ల ఆర్థిక నగదును మూడు దపాలుగా చెల్లించడం జరుగుతుంది. అ నగదును నేరుగా కేంద్ర ప్రభుత్వం రైతులకు బదిలీ చేస్తుంది. 2018 డిసెంబర్ నుంచి ఇది అమలులోకి వస్తుంది. కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని అమలు చేయడం వలన కేంద్ర ప్రభుత్వంపై సంవత్సరానికి 75 వేల కోట్లమేర భారం పడుతుంది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి 20 వేల కోట్లు 2019-20 ఆర్థిక సంవత్సరానికి 75 వేల కోట్ల రూపాయలను బడ్జెట్‌లో ప్రతిపాధించారు.

తెలంగాణలో 47.08 లక్షల మంది రైతులకు లాభం :-

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిన "ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి" పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో 47.08 లక్షల మంది సన్న చిన్నకారు రైతులు రూ.2.824 కోట్ల పెటుబడి సాయం పొందనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పెట్టుబడి పథకం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది. వ్యవసాయాన్ని గణాంకాల ప్రకారం తెలంగాణ మొత్తం రైతుల సంఖ్య 57.24 లక్షలు కాగా అందులో ఐదు ఎకరాల లోపు భూమి కలిగియున్న సన్నకారు రైతుల సంఖ్య 47.08 లక్షలు అంటే సమారు 90 శాతం మంది సన్న చిన్నకారు రైతులలో అత్యధికంగా ఎకరంలోపు భూమి వున్నవారు 14.86 లక్షల మంది తెలంగాణ రాష్ట్రంలో 1.40 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి వుండగా సన్న చిన్నకారు రైతుల ఈధీనంలో 95.59 లక్షలు అంటే 68.5 శాతం వుంది.

తొలి సారిగా తెలంగాణలో :-

కష్టలలో ఉన్న రైతులకు ఆర్థిక సహాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో టి.ఆర్.ఎస్ ప్రభుత్వం తొలి సారిగా రైతులకు

ఆర్థికంగా సహాయం చేయడం కోసం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా బాలపల్లి, ఇందిరానగర్ గ్రామంలో 2018 మే 10న ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా ఎకరానికి 4 వేలు రూపాయల చొప్పున ఖరీఫ్, రభీ సీజనులలో 8 వేల రూపాయల ను పెట్టుబడి సాయం క్రింద చెక్కుల రూపంలో రైతులకు పంపిణీ చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయంలో ఎన్నికల సంఘం నిబంధనలమేరకు ఈ పెట్టుబడి సాయాన్ని నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమచేసింది. తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు పథకం అమలు కోసం సుమారు 58 లక్షల మంది రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతు ఈ పథకం క్రింద లబ్దిపొందడానికి అర్హుడు.

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించిన " ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి" పథకానికి తేడా ఉంది. రైతు బంధు పథకం అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు 15 వేల కోట్లు ఖర్చు చేస్తుంది. కేంద్ర రైతులకు ఆర్థిక సాయం క్రింద ఇచ్చేది దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు కలిపి 75 వేల కోట్లు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న రైతుబంధు పథకం వైపు ఇతర రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయి.

ఇప్పటికి ఇదే తరహాలో ఒడిస్సా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు కొన్ని మార్పులతో ప్రవేశ పెట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యాలు ఏవైనప్పటికీ తెలంగాణ రైతులకు మాత్రం రెండు కోణాల్లో లబ్దిచేకూరనుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం తాత్కలిక బడ్జెట్‌లో ప్రకటించిన "ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి" తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న రైతుబంధు పథకాల ద్వారా కుటుంబాన్ని యునీట్‌గా తీసుకొంటే 5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగివున్న ప్రతి రైతుకు ప్రతి యేట రూ. 16 వేల చొప్పున నగదు లభిస్తుంది. మన దేశంలో మొత్తం 26 కోట్ల 30 లక్షల మంది రైతులు ఉన్నారు. 2016-17 నాబార్డ్ ఆర్థిక సర్వే ప్రకారం ఒక్కో రైతు కుటుంబంపై రూ.1.04 లక్షల అప్పు భారం ఉంది. దేశం మొత్తం మీద సగం కంటే ఎక్కువ మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయినట్లునేషనల్ శాంపిల్ సర్వే ప్రకటించింది. అనేక సందర్భాలలో రైతులు పండించిన పంటలకు డిమాండ్ లేక పోవడం వలన అశించిన ధర లభించడం లేదు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఉల్లి పండించే రైతులు ఇటువంటి సమస్యనే ఎదురుకొంటున్నారు. అవసరమైన గోధుమాలకు,శీతల గిడ్డంగులు లేకపోవడంతో పంట ఉత్పత్తులు ఎక్కువ కాలం నిల్వ చేసుకునే అవకాశం లేదు. ఇష్టం ఉన్నా లేకున్న పంట పాడవుతుందన్న భయంతో తక్కువ ధరలకు పంటను విక్రయిస్తున్నారు. అంతర్జాతీయంగా రూపాయి విలువ పతనం అవ్వడంతో ఎరువుల ధరలు పెరిగాయి. పెట్టుబడి సాయం అధికమయింది. ప్రత్యామ్యయా మార్గాలుంటే అనేక మంది రైతులు వ్యవసాయాన్ని వదులుకోవాలనుకుంటున్నారు. ఈ తరుణంలో "ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి" రైతుబంధు వంటి పథకాలు రైతులకు ఎంతోకొంత మేలుచేకురుస్తా యనడంలో సందేహం లేదు.

అన్నదాతలకు పెట్టుబడి సమకూర్చడంలో ఎదురు కుంటున్న సమస్యలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. అనతి కాలంలోనే ఈ పథకం దేశానికే ఆదర్శంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం స్ఫూర్తితో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ని ప్రతిపాధించింది. రైతు బంధుపథకం నేడు దేశంలోనే చరిత్ర సృష్టించింది. ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న రైతులకు పెట్టుబడి కోసం ధన సహాయం ప్రభుత్వం తరపున లభించడం స్వాగతించదగ్గా చర్య.

డా॥ పి.మోహన్ రావు
అసోసియేట్ ప్రొఫెసర్
రైల్వే డిగ్రీ కళాశాల, సికింద్రాబాద్

తెలంగాణలో సుందర జలపాతాలు

మనిషి ఒత్తిడి నుండి బయటపడాలనుకుంటే మనస్సు ప్రశాంతతను కోరుకుంటే, బాధపెట్టే సంఘటనలు ఎదురు అయినప్పుడు జీవితం రొటీన్‌గా అనిపించినప్పుడు లేక బోర్ కొట్టినప్పుడు వంటి సందర్భాలలో మనస్సు తేలిక పరచుకోవడానికి చాలా మంది ఏం చేయాలి, ఏం చేస్తే బాగుంటుంది. అనే ఆలోచనలోకి వస్తుంటారు. ఇందులో స్త్రీ, పురుష భేదం అనేది లేదు. కొందరు షికారుకో సినిమా చూసేందుకో వెళ్లాలనుకుంటారు. కానీ ప్రకృతి కాంతి ఒళ్ళో సేదతీరితే ఆహ్లాదమే వేరుగా ఉంటుంది. పచ్చని ప్రకృతిని చూస్తున్నప్పుడు మనస్సు పులకరిస్తుంది. బాధలు ఇబ్బందులు అన్నీ విస్మరించి సరికొత్త జగత్తులోనికి వెళ్ళినట్లు అనిపిస్తుంది. ఆ అందమైన ప్రకృతి ప్రసాదించిన ప్రశాంతత వల్ల తిరిగి వచ్చి మనుషులు చాలా హుషారుగా తమ తమ వృత్తులలో నిమగ్నమౌతుంటారు. అదొక ఆటవిడుపే....! అయిన మానసిన ఉత్తేజం కలుగుతుంది. ఈ విధమైన మనోహ్లాదకరమైన అందాలు ఎక్కడ వున్నాయి. అని అనుకుంటున్నారా...! అయితే మనం అటువంటి సందర్భాలలో టూరిజం కేంద్రాలుగా విలసిల్లుతుండే అందమైన గల గల పారే జలపాతాలను దర్శించగలిగితే మంచిది.

1. ఎత్తైన కుంటాల జలపాతం :-

ఇది ఆదిలాబాద్ జిల్లాలో గల బోథ్ నియోజకవర్గ పరిధిలో ఎన్‌హెచ్-7పై నిర్మల్ నుండి ఆదిలాబాద్ వెళ్ళే మార్గంలో నేరడికొండ మండలానికి 12 కి.మీ. దూరంలో వుంది. అభయారణ్యంలో గల కుంటాల జలపాతం తెలంగాణ రాష్ట్రంలోనే ఎత్తైనదిగా పేరుగాంచినది. కుంటాల పేరు గల వెనకాల చరిత్రను పరిశీలిస్తే శకుంతల దుష్యంతులు ఈ ప్రాంతంలో సంచరించారని అందుమూలంగా దానికి శకుంతల జలపాతం అని పేరు వచ్చిందని స్థానికులు చెబుతుంటారు. శకుంతలలో ఆది అక్షరం 'శ' పోయి 'కుంతాల' అయ్యి అది రాను రాను కుంటాలగా శబ్ద విపరిమాణం చెందినట్లు స్థానికుల కథనం. ఇక్కడ ఈ జలపాతంకు చేరాలంటే మెట్లు దిగి వెళ్ళాల్సి వుంటుంది. దగ్గరికి వెళుతున్నకొద్ది పరుగులు తీస్తున్న నీరు స్పష్టంగా కనిపిస్తుంటాయి.

అదృశ్యం, అద్భుతంగా అనిపిస్తుంది. సహ్యాద్రి పర్వత శ్రేణులలో 45 అడుగుల ఎత్తు నుంచి క్రిందకు పడుతున్న నీళ్ళు వినసొంపైన శబ్దం చేస్తుంటాయి. జలపాతం క్రిందకు చేరుకొని జల కలాటాలతో కిల కిల పాటలతో కొంచెం సేపు ఎంజాయ్ చేయవచ్చును. పర్యాటకులు పర్షాలు ఎక్కువగా కురిసిన అనంతరం రెండు జలపాతాలుగా నీళ్ళు కిందకి పడతాయి. కుంతాల జలపాతం ప్రక్కనే ఏడు అడుగుల గుహ వుంటుంది. అందులోకి ఒకే ఒక్క మనిషి మాత్రమే వెళ్ళగలుగుతాడు.

అక్కడికి ఎలా వెళ్ళాలి అంటే నిర్మల్ నుండి 30 కి.మీ. ఆదిలాబాద్‌కు వెళ్ళితే నేరడికొండ మండలం కేంద్రంగా

వుంటుంది. ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో దిగి ఇక్కడికి చేరుకోవచ్చును. ఇరువైపుల నుంచి వచ్చే వారికి టిఎస్ఆర్‌టిసి బస్సులు అందుబాటులో వుంటాయి. మండల కేంద్రం నుంచైతే జలపాతం దగ్గరకు 11 కి.మీ. దూరం మాత్రమే వుంటుంది. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో సందర్శించవచ్చును.

2. గాయత్రి జలపాతం :-(మొక్కుడు గుండం)

ఇది కూడా ఆదిలాబాద్ జిల్లాకు చెందినదే.. తర్ణంఖుర్ద్ గ్రామానికి కేవలం ఐదు కిలో మీటర్ల దూరంలో పైన చెప్పుకున్నట్లు కుంటాల జలపాతానికి 19 కిలో మీటర్లు దూరంలో నిర్మల్ పట్టణానికి 38 కి.మీ. దూరంలో ఆదిలాబాద్‌కి అయితే 59 కి.మీ.దూరంలో భాగ్యనగరం హైదరాబాద్‌కి 270 కి.మీ. దూరంలో అందమైన ప్రకృతి సోయగాల నడుమ ఈ గాయత్రి జలపాతం దర్శన మిస్తుంది. చాలా తక్కువ మందికి అవగాహనలో గల గాయత్రి వాటర్‌ఫాల్ గోదావరి నదికి ఉపనదియైన కడెం నది మీద ఏర్పడింది. 100 నుంచి 200 ఎడుగుల ఎత్తు నుండి క్రిందకు దుమికే నీటి జలధార అందం ఏ విధంగా వుంటుందో అక్కడికి వెళితే చూడవచ్చు అలాగే అంతెత్తు నుంచి ఎగిసిపడే నీళ్ళ శబ్దాన్ని వినవచ్చును.

ఎలా వెళ్ళాలి ఆదిలాబాద్ నుండి కుంటాలకు ఏ విధంగా వెళ్ళుతామో ఆ మార్గం గుండా కొంచెం ముందుకు వెళ్ళితే దేవల్ నాయక్ తండా వస్తుంది. అక్కడనుంచి అడవులు గుట్టలు, లోయలు దాటుకుంటూ 3 కిలో మాటర్లు ట్రెక్కింగ్ చేస్తే కాశ్మీర్ లోయను తలపించే మొక్కుడుగుండం (గాడిద గుండం) కనిపిస్తుంది

3. వంపుల జలపాతం(పోచ్చెర్ల) :-

ఇది కూడా ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణానికి 40 కి.మీ. దూరంలో ఆదిలాబాద్‌కి 50 కి.మీ. దూరంలో హైదరాబాద్‌కి 257 కి.మీ. దూరంలో కుంటాల జలపాతానికి 22 కి.మీ. దూరంలో బోథ్ మండలానికి కేవలం 6 కి.మీ. దూరంలో ఈ పొచ్చెర్ల జలపాతం వుంది. ఈ వాటర్ ఫాల్స్‌కి ఎక్కువ ప్రచారం లేదు. గానీ అద్భుతమైన సౌందర్య ప్రాంతం స్వంత చిన్న చిన్న కొండరాళ్ళ నుంచి ఎగిసిపడే జలాలు వయ్యారంగా వంపులు తిరుగుతూ 40 అడుగుల ఎత్తు నుండి క్రిందకు పడుతూ వున్న జలధారను గమనిస్తూ వుంటే భలే గమ్మత్తుగా వుంటుంది. దీనిని చూసేందుకు పర్యాటకులు తరచుగా వస్తూ వుంటారు. చూడముచ్చటగా వుండే 'పొచ్చెర్ల' జలపాతం ప్రక్కనే పార్కు వున్నది. కొండ కొనల మీద నుంచి క్రిందకు ఉధృతంగా ఉరుకుతున్న నీటిని చూస్తుంటే చాలా వేడుకగా వుంటుంది. ఈ వంపు సొంపుల జలపాతాన్ని తడిసి పోకుండా వుండటం అసాధ్యమనిపిస్తుంది.

ఎలా వెళ్ళాలి? రోడ్డు మార్గం ద్వారా ఇక్కడికి చేరుకోవడం చాలా తేలిక. ఎన్.హెచ్-7 నండి దిగి బోథ్ వెళ్ళే మార్గంలో ఒక కి.మీ. దూరంలో ఇది వున్నది. బోథ్ క్రాస్ రోడ్డు నుంచి బస్సులు, జీపులు ఆలోటు నిత్యం నడుస్తునే వుంటాయి. వానాకాలంలో కూడా వర్షాలు పడ్డ తరువాత నీటిని సందర్శించే వీలున్నది. జూలై-డిసెంబర్ నెలల మధ్య దీనిని సందర్శించేందుకు అనువైన కాలం వొంపుసొంపులతో వయ్యారాలు ఒలక బోస్తూ పందుతుంది. కావున దీనిని (ఒంపు)

వంపుల జలపాతంగా పోలుస్తూ అదే పేరుతో పిలుస్తారు.

4. అతి ఎత్తైన జలపాతం మల్లెల తీర్థం :-

ఇది శ్రీశైలానికి 58 కి.మీ. దూరంలో, హైదరాబాద్‌కి 170 కి.మీ దూరంలో నల్లమల దట్టమైన అడవుల మధ్య 500 అడుగుల ఎత్తు నుండి దూకే జలపాతం "మల్లెల తీర్థం" మహబూబ్‌నగర్ (పాలమూరు) జిల్లాల్లో వుండే నల్లమల అడవులలో గలదీ ఈ జలపాతం. పూర్వం ఇక్కడ మహామునులు తపస్సు చేస్తూ వుండేవారట. లోయల మధ్య వుంటే జలపాతం దూరం నుండి కళ్ళు తిప్పుకోలేనంత అందంగా దర్శనమిస్తుంది. ఈ జలపాతం నుండి ప్రవహించే నీటితో రెండు జలాశయాలు రూపుదిద్దుకున్నయి. 300 అడుగుల లోతు వరకు ప్రవహిస్తూ వెళ్ళే వందల అడుగుల లోపలికి దిగాలి. అటు పిమ్మట 300 అడుగుల మెట్లు దిగినట్లయితే మల్లెల తీర్థం పూర్తి స్థాయిలో అగుపిస్తుంది. ఈ నీరు ఎంతో పవిత్రమైనదని, స్నానాలు చేసినట్లైతే మనిషి చేసిన పాపాలు ప్రక్షాలన అవుతాయని భావించడంతో భక్తులు, పర్యాటకులు ప్రతి యేట వేల సంఖ్యలో ఇక్కడకు విచ్చేసి స్నానాలు చేస్తుంటారు. అయితే నీటిలోకి వెళ్ళాలంటే 250 మెట్లు దిగి చాలా జాగ్రత్తగా ఒకరి చేయి ఒక్కరు పట్టుకుని దిగాల్సి వుంటుంది.

ఎలా వెళ్ళాలి? హైదరాబాద్ నుంచి శ్రీశైల క్షేత్రానికి వెళ్ళేదారిలో ప్రధాన రహదారికి మన్ననూర్ మీదుగా వటువర్లపల్లి నుంచి 12 కి.మీ దూరం ప్రయాణిస్తే ఈ "మల్లెల తీర్థం" చేరుకోవచ్చును. హైదరాబాద్ నుంచి 185 కి.మీ. మహబూబ్‌నగర్ నుంచి అయితే 153 కి.మీ. కర్నూల్ జిల్లా శ్రీశైలం నుంచి అయితే 58 కి.మీ. దూరం, అచ్చంపేట నుంచి అయితే 50 కి.మీ. దూరంతో మల్లెల తీర్థ జలపాతం వున్నది. దీనిని అక్టోబర్-మార్చి మాసాల మధ్యకాలంలో సందర్శించే వెసలుబాటు వున్నది. జలపాతానికి వుండాల్సిన అన్ని హంగులు మల్లెల తీర్థం జలపాతానికి సమృద్ధిగా ఉన్నాయి.

5. భీముని పాదం :-

మహబూబాబాద్ జిల్లా గూడురు మండలం లోని సీతానాగారం గ్రామం శివార్లలో గల "కొమ్మల వంచ" అటవీ ప్రాంతంలో భీముని పాదం జలపాతాలు ఉన్నాయి. ఇవి గూడురు బస్టాండ్ నుంచి 10 కి.మీ. దూరంలో, వరంగల్ నుంచి 51 కి,మీ. దూరంలో, ఖమ్మం బస్టాండ్ నుండి 88 కి.మీ. దూరంలో ఉన్నాయి. భాగ్యనగరానికి 200 కి.మీ దూరంలో ఉన్నాయి. ఈ జలపాతం దర్శించేందుకు మనిషి రెండు కళ్ళు సరిపోవంటారు. సందర్శకులు, పర్యాటకులను విశేషంగా అలరిస్తున్న ఈ జలపాతం 60 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ ఆకట్టుకుంటాయి. ఈ జలపాతం యొక్క మరో విశేషం ఏమిటంటే ఎండాకాలంలో నీరు వుండటం. ఇది ఒక వింతైన అనుభూతినిస్తుంది. ఇక వర్షాకాలంలో దీని అందాలను వర్ణించడం సాధ్యం కాదు.

ఎలా వెళ్ళాలి? అనగా వరంగల్ నుండి60 కి.మీ. ప్రయాణిస్తే భీముని పాదం చేరుకోవచ్చు. గూడురు మండల కేంద్రం నుండి 9 కి.మీ. దూరం వుంటుంది. వరంగల్ నుంచి బస్సులో వెళ్ళేవారు వయా నర్సంపేట్ మీదుగా గూడురు మండలానికి భూపతిపేటకు చేరుకోవాలి. అక్కడ నుండి 6కి.మీ దూరంలో గల జలపాతానికి ప్రైవేటు వాహనాల్లో గాని, సొంత వెహికిల్స్‌లో గాని వెళ్ళవచ్చు.

6. గుండాల జలపాతం(మినీ నయాగార):-

ఇది మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం నుంచి 4 కిలో మీటర్ల దూరంలో కృష్ణ నది మధ్యలో వున్నది. దీనిని లిటిల్ నయాగారంగా కూడా పిలుస్తారు. నేరడికొండ నుంచి జాతీయ రహదారి మీదుగా నిర్మల్ వైపు 10 కి.మీ. ప్రయాణిస్తే ఈ జలపాతానికి చేరుకుంటారు. ఇది సొగసులతో సోయగాలతో కనువిందు చేస్తుంటుంది.

ఎలా వెళ్ళాలి? బస్సులో వెళ్ళాలనుకునేవారు జిల్లా కేంద్రానికి 60 కి.మీ దూరంలో గల ఆత్యకూరు చేరుకొని అక్కడ నుంచి గుండాల జలపాతానికి చేరుకోవచ్చును. రైళ్ళలో వెళ్ళాలనుకునేవారు శ్రీరాంనగర్, వనపర్తి రైల్వేస్టేషన్‌లో దిగాలి. అక్కడ నుంచి బస్సులో ఆత్యకూరు చేరుకొని అక్కడ నుంచి ఆటోలో, ద్విచక్ర వాహనాల్లో గాని జలపాతం వద్దకు చేరుకోవచ్చు.

7. తెలంగాణ నయాగారా " బోగత్ జలపాతం" :-

నేడు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఇదే పెద్ద వాటర్ ఫాల్‌గా పరిగణలోకి వచ్చిందనే చెప్పుకోవచ్చును. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా అవతరించిన లోగడ ఖమ్మం జిల్లాకు చెందినది ఈ జలపాతం. ఇది నేడు వాజేడు (లోగడ వెంకటాపురం తాలూకా) మండలంలో వాజేడు మండల కేంద్రానికి అతి చేరువలో అనగా 5 కి.మీ దురంలో వున్నది. ఈ జలపాతం దగ్గరకు చేరుకోవాలంటే ఎత్తైన పచ్చని చెట్లు, కొండల మధ్యన గల అటవీ దారి నుంచి పోవలసి వుంటుంది. ఇక్కడ అడవిలో నేత్రానందమైన సెలయేళ్ళు కనువిందు చేస్తుంటాయి. గుట్టల మధ్య నుండి ఆకాశమంతా ఎత్తునుండి4 జలధారాలు జారి పడుతుంటాయి. ఇక టూరిస్టులకు సందడే

సందడి దీనిని కొందరు చీకుల పల్లిఫాల్స్ అని కూడా అంటారు. 30 అడుగుల ఎత్తు నుంచి ఈ జలపాతం నేత్రానందాన్ని చేస్తుంటుంది.

ఎలి వెళ్ళాలి? ఖమ్మం పట్టణం నుంచి వెళ్ళేవారు వయా భద్రాచలం క్షేత్రం మీదుగా వాజేడు వెళ్ళాల్సి వుటుంది. అక్కడ నుంచి ప్రవేటు వాహనాలలో 5 కి.మీ. ప్రయాణం చేసినట్లయితే చీకులపల్లి కాజ్‌వే వస్తుంది. మరో 3 కి.మీ. ముందుకు వెళ్ళగానే బోగత జలపాతం దర్శనమిస్తుంది. హైదరాబాద్ నగరం నుంచి వెళ్ళాలనుకునేవారు వరంగల్ జిల్లా ఏటూరు నాగారం గోదావరి బ్రిడ్జ్ మీదుగా వాహనాలపై ప్రయాణించి ఈ జలపాతానికి చేరుకోవచ్చును.

8. రాయికల్ జలపాతం :-

తెలంగాణ నయాగారా వాటర్ ఫాల్స్‌గా పిలవబడే బోగత జలపాతానికి ఏ మాత్రం తీసిపోని విధంగా రాయికల్ జలపాతం వుంటుంది. వరంగల్ జిల్లా కేంద్రానికి 43 కి.మీ. దూరంలో వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లా సరాహద్దుల్లో ఇది సైదాపురం అటవీ ప్రాతంలో ఈ జలపాతం వున్నది. ప్రచారానికి దూరంగా కేవలం స్థానికులే సేదతీరే ప్రాతంగా మిగిపోయిన ఈ జలపాతం ఇప్పుడిప్పుడే పర్యాటకుల్ని ఆకర్షంచి ఆకట్టుకుంటున్నదిగా చెప్పుకోవచ్చును.

ఎలా వెళ్ళాలి? హుస్నాబాద్ సిదిపేట రోడ్డులో ములకనూరు వద్ద కుడికి వెళ్ళాలి. మాజీ ప్రధాని కీ॥శే॥ పి.వి.నరసింహ రావు స్వగ్రామం అయిన వంగర మీదుగా రాయికల్ గ్రామానికి ముందుగా చేరుకోవాలి. ఆ గ్రామం నుంచి దక్షణ దిశలో ప్రయాణం సాగించినట్లైయితే 3 కి.మీ. దూరంలో గ్రామం చేరువు వస్తుంది. అక్కడే వాహనాలను నిలిపి సుమారు 1.5 కి.మీ. దూరం ట్రెకింగ్ చస్తూ ఈ జలసిరులను చూసేందుకు చేరుకోవచ్చును.

ఇంకా తెలంగాణ రాష్ట్రంలో వీటితో పాటు ఇంకా ఆదిలాబాద్ జిల్లాలోనే కనైక జలపాతం (9) గోదావరిఖనిలో రాముని గుండం... పెద్దపల్లి జిల్లా లోని పెద్దపల్లి మండలంలో గల గట్టు సింగారం గ్రామం శివారులో గల సబిత జలపాతం (10) ఇంకా ఆదిలాబాద్ జిల్లాలో లింగాపూర్ గ్రామానికి 2 కి.మీ దూరంలో నున్న సప్తగుండాల(మిట్టే) జలపాతం, (11) ఖమ్మం జిల్లా మణుగూరుకు కిలో మీటర్ దూరంలో గల రథంగుట్ట జలపాతం, (12) ఇంకా ఇంకా అనేకమైన చిన్న జలపాతాలే లేకపోలేదు.

ఏడాదికి ఒక్క పర్యాయమైన పట్టణాల నుండి దూరంగా మానసిక ప్రశాంతత కోసం వెళ్తు వుంటే మంచిది. ఈనాటి కాంక్రిట్ జంగిల్స్ లోంచి అసలు సిసలైన ఆకుపచ్చని ప్రకృతిలో మమేకమైపోవాలి. ప్రశాంతమైన ప్రకృతి కాంత ఒడిలో హాయిగా సేదతీరడము మేలు. అందుకుగాను ఇంతకు మించిన చక్కని ప్రదేశాలు ఇంకెక్కడ వుంటాయి. గనుక మనోఆహ్లాదాన్ని వెతుకుతూ ఈ మాన్‌సూన్ వేళల్లో దూర ప్రాంతాలకు వెళ్ళే పనిలే! మనకు సమీపంలో గల జలపాతాల జలసిరిని దాని తాలూకు సొగసుల్ని సోయగాన్ని రెండు రోజుల పాటు పోయి హాయిగా సందర్శించేందుకు వెళ్ళినట్లైయితే సరిపోతుంది.

డా॥ ఎం. సూర్యనారాయణ రాజు

అజోల్లా పెంపకం మరియు వ్యవసాయంలో ప్రాముఖ్యత

అజోల్లా నీటిలో తేలియాడుతూ పెరిగే ఫెర్న్ జాతికి చెందిన మొక్క, అజోల్లాలో ఆకులలో చిన్న చిన్న సంచులలో అనాబీన అనబడే నీలి ఆకుపచ్చ నాచు బాక్టీరియా నివసిస్తుంది. ఈ నీలి ఆకుపచ్చ బాక్టీరియా వాతవరణంలోని నత్రజనిని స్థిరీకరించే అద్భుతమైన శక్తిని కలిగి ఉంటుంది, దీని వలన అజోల్లా అదిక మాంసక ృతులను కలిగి ఉంటుంది. మన ప్రాంతంలో పెరిగే అజోల్లాను శాస్త్రీయంగా "అజోల్లా పిన్నేట" అని సంబోదిస్తారు. నత్రజనిని స్థిరీకరించే శక్తి ఉండటంవలన వరిలో జీవన ఎరువుగా, పశువులకు, కోళ్ళకు, మరియు చేపలకుదాణాగా, దోమలను అరికట్టే మొక్కగా, మరియు బయోస్కావెంజెర్ గా బహుళ ప్రోయజనాలను కలిగి ఉంది. అందువలన ఈ అజోల్లాను రైతు స్థాయిలో అబివృద్ధి చేసుకుని వాడుకుంటే ఫెర్టిలైజర్ల మీద చేసే కర్చు మరియు దాణా పైన చేసే కర్చు తగ్గి ఆదాయపరంగా అదిక లాబాలను ఆర్జించవచ్చు.

అజోల్లాలో ఉండే పోషకాలు

మాంసక ృతులు	: 25-30 %
అమినొఆమ్లాలు	: 10.00 %
నత్రజని	: 5. 0 %
కాల్షియం	: 0.1 %-- 1.0 %
భాస్వరం	: 0.5 %
ఇనుము	: 0.26 %
పొటాషియం	: 2.0 %-- 4.5 %
చెక్కర	: 3.4 %-- 3.5 %
పిండిపదార్థం	: 6.5 %

అజోల్లా పెంపకం మరియు తయారి విదానం

- అజోల్లాపెంచడానికి నీరు నిలువ ఉండని మరియు సూర్యరశ్మి (50 % మాత్రమే) తక్కువగా ఉండే ప్రాంతం అనువుగా ఉంటుంది ఉదాహరణకి చెట్టుకింద నీడ ఉండే ప్రాంతం అనువుగా ఉంటుంది
- ఇలా ఎంపిక చేసుకున్న స్థలాన్ని బాగా శుభ్రం చేసుకోవాలి, ముందుగా కలుపు ఉన్నట్లయితే కలుపు నివారణ చర్యలు పాటించాలి, ఆ తరువాత నేలను బాగా చదును చేసుకోవాలి
- 2.5 మీ పొడవు x 1. 5 మీ వెడల్పు x 20 సెంటీ మీటర్ల లోతుగల గుంటలను త్రవ్వుకొని గాని లేదా ఇటుకలు పేర్చుకుని ఒక తొట్టేలాగా తయారు చేసుకోవాలి లేదా సులువుగా సిమెంట్ తొట్టెలను కట్టించుకొని కూడా అందులో అజోల్లాను పెంచుకోవచ్చు
- ఈ గుంటలలో 150 జి. ఎస్. మ్ మందముగల సిల్లలీన్ లేదా కొంచెం మందము ఉన్న ప్లాస్టిక్ షీటును గుంతలలో నాలుగు మూలలు సరిపోయేలా పరచాలి, చివరి అంచుల పైన ఇటుకలు అమర్చాలి, ఇవి గాలి వచ్చినప్పుడు పట్టాలు పైకి లేవకుండా రక్షణ కలిపిస్తాయి
- ఇలా పరిచిన ప్లాస్టిక్ షీట్ పైన 10- 15 కిలోల జల్లెడ పట్టిన మెత్తటి సారవంతమైన మట్టిని సమానంగా పరచాలి
- 2 రోజుల నిలువ ఉంచిన రెండు లేదా మూడు కేజీల పేడను మరియు 40 గ్రాముల సూపర్ ఫాస్ఫేట్ లేదా రాక్ ఫాస్ఫేట్ ను 10 లీటర్ల నీటిలో కలపాలి, ఇలా కలిపినా మిశ్రమాన్ని గుంతలో పోసి బాగా కలియబెట్టాలి
- గుంతలో కనీసం 10 సెంటీమీటర్ల నీటిమట్టం ఉండేలా చూసుకొని అందులో వీటిని బాగా కలియబెట్టాలి
- 0.5 నుండి 1.0 కేజీ స్వచ్చమైన మదర్ కల్చర్ ని అంతటా సమనంగా పడేలా చల్లాలి. ఆ తరువాత మంచి నీటిని అజోల్లా మొక్కలపైన చిలకరించి, అజోల్లా మొక్కలు నీటిపైన తేలియాడేవిదంగా నీటిని పోయాలి
- అజోల్ల మొక్క యొక్క ప్రత్యుత్పత్తి 7 నుండి 10 రోజులు ఉంటుంది కనుక వేసిన 7-10 రోజులలో అజోల్ల గుంత అంతటా వ్యాపించిపోతుంది
- ఇలా పెరిగిన అజోల్లాను ప్లాస్టిక్ జల్లెడలతో తీసుకోవాలి,

మళ్ళీ కొత్త మొక్కలకోసం జల్లెడ పట్టిన అజోల్లలోని కొంత బాగం నీటిలోనే వదిలేయాలి (చిన్న మొక్కలను వదలడం మంచిది)

- ప్రతి 10 రోజులకు ఒకసారి 20 నుండి 30 శాతం నీటిని నింపినట్లయితే అజోల్లా బాగా ఆరోగ్యంగా పెరుగుతుంది
- ప్రతి వారం రోజులకు ఒకసారి 20 గ్రాముల సూపర్ సల్ఫేట్ మరియు 1 కేజీ పేడను తొట్టలో కలిపినట్లయితే అజోల్లా బాగా పెరుగుతుంది
- మెగ్నీషియం, కాపర్, ఇనుము, సల్ఫర్ కలిపినా సూక్ష్మపోషక మిశ్రమాన్ని (మైక్రోనూట్రియెట్స్) 20 గ్రాములు ప్రతి వారం గుంతలో కలిపినట్లయితే అజోల్ల పెరుగుదల బాగుంటుంది
- 30 రోజులకు ఒక సారి 5 కిలోల మట్టిని తీసివేసి కొత్త మట్టిని వేయాలి
- 6 నెలలకు ఒకసారి గుంతను మొత్తం సుబ్రపరచి, కొత్త మట్టిని మరియు పేడతో అజోల్లాను అబివృద్ధి చేసుకోవాలి
- అజోల్లా యొక్క దిగుబడి వర్షాకాలంలో మరియు శీతాకాలంలో అదికంగా ఉంటుంది

అజోల్లా పెంపకంలో జాగ్రత్తలు

- అజోల్లా 20-28 0%జ% ఉష్ణోగ్రతల మద్య త్వరగా అబివృద్ధి చెందుతుంది కనుక ఎల్లప్పుడు కనీస ఉష్ణోగ్రతలు ఉండే విదంగా చూసుకోవాలి
- అజోల్లాను నేరుగా ఎండ పడే చోట కాకుండా నీడ ఉండే ప్రాంతంలో పెంచడం మంచిది
- అజోల్లా పెంచే గుంతలను ఎల్లప్పుడు ఆకులు రాలని ప్రదేశంలో ఏర్పాటుచేసుకోవాలి
- ఆకులు ఎక్కువగా రాలితే అజోల్లా కుల్లిపోయే ప్రమాదం ఉంటుంది
- అజోల్లా పెంచే గుంతలలో ఎల్లప్పుడు ఉదజని సూచిక 5.5 %--% 7.5 ఉండే విదంగా చూసుకోవాలి
- నీటి మట్టం అన్నివేళలా 5-15 సెంటీమీటర్లు ఇలా అన్ని మూలలా ఉండే విదంగా ఎల్లప్పుడు చూసుకోవాలి
- పెరిగిన అజోల్లాను ఎప్పటికప్పుడు తీసి వాడుకోవాలి, ఒకవేళ అజోల్లా యొక్క సాంద్రత ఎక్కువ అయితే వాటికి జబ్బులు సోకే ప్రమాదం ఉంది
- నీటిని, మట్టిని,అవసరం మేరకు మారుస్తూ, ఆవుపేడ కనిజలవణాల లెక్క సరిగ్గా అందిస్తే అజోల్లా ఆరోగ్యంగా పెరుగుతుంది

అజోల్లాలో పురుగు మరియు తెగుల్ల నివారణ

పురుగులు మరియు తెగుల్ల ఉద్రుత్తి అజోల్లలో తక్కువగా ఉంటుంది, బెడ్ లో ఎక్కువ అజోల్లా సాంద్రత ఉన్నట్లయితే పురుగులు తెగుళ్ళు ఎక్కువ వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉ ంటుంది. పురుగుల నివారణకు 5 మీ. లీ వేపనూనెను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. తెగుల్ల నివారణకు సుడోమోనోపోరిసేన్స్ మరియు ట్రైకోడెర్మ విరిడిల మిశ్రమాన్ని 100 గ్రాములు చొప్పున వాడాలి

అజోల్లా వినియోగం

- అజోల్లా పెంచడం వలన సూర్యరశ్మిని నేలను తాకనివ్వాదు తద్వారా కలుపు మొక్కల విత్తనాలు మొలవకుండా దోహద పడుతుంది
- అజోల్లా, వరి మరియు చేపల పెంపకం కలిపి చేయడం వలన పురుగు మందులు మరియు తెగుల్ల మందుల మీద చేసే కర్చు తగ్గించుకోవచ్చు
- అజోల్లా గాలిలోని నత్రజనిని స్థిరీకరించి మొక్కలకు అందేవిదంగా దోహద పడుతుంది తద్వారా మొక్కల ఎదుగుదలకు ఉపయోగపడుతుంది
- అజోల్లను అన్ని రకాల జంతువులకు దాణాగా వినియోగించుకోవచ్చు
- అజోల్ల పెంచడం వల్ల భూమి యొక్క సారం పెరుగుతుంది
- అజోల్ల పంటల యొక్క దిగుబడిని 15-20 శాతం పెంచుతుంది అని శాస్త్రవేత్తలు అంచనా వేయడం జరిగింది
- అజోల్లాను దోమల ఉద్రుత్తిని తగ్గించడానికి వినియోగిస్తారు
- అజోల్లను అన్ని రకాల పూల మరియు పండ్ల తోటలలో కూడా వినియోగించుకోవచ్చు
- వేసిన 7-10 వరోజు నుండి రోజుకు 1 కిలో వరకు అజోల్లా అబివ ృద్ది చెందుతుంది. ఒకవేళ అజోల్లాను మేతగా వినియోగించినట్లయితే ఒక పాడి పశువుకు రోజుకు ఒకటి నుండి రెండు కిలోల అజోల్లాను మేపవచ్చు
- అజోల్లా ఫ్లేక్స్ ను తయారు చేసి కోళ్లకు దాణాగావినియోగించుకోవచ్చు
- అజోల్లాను ఇతర దాణాలతో కలిపి 1:1 నిష్పత్తిలో వాడుకోవాలి
- అజోల్లా పెంపకంలో పెడ వాడతాం కాబట్టి అజోల్లా కొంచెం పేడ వాసన వస్తుంది, కాబట్టి అజోల్లాను బాగా కడిగి పశు వులకు దాణాగా వినియోగించుకోవాలి
- మొదట్లో పశువులు అజోల్లాను అంతగా ఇస్తాపడకపోయిన, చిన్న చిన్న ముక్కలుగా చేసిన పశుగ్రాశం లేదా తవుడుతో కలిపి పెడితే అలవాటు అవుతాయి

యలవర్తి నాగరాజు,పి. హెచ్.డి స్కాలర్,

భారత రత్నాలు

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ముగ్గురికి దేశ అభ్యున్నత పరిస్కారం అయిన "భారత రత్న"ను నలుగురికి "పద్మ విభూషన్" 14 మందికి "పద్మభూషన్" 94 మందికి "పద్మశ్రీ" పురస్కారాలును ప్రకటించింది.

భారత రత్నాలు :-

2018 సం॥రానికి గాను కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి ప్రణభ్ ముఖర్జికి, సంఘ సంస్కర్త నానాజీ దేశ్‌ముఖ్, సంగీత విద్వాంసులు, దర్శక నిర్మాత, గాయకుడు భూపేన్ హజరికా (మరణాంతరం) లకు భారత రత్న పురస్కారాలను ప్రకటించారు.

ప్రణభ్ ముఖర్జి :-

దేశ రాజకీయాల్లో ఆయన ఒక అరుదైన వ్యక్తిత్వం, దశాబ్దాలు పాటు దేశానికి నిస్వార్థ, అలుపెరుగని సేవలు అందించిన ఘనత ఆయనది ఆయనయే బహుముఖ ప్రజ్ఞశీలి ప్రణభ్ ముఖర్జి. ప్రణభ్ ముఖర్జి 1935 డిసెంబర్ 11న పశ్చిమ బెంగాల్ లోని బిర్భుమ్ జిల్లా మిరాటి గ్రామంలో కమద కింకర ముఖర్జి, రాజ్యలక్ష్మి ముఖర్జి దంపతులకు జన్మించాడు. సూరి విద్యాసాగర్ కళాశాలలో ప్రణభ్ విద్యను అభ్యసించారు. రాజనీతి శాస్త్రం, ఎం.ఎ. లను పూర్తి చేశారు. కలకత్తా విశ్వ విద్యాలయం నుండి న్యాయ విద్యలో పట్టాను పొందారు. 1963లో కలకత్తాలో తపాల కార్యాలయం నందు అప్పర్ డివిజనల్ క్లర్క్‌గా తన ఉద్యోగం ప్రారంభించారు. తరువాత విద్యనగర్ కళాశాలలో రాజనీతి శాస్త్రం భోదించే అద్యాపకునిగా తన విధులను నిర్వహించారు. చాలా కాలం పాటు దేషర్ దేక్ (మాతృ మూర్తి పిలుపు) అనే పత్రికకు జర్నలిస్టుగా వ్యవహరించాడు.

ప్రణభ్‌ది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. ఆయన తండ్రి భారత జాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీల సభ్యునిగా వ్యవహరించారు. 1969లో ప్రణభ్ ముఖర్జి రాజకీయ జీవితం ప్రారంభం అయింది. 1969లో తొలిసారిగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. తరువాత వివిధ స్థాయిల్లో భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఎదిగాడు. విదేశాంగ, రక్షణ వంటి భిన్నమైన మంత్రిత్వ శాఖలకు సమర్థవంతంగా నిర్వహించిన ఘనత ప్రణభ్‌దే. 2012-17 వరకు 13వ భారత రాష్ట్రపతిగా భాధ్యతలు నిర్వహించారు. సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు అలంకరించిన ప్రణభ్ ముఖర్జికి వివాదాల పరిష్కర్తగా మంచి పేరుంది. విధానపరమైన అంశాలపై ఆయన విమర్శలు చేయడం వల్ల ఆయన వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్నారు. రాజకీయాల్లో ఉన్నంతకాలం

కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉన్న ప్రణబ్ ముఖర్జి రాష్ట్రపతి కాగానే రాజకీయాలకు అతీతంగా అందరి పట్ల సమభావాన్ని ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. ఆప్‌దిట్రాక్, సాగా ఆఫ్ స్ట్రగుల్ అండ్ సాక్రిఫైస్, ద డ్రమాటిక్ డెకెడ్ దడేస్ ఆఫ్ ఇందిరా గాంధీ ఇయర్స్ అనే రచనలు చేశారు.

నానాజి దేశ్‌ముఖ్ :-

ఆయన అసలు పేరు చండిక దాస్ అమృత రావు దేశ్‌ముఖ్ 1916 అక్టోబర్ 11న మహారాష్ట్రలోని హింగోలిలో జన్మించాడు. షికారో హైస్కూల్‌లో విద్యను అభ్యసించి ఆయన బిర్లా కాలేజి, బిట్స్ పిలానిలో తన ఉన్నత విద్యను అభ్యసించాడు. లోకమాన్య భాలగంగాధర్ తిలక్ జాతీయవాద స్ఫూర్తి పొందిన నానాజి దేశ్‌ముఖ్ గ్రామీణ స్వయం అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, జల సంరక్షణ తదితర కార్యక్రమాలలో స్ఫూర్తిదాయకరమైన సేవలను అందించారు.

భారతీయ జనసంఘ్‌లో చేరి క్రియాశీలంకంగా వ్యవహరించారు. భారతీయ జనసంఘ్ ఉత్తర్‌ప్రదేశ్ శాఖకు ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆ తరువాత ఆచార్య వినోభా భావే ప్రారంభించిన భూదాన్ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. 1977 ఎన్నికలలో బలరాంపూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1980 వ సం॥లో తన రాజకీయాల కు స్వస్తి పలికి పూర్తిగా సామాజిక కార్యక్రమాలకు అంకితం అయ్యారు. 1999లో ఆయన సేవలకు గుర్తింపుగా ఎన్డియే ప్రభుత్వం రాజ్యసభకు నామినేట్ చేశారు. 1999లో పద్మ విభూషన్ అందుకున్నారు. దేశంలోనే తొలి గ్రామీణ యునిర్సిటీగా పేరుపొందిన “చిత్రకుట్ గ్రామెదయ విశ్వ విద్యాలయం” నానాజి దేశ్‌ముఖ్ ఆలోచనా ఫలితమే. 2010 ఫిబ్రవరి 27న “చిత్రకుట్ గ్రామెదర్” విద్యాలయంలో మరణించాడు. ఆయన గ్రామీణాభివృద్ధికి, సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 2018 సం॥రానికి ఆయన మరణానం తరం భారతరత్న” అవార్డు ప్రకటించింది.

భూపేన్ హజరికా :-

సుదాకాంతంగా చిర సుపరిచితులైన ప్రముఖ కవి, గేయ రచయిత, గాయకుడు, సంగీత దర్శకుడు, సిని నిర్మాత, అసోం ముద్దు బిడ్డ, బహుముఖ ప్రజ్ఞశీలి భూపేన్ హజరికా. అసొంలోని సదియాలో 1926 సెప్టెంబర్ 8న జన్మించారు. గౌహతిలోని సోనారామ్ హైస్కూల్‌లో ప్రాథమిక విద్యను, తేజ్‌పూర్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్, 1942లో ఇంటర్మీడియట్, 1944లో బి.ఎ.ను పూర్తి చేసి, 1946లో బెనారస్ హిందు యునివర్సిటీ రాజనీతి శాస్త్రంలో ఎం.ఎ. పట్టా పుచ్చుకున్నారు. ఆ తరువాత ఆలిండియా రెడియో (గౌహతి)లో కొద్ది కాలం పని చేశారు. ఆ సమయంలోనే కొలంబియా యునివర్సిటీ నుండి స్కాలర్ షిప్‌ను గెలుచుకొని 1949లో న్యూయార్క్‌కు వెళ్ళి అక్కడ పి.హెచ్.డి. పూర్తి చేశారు.

ఆయన తల్లి ఆయనపై ఎంతో ప్రభావం చూపారు. ఆయో పడిన జోల పాటలు అసొం సంగీత సాంప్రదాయాలు ఆయనను సంగీతం వైపు నడిపించాయి. ఈశాన్య సంస్కృతి, జానపద సంగీతాన్ని హిందీ ప్రేక్షకులకు అందించిన కవి. బ్రహ్మపుత్ర కవిగా పేరుగాంచారు. మానవత్వం, పోదర భావం, సార్వత్రిక న్యాయం, ఉట్టిపడేలా ఆయన అస్సామి భాషలో రాసిన గేయాలు, పాటలు ఎంతో ప్రాచుర్యం పొందాయి.





సినిరంగంపై తనదైన ముద్రవేసిన హజరికాకు జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు వరించాయి. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2012లో పద్మవిభూషణ్‌తో సత్కరించింది. 2018 సం॥రానికి గాను భారత ప్రభుత్వం ఆయన మరణానంతరం భారత రత్న పురస్కారాన్ని ప్రకటించింది.

పద్మవిభూషణ్ :-

సమాజంలపై, ప్రజల జీవితాలపై గొప్ప ప్రభావం చూపిన వేర్వేరు రంగాలకు చెందిన నిపుణులు, వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులతో సత్కరించనుంది

	పద్మవిభూషణ్ గ్రహీతలు	రాష్ట్రం	రంగం
1.	తీజన్ భాయ్	ఛత్తీస్‌ఘడ్	జానపద కళాకారిణి
2.	బల్వంత్ మోరేశ్వర్‌పురందరే	మహారాష్ట్ర	రచయిత
3.	ఇస్మాత్ ఓమర్ గులే	జిబౌటి(దేశం)	ప్రజావ్యవహారాలు
4.	అనిల్‌కుమార్ మణిభాయ్ నాయక్	మహారాష్ట్ర	వ్యాపారం(సి,టి)

పద్మభూషణ్

1.	కులదీప్ నయ్యర్ (దివంగత పాత్రికేయుడు)	ఢిల్లి	సాహిత్యం, జర్నలిజం
2.	నంబి నారయణ్ (ఇస్రో శాస్త్రవేత్త)	కేరళ	సైన్స్, స్పేస్ ఇంజనీరింగ్
3.	మోహన్‌లాల్ విశ్వనాథ్ నాయర్(నటుడు)	కేరళ	సినిమా
4.	సుఖ్‌దేవ్ సింగ్ దిండాని	పంజాబ్	ప్రజా సంబంధాలు
5.	ప్రవిణ్ గోర్ధాన్	దక్షణాఫ్రికా	ప్రజా సంబంధాలు
6.	కరియా ముండా (మాజి రాజ్యసభ చైర్మన్)	జార్ఖండ్	ప్రజా సంబంధాలు
7.	హుకుందేవ్ నారయన్ యాదవ్	బిహార్	ప్రజా సంబంధాలు
8.	జాన్ చాంబర్స్(యు.ఎస్.ఎ)	యు.ఎస్.ఎ.	ట్రేడ్, ఇండస్ట్రి
9.	మహస్స దర్మపాల్ గులాటి	ఢిల్లి	ట్రేడ్, ఫుడ్ ప్రాసెసింగ్
10.	దర్శన్ లాల్ జైన్	హర్యానా	సామాజిక సేవ
11.	అశోక్ లక్ష్మణరావు కుకాడే	మహరాష్ట్ర	ఆరోగ్యం, వైద్యం
12.	బదాదిత్య ముఖర్జి	పశ్చిమబెంగాల్	సంగీతం
13.	బచేంద్రిపాల్	ఉత్తరాఖాండ్	పర్వతరోహకుడు
14.	వికే.షుంగ్లు	ఢిల్లి	సివిల్ సర్వీసెస్

పద్మశ్రీ అవార్డులు :-

కేంద్ర ప్రభుత్వం మొత్తం 94 మందికి పద్మశ్రీ అవార్డులు ప్రకటించింది. అందులో ముఖ్యంగా ప్రబుదేవా(డ్యాన్స్), శంకర్ మహాదేవన్(గాయకుడు), మనోజ్ భాజ్‌పేయ్ (బాలివుడ్ నటుడు), శివమణి(డ్రమ్స్ వాయిద్య కళాకారుడు), గౌతమ్ గంభీర్(క్రికెట్), దేవరపల్లి ప్రకాశ్ రావు(సామాజిక సేవ), మొ॥లగు వారు వున్నారు.

తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరికి ప్రముఖ సిని గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి, భారతీయ ఫుట్‌బాల్ కెప్టెన్ సునిల్ చెత్రికి లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి చెస్ క్రిడాకారిని ద్రోణవల్లి హరికకు మరియు రైతు నేస్తం పత్రికా వ్యవస్థాపకులు యడ్లపల్లి వేంకటేశ్వర రావుకు ప్రకటించారు.

దొడ్డి కుమార్

జూకల్ గ్రామం,శంషాబాద్ మం॥,

రంగారెడ్డి జిల్లా

నూరు శాతం (100%) మరుగుదొడ్ల వాడకం కోసం "స్వచ్ఛ సుందర్ శౌచాలయ్"

1 జనవరి నుండి 31 జనవరి-2019 వరకు దేశవ్యాప్తంగా అమలు-ఆదర్శంగా యున్న వాటికి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు

స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) ద్వారా దేశంలో విస్తృత విస్తరణలో భాగముగా దేశంలో నిర్మాణం అయిన 30 రాష్ట్రాలలోని (సుమారు 98%) మరుగుదొడ్లు అట్లే తెలంగాణ రాష్ట్రంలో (97%) మరుగుదొడ్లు సక్రమ వినియోగం మరియు నిత్యం నిర్వాహణ చేసుకునేలా ప్రతి వ్యక్తి, తమ గృహాలలో, వారి గ్రామాలలోని పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, సంతలు మొదలగు ప్రదేశాలలో నిర్మాణం జరిగిన ప్రతి మురుగుదొడ్డికి స్వచ్ఛత పరిశుభ్రత, సుందరముగా రంగులు, ముగ్గులు వేసి వంటగదిలా ప్రతి ఒక్కరు వినియోగించిన తరువాత శుభ్రముగా శౌచలయ్ నిర్వాహణ చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు ఈ "స్వచ్ఛ సుందర్ శౌచలయ్" పేరున విస్తృతంగా జరుగుతున్నాయి.

మన రాష్ట్రంలో 1 జనవరి నుండి 31 జనవరి-2019 నాటికి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లలలో శ్రీయుత జిల్లా కలెక్టర్లు వారి ఆదేశాలతో ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డి.ఆర్.డి.ఓ.లు స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్‌టెంట్లు, కమ్యూనిటీ ఫెలిలిటేటర్స్, జిల్లా కో-ఆర్డినేటర్స్ సమన్వయంతో జిల్లాలలోని స్వశక్తి సంఘాల/గ్రామైఖ్య/మండల సమఖ్యల సభ్యుల, ఆఫీస్ బేరర్స్, సెర్ప్ ఉద్యోగులు అందరూ కలసి కట్టుగా నిర్మాణం అయిన మరుగుదొడ్ల అలంకరణ (సున్నం, రంగులు, ముగ్గులు, గోడలపై వ్రాతలు)తో లీడ్ త్రో ఎగ్జాంపుల్‌గా ప్రదర్శనలతో ప్రక్క గృహాల వారిని పిలిచి సంపూర్ణ పారిశుధ్యం-పరిసరాల పరిశుభ్రత ప్రజా ఆరోగ్యంపై చక్కటి అవగాహన కల్పిస్తూ ప్రజల ప్రవర్తనలో పరిపూర్ణ ఆచరణాత్మక మార్పుకు విశేష కృషి జరుపుతున్నారు.

మరుగుదొడ్డ నిర్మాణం జరిగిన కూడా బహిరంగ మల విసర్జన వలన వ్యాధుల వ్యాప్తి-తీవ్ర పర్యావసానాలు :

ప్రపంచ జనాభాలో 90% పారిశుధ్య లోపంతోనే వ్యాధులు వచ్చి మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూ.హెచ్.ఓ)) చెబుతుంది. ఇందులో సుమారు 80% మందికి జబ్బులు, కలుషిత నీరు మరియు కలుషిత ఆహారం వలన వస్తున్నాయి. అందరూ నిర్మించుకొని ఒక్కరు బహిరంగ మల విసర్జన చేసిన చాల ప్రమాదాలు యున్నాయి. కావున ప్రతి గ్రామంలో 100% వినియోగించాలి.

పెద్దవాళ్ళు తమ ఊరి చివర గల కొన్ని రోడ్లలో, చిన్న పిల్లలను ఇంటి పరిసరాల్లోనే మల విసర్జనకు కూర్చోబెడతారు. కొందరు వినియోగం తరువాత చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుగరు, రోడ్డు వెంటయున్న మలం చాలా జుగుప్సాకరంగా యుండి కోళ్ళ ద్వారా, వాహనాల ద్వారా, మల క్రీములు వెదజల్లబడటం, కూరగాయలు, ఆహారం, త్రాగునీరు, కలుషితం కావడం కలరా, టైఫాయిడ్, జిగురు విరేచనాలు, అతిసారా మొదలగు వ్యాధులు ప్రభలి కలరా లాంటి అంటు వ్యాధులతో ఆరోగ్యం, ఆర్థిక, పనిదినాల నష్టం అంతే కాదు ఊరంతా ప్రభలి పెను నష్టం వాటిల్లుతుంది. ప్రజా ఆరోగ్యం దెబ్బతిని మానవ అభివృద్ధి జీవన ప్రమాణాలు తగ్గి ప్రగతి కుంటు పడుతుంది.

మనందరి భాద్యతగా స్వీకరించి-భాగసామ్యంతో చైతన్యంకు కృషి చేయ్యలి :

- మానవుల-ఆరోగ్యం-మనుగడ పైన తీవ్ర హానికరమైన ప్రభావం చూపే మానవ మల, మూత్ర సురక్షిత పరిష్కారం- 100% మరుగుదొడ్ల సక్రమ వాడకం, వ్యక్తిగత పరిశుభ్రతలో చేతుల పరిశుభ్రత తప్పని సరిగా భోజనం చేసే ముందు, వంట చేసే ముందు, మల విసర్జన తరువాత, పిల్లలకు తినిపించే ముందు, వీరి మలం తీసిన తరువాత, పశువులపాక, క్రిమి సంహారక మందులు పని తరువాత సబ్బుతో 8 రకాలుగా చేతులు తప్పక కడగాలి. బడి పిల్లల దుస్తులు, గోళ్ళు, జుట్టు, పాటు కౌమార దశలో మార్పులు బహిష్ట సమయంలో పరిశు భ్రత జాగ్రత్తలు పాటించాలి.
- వృదా నీటిని సురక్షిత తొలగింపు నీటి సంరక్షణ, త్రాగునీరు వేడి చేసి చల్లార్చి వడపోసి తాగాలి. క్లోరినేషన్ విధానమును పాటించాలి. పైపులైన్ లీకేజీలు అరికట్టాలి. 100% డ్రైనేజి ఉ ఒడక పోవడంతో వృధా నీరు నిలిచిపోతుంది. దోమలు పెరిగి డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. ఇంకుడు గుంతల నిర్మాణం ప్రతి ఇంటిలో అవసరమైన ప్రతి చోట నిర్మించేలా చేయాలి. పారిశుధ్యంలో పారవేసే చెత్త వృధాగా పారబోసే నీటి నిల్వలు సురక్షితంగా తొలగింపు, తగ్గింపు, తిరిగి వాడటం, రి-సైకిల్ చేయడం పద్దతులు పాటిస్తూ ఘన, ద్రవ వ్యర్థాల సక్రమ నిర్వాహణ చర్యలు చేపట్టాలి. పర్యావరణ నష్టం కలగకుండా పంచ భూతాలు అయిన గాలి, నీరు, నేల, వేడి, వెలుతురు, ఆకాశ-వాతావరణం సమతుల్యత కాపాడి పంచేంద్రియాల ద్వారా ముక్కుతో గాలి దుర్వాసన, కంటిలో అపరిశుభ్రత పరిసరాలు, చెవిలో శబ్ద కాలుష్యాలను నాలుకతో ఆహారం పరిశుభ్రతలను నాణ్యతను చర్మంతో వాతావరణ నష్టాలను ప్రతి ఒక్కరు ఆహ్లాదకర పరిసరాల పరిశుభ్రత వాతావరణం కోసం సమిష్టిగా కృషి చేస్తాం.

గృహాలలో వ్యక్తిగత మరగుదొడ్డి సక్రమ వినియోగం/ నిర్వాహణ కోసం-మన అందరం ఏమి చేయ్యాలి :

ప్రతి మరుగుదొడ్డికి నీటి సౌకర్యం సబ్బు ఖచ్చితంగా అందుబాటులో యుండాలి. లోపలికి ప్రతి ఒక్కరు తప్పని సరిగా చెప్పులు ధరించి వెళ్ళాలి. కూర్చునే ముందు బేసిన్‌లో కొన్ని నీళ్ళు పోసి వినియోగించాలి. తదుపరి 2-3 లీటర్ల నీటిని పోయాలి. ప్రి-ట్రటాప్‌లో మలం నిల్వ లేకుండా చూడాలి. మల విసర్జన తరువాత సబ్బుతో చేతులను, బూడిద, ఫినాయిల్, చీపురుతో శుభ్రంగా కడగాలి.

మరుగుదొడ్డి నుండి చాంబర్‌కు, చాంబర్ నుండి గుంతకు వున్న పైపును లీక్‌లు కాకుండా చూడాలి. చాంబర్ మరియు గుంతలపై కప్పి పూర్తిగా మూసి వేయబడి ఉండాలి.

రెండు గుంతల్లో చాంబర్ నుండి ఒక గుంతకు మాత్రమే మలం వెళ్ళే విధంగా యుండాలి. మరొక్క గుంతకు వెళ్ళే ద్వారం మూసి వేయబడి ఉండాలి మరుగుదొడ్డికి వెంట్ పైపు అవసరం లేదు. ఇందులో ఒక గుంత నిండినది అని తెలువగానే వెంటనే దాని మార్గం మూసి వేసి చాంబర్ వద్ద గల రెండవ గుంతకు కనెక్షన్ ఇవ్వాలి.

ముఖ్య విషయం సెప్టిక్‌ట్యాంక్ విధానంలో నిర్మించిన మరుగుదొడ్డికి ఖచ్చితంగా ఇంకుడు గుంత ఉండాలి. వెంట్ పైపుకు జౌలి అమర్చాలి. అట్లే మరుగుదొడ్డిని కడుగుటకు ఆసిడ్, సర్ఫ్ వాడకూడదు. దీనిలో సరైన రసాయనరహిత చర్య జరగక మలం ఎరువుగా మారడంకు ఆటంకం కలుగుతుంది. సాంకేతిక మెలుకువలు, ప్రభుత్వ నిబంధనలు పాటించాలి. గ్రామీణ సామాన్యులు కలిసి ఆసామ్యమైన పనులు ఐకమత్యం -సమన్వయంతో చేస్తే ప్రజల్లో ఉత్తమ ఆచరణ పద్ధతుల సాధనతో సంపూర్ణ పరివర్తన తప్పక సాధ్యం అవుతుంది.

కరీంనగర్ జిల్లాలోని శ్రీయుత జిల్లా కలెక్టర్ సర్ఫారాజ్ అహ్మద్ ఐ.ఏ.ఎస్. గారు, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.ఆర్.డి.ఓ శ్రీ వెంకటేశ్వరరావు, యునెసెఫ్ కో-ఆర్డినేటర్-కమ్యూనిటీ ఫెసిలిటేటర్స్, హెచ్.ఆర్.ఓ. కన్సల్‌టెంట్స్, ముఖ్యంగా గ్రామకార్యదర్శి మహేందర్ రావు, స్వశక్తి మరియు గ్రామైఖ్య సంఘాల సభ్యులు-లీడర్లు సెర్ఫ్ ఉద్యోగులు, గ్రామ, మండల స్థాయి అధికారులు-సైదాపూర్ మండలంలోని దుద్దినపల్లి గ్రామంలో హరిజనవాడలో స్వచ్ఛ సుందర్ శౌచలయ్ కార్యక్రమంపై అవగాహన కల్గించడం జరిగినది.

ఈ జిల్లాలోని శ్రీయుత జిల్లా కలెక్టర్ -కరీంనగర్ గారు 100% మరగుదొడ్ల వాడకం, ప్రయోజనాలు/నష్టాలు/ ముఖ్యంగా గర్భిణీ స్త్రీల, వికలాంగుల, వృద్దుల, వ్యాధిగ్రస్థులకు ముఖ్యంగా బాలికలకు కలిగే నష్టాలు వివరించారు. రంగులు, అలంకరణ చేసిన మురుగుదొడ్డి వద్దకు నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు పక్క పక్కన గల కుటుంబాల వారికి విద్యార్థుల ద్వారా, మహిళా సంఘాల సభ్యుల ద్వారా విస్తృత ప్రచారం, వ్యాస రచన, వ్యకృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసారు.

గ్రామీణ ప్రజల స్థితిగతులపై వాస్తవిక యదార్థ అంచెనాలు, సమస్యలకు మూల కారణాలు తెలుసుకొని ఆచరణాత్మక ప్రణాళికలు రూపొందించి, ప్రజల భాగసామ్యంతో ఆచరణలు,

అవసరమైన సాంకేతికత, సంస్కరణలు అమలుకు కృషి చేయాలని తెలిపారు. సాంఘీక, సామాజిక కట్టుబాట్లు, సంస్కృతులు అర్థం చేసుకొని మార్పు దీర్ఘకాలంలో సుస్థిరత ఏర్పడేలా ప్రతి ఒక్కరు స్వచ్ఛ బాట పట్టాలని తెలిపారు. మనస్సులో సత్యం, కల్పన, సదాలోచన, సర్వజన హితాన్ని ఆకాంక్షించే సహృదయంతో త్రికరణ శుద్ధితో భౌతిక, మానసిక, పారిశుద్ధం రావాలని, స్వచ్ఛత సాధనలో నవ సంకల్పంతో ముందు నేను, మనం, జనం అందారము భాద్యతగా 100% వినియోగం కోసం కృషి చేస్తాం అని ప్రతిజ్ఞ చేశారు.

స్వాతంత్ర్యం కన్నా స్వచ్ఛత ఎంతో ముఖ్యం అన్న మహాత్మ గాంధీ గారు పారిశుధ్యానికి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చే గ్రామమే “ ఆదర్శ గ్రామం” అని 1937లోనే హరిజన్ పత్రికలో ఓ ప్రశ్నకు జవాబిచ్చారు. సంపూర్ణ స్వచ్ఛ భారత్ రూపుదిద్దుకోవాలనే సంకల్పం మన దేశ గౌరవ ప్రధాని ఆశయం 2019 అక్టోబర్2 నాటికి బాపూజీ 150 జయంతి నాటికి సాధించేందుకు అందరు బాధ్యతగా చేయూతనందిస్తూ భాగస్వాములు కావాలి.

గౌ॥ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ రాష్ట్రంలో కొత్త పంచాయతీ రాజ్ చట్టం-2018లో తెలంగాణలోని 12,751 గ్రామాల రూపురేఖలను మార్చి పంచాయతీ రాజ్ చట్టం మార్పులు చేర్పులు చేశారు. వీటిలో పారిశుద్యం పర్యావరణం ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాట్లు ఘన చెత్తా చెదారాన్ని రోడ్ల పడేస్తే రూ. 500/- జరిమాన విధించే అధికారాలు కల్పించారు. సంకల్పంతోపాటు ఇతర రాష్ట్రాలు అయిన మేఘలయ లోని “ మావ్ లిన్నోగ్” ఆసియా ఖండంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన గ్రామంగా చరిత్ర కెక్కింది. కేరళ రాష్ట్రం 100% అక్షరాస్యతతో జాతీయ స్థాయిలో స్థానం, గుజరాత్‌లోని పున్యారి పూర్తి స్థాయిలో పట్టణ ప్రాంతలో యుండే సదుపాయాలు కల్గిన గ్రామంగా మూల్కనూర్‌లు అద్భుత ప్రగతి సాధించాయి.

గాంధీ 150 జయంతి నాటికి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా స్వచ్ఛ తెలంగాణ సాధించేందుకు ప్రజలు, నాయకులు, సమస్త ఉద్యోగులు, ప్రధాన కర్తవ్యంగా స్వీకరించాలని సంపూర్ణ పారిశుధ్యంసాధనలో జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలని ఆకాంక్షస్తూ......

కోట సురేందర్

జిల్లా శిక్షణా మేనేజర్

జిల్లా ప్రజా పరిష్యత్, కరీంనగర్

తెలంగాణ రాష్ట్రములో
వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పుచేయు చట్టం, 2006 మరియు సవరణ వివరములు

వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాల కు మార్పుచేయుటకు ఉమ్మడిరాష్ట్రములో రూపొందించ బడిన చట్టము 2006 ను తెలంగాణ రాష్ట్రమునకు వర్తింపచేయుచూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జి.ఒ.ఎమ్.ఎస్. నెం.4 రెవెన్యూ (లేండ్ మేటర్స్) శాఖ తేది. 05.01.2016లో కొన్ని సవరణలను కూడా చేసింది. ఈ చట్టము అమలు చేయుటకు అనుసరించవలసిన విధివిధానములను జి.ఒ.ఎమ్.ఎస్. నెం.1537 రెవెన్యూ (లేండ్ రెవెన్యూ) శాఖ తేది. 19.10. 2006 నందు వివరించారు.

సెక్షన్ 2 :

ప్రకారం వ్యవసాయ భూమి అనగా వ్యవసాయానికి ఉపయోగించే భూములు. పంటలు, పండ్ల తోటల పెంపకం, పసుగ్రాస పెంపకం మొదలైనవి.

సెక్షన్ 3 భూమి ఉపయోగాన్ని మార్పు చేయడం :

1. నియంత్రణ అధికారి (CompetentAuthority) మార్పు చేసిన తరువాత మాత్రమే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా వాడాలి.
2. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేసుకొనుటకు నియంత్రణ అధికారి(Competent Authority) వారికి నిర్దేశించిన రుసుము ముందుగా చెల్లించి ఫారం 4 నందు దరఖాస్తు చేసుకోవాలి.
3. చెల్లించిన రుసుముకు సంబందించి నియంత్రణ అధికారి (CompetentAuthority) నుండి 7 రోజులలోగా ఏవిధమైన సమాచారముఅందక పోతే చెల్లించిన రుసుము సరిపోయినట్లుగా భావించాలి.
4. చెల్లించిన రుసుము ప్రభుత్వ లెక్కల ప్రకారం తక్కువైనచో 7 రోజులలోగా నియంత్రణ అధికారి (Competent Authority) నోటీసు రూపంలో తెలియచేస్తారు.
5. నోటీసు ద్వారా తెలిపిన విధంగా తక్కువైన మొత్తాన్ని నోటీసు అందిన 2 రోజులలోగా తిరిగి చెల్లించాలి.
6. ఈమొత్తం ప్రక్రియ 30 రోజులలో పూర్తిచేసి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా ఉపయోగించు కొనుటకు అనుమతి మంజూరు చేస్తారు.
7. ఏకారణం చేతనైనా దరఖాస్తు తిరస్కరించబడినచో, తిరస్కరించబడిన వివరాలను దరఖాస్తు దారునకు తెలియచేస్తారు.
8. ఈ చట్టం ద్వారా హైదరాబాదు మహానగర పాలన పరిధిలో గల భూములకు రుసుమును, ఆ భూమి ప్రాథమిక విలువలో 2% గా నిర్ణయించారు. భూముల ప్రాథమిక విలువను ప్రభుత్వము వారు సమయానుసారం మార్చుతూ ఉంటారు.

ఈచట్టం అమలులోకి వచ్చిన దగ్గర నుండి, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా భూయజమాని లేదా కబ్జాదారుడు వాడుకొన దలచినట్లైతే భూఉపయోగ మార్పిడి పన్నును భూముల ప్రాథమిక విలువలో 3% గా ప్రభుత్వమునకు చెల్లించాలి. హైదరాబాదు మహానగర పాలన పరిధి కాకుండా మిగిలిన ప్రాంతాలకు ప్రస్తుతము ఇది వర్తిస్తుంది. భూఉపయోగ మార్పిడి పన్ను, భూముల ప్రాథమిక విలువలు ప్రభుత్వము సమయానుసారం మార్చుతూ ఉంటారు.

భూఉపయోగ మార్పిడి చేసే అధికారము రెవెన్యూ డివిజనల్ అధికారి (RDO) లేదా ప్రభుత్వము నిర్ణయించిన ఏఅధికారి అయినా నిర్వర్తించుటకు గల పరిధి, అధికారములు, విధులను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.

జిల్లా కలెక్టరు/రెవెన్యూ డివిజనల్ అధికారి/తహశీల్దారు అధికారములు

- ➢ వ్యవసాయ భూమిలో ప్రవేశించుటకు, తనిఖీ, కొలతలు మొదలగు పనులు చేయుటకు, విస్తీర్ణము తెలుసు కొనుటకు, భూఉపయోగ మార్పిడి పన్నును నిర్ణయించుట కు నియంత్రణ అధికారి లేదా ప్రాధికారత పొందిన ఇతర అధికారికి ఈచట్టం ద్వారా అర్హత కలదు.
- ➢ జిల్లా కలెక్టరు/నియంత్రణ అధికారి ఈచట్టం ద్వారా తహశీల్దారుకు అధికారములను ఇవ్వవచ్చు.

- నియంత్రణఅధికారి ఇచ్చిన ఉత్తర్వులపై పునర్విచారణ చేయు అధికారము జిల్లా కలెక్టరుకు కలదు.
- ఈచట్టం ద్వారా ప్రభావితమైన వ్యక్తుల విన్నపములను వినిన తరువాత, ప్రభావితమైన వ్యక్తుల పిర్యాదు మేరకు లేదా జిల్లా కలెక్టరు తనంతట తానుగా కూడా నియంత్రణ అధికారి ఇచ్చిన ఉత్తర్వులను మార్పు చేయవచ్చు.

భూఉపయోగ మార్పిడి రుసుము చెల్లించు విధానము

- దరఖాస్తు అందిన తేదీని పరిగణలోకి తీసుకొని, ప్రభుత్వము నిర్ణయించిన ఆ భూమి ప్రాధమిక విలువ ఆధారంగా భూఉపయోగ మార్పిడి రుసుమును నిర్ణయిస్తారు.
- సెక్షన్ 4 నందు సూచించిన విధంగా దరఖాస్తు దారుడు చలాను ద్వారా భూఉపయోగ మార్పిడి రుసుమును ప్రభుత్వము నిర్ణయించిన సంబంధిత ఖాతాలో ప్రభుత్వ ఖజానానందు జమచేయవలెను
- ఏవ్యక్తి అయినా భూమి ప్రాధమిక విలువ తెలుసు కొనవలెనన్న ఆవ్యక్తి తన భూమి యున్న గ్రామం పేరు, సర్వే నంబరు, విస్తీర్ణము మొదలైన వివరాలను తెలియచేస్తూ సంబంధిత నియంత్రణ అధికారికి దరఖాస్తు ద్వారా కోరినట్లైతే, దరఖాస్తు అందిన 7 రోజులలోగా నియంత్రణ అధికారి ఆసమాచారము తెలియచేస్తారు.

నియంత్రణ అధికారి ఉత్తర్వులు లేకుండా ముందుగా మార్పిడి జరిగితే-క్రింద తెలిపిన ఏదోఒక తేదీని ఆధారంగా చేసుకొని భూమి ప్రాధమిక విలువ నిర్ణయిస్తారు.

- నియంత్రణ అధికారిచే గుర్తించబడిన భూఉపయోగ మార్పిడి తేది.
- గ్రామ రెవెన్యూఅధికారి/పంచాయతీ కార్యదర్శి గాని గ్రామలెక్కల నందు నమోదుచేసిన తేది
- భూయజమాని / ఆక్రమదారుడు దరఖాస్తు చేసుకొనిన తేది.

జరిమానా విధించు అధికారము

ఏదైనా భూయజమాని/కబ్జాదారుడు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పుచేసుకొనకుండా, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించు చున్నట్లు నియంత్రణ అధికారి గుర్తించితే, అటువంటిభూములపై జరిమానా విధించే అధికారము నియంత్రణ అధికారికి కలదు. ఒక నోటీసు ద్వారా ఆ భూయజమాని / కబ్జాదారుని పిలిపించి వారు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు వినియోగించుచున్నందుకు గాను భూఉపయోగ మార్పిడి రుసుములో 50% జరిమానా విధించే అధికారము నియంత్రణ అధికారికి కలదు. ఈ జరిమానాను 7 రోజులలోగా చలాను ద్వారా సంబంధిత ఖాతాలో ప్రభుత్వ ఖజానానందు జమచేయవలెను.

అంతే కాకుండా నియంత్రణ అధికారి భూయజమాని / కబ్జాదారునికి ఒక షోకాజ్ నోటీసు ద్వారా ముందస్తు అనుమతి లేకుండా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు వినియోగించుచున్నందుకుజరిమానా ఎందుకు విధించ కూడదో 15 రోజులలోగా వివరణ ఇవ్వవలసినదిగా కోరవచ్చు. వారినుండి వివరణ వచ్చిన తరువాత నియంత్రణ అధికారి వాస్తవముగా ఎంత భూమి వ్యవసాయేతరభూమిగా మార్పు చేయబడినదో నిర్ణయించి, జరిమానాతో కలిపి భూఉపయోగ మార్పిడిరుసుమును డిమాండునోటీసు ద్వారాఆ నోటీసు అందిన 15 రోజులలోగా ప్రభుత్వ ఖజానాకు చెల్లించవలసినదిగా ఆదేశిస్తారు.

సమయానుసారము చెల్లించని ఏవిధమైన రుసుము మరియు జరిమానా నైనా రెవెన్యూ రికవరీ చట్టం 1864 లోని నిబంధనలను అనుసరించి వసూలు చేయు అధికారము నియంత్రణ అధికారికి కలదు.

పునర్విచారణ

నియంత్రణ అధికారి ఇచ్చిన ఉత్తర్వులు అందిన 60 రోజులలోగా పునర్విచారణ నిమిత్తము కలెక్టరు వారికినివేదించు కొనవచ్చు. ఈచట్టప్రకారం ఇచ్చిన ఉత్తర్వులను ప్రశ్నించే అధికారము సివిల్ కోర్టులకు లేదు.

ఈ చట్టము క్రింద పేర్కొనబడిన బడిన భూములకు వర్తించదు

1. ప్రభుత్వ భూములు
2. స్థానిక సంస్థలకు చెందిన భూములు (వ్యాపారానికి వాడని భూములు)
3. దేవాదాయ, ధర్మాదాయములకు ఉపయోగించే భూములు
4. కుటీర పరిశ్రమలకు ఉపయోగించే ఒక ఎకరంలోపు భూములు

వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరములకు వాడుకొనుటకు భూయజమాని ఈ క్రింది దరఖాస్తు ద్వారా కోరుకొనవచ్చును

దరఖాస్తు నమూనా

FORM – A

(Rule 3 (i))

To
The Competent Authority and
Revenue Divisional Officer,
…………. Revenue Division,
………….District.

Sir / Madam

Sub: Land Conversion Act - ………… Village, ………… Mandal,………………. …………District …………..Sy .No……………… extent of Ac………… Cts. Conversion of Agricultural land to Non Agricultural purpose – Requested – Regarding.

* * * * *

I,…………………………..S/o,W/o…………………………resident of ……… Door No., submit that I am the Pattadar of Agricultural lands in Sy.No…………… of …………………….village of …………………. Mandal , …………….District to an extent of Ac. ………………….Cts. I would like to convert Agricultural land specified in the schedule into Non Agricultural purpose. I request that the competent Authority to accord necessary permission for the conversion of the said Agricultural land to Non Agricultural purpose in terms of section 4 of the Telangana Agricultural Land (Conversion for Non Agricultural purposes) Act, 2006. I enclose herewith a copy of Challan bearing No. ………………….. dated………………… forRs…………….(Rupees …………………only) paid to the Government Treasury of ……………………. @ 2% basic value of the land in Greater Hyderabad Municipal corporation Areas and @ 3% Basic Value of the Land in other Land towards conversion fee.

I hereby declare that the lands mentioned above are neither covered by any litigation / court cases / encroachment nor this land are assigned lands/ ULS Surplus land /Agricultural Ceiling Surplus land / Tank Bed lands.

SI No 1	Villages, Mandal and District 2	Sy No 3	Total Extent (Sy.No.wise) 4	Extent fog which Permission for Conversion sought 5	Remarks 6

Yours faithfully,
Signature of the Applicant

Procedure : (Following to be enclosed)
1) Application in Prescribed format
2) Register documents/copies of pattadhar pass books/Title Deeds
3) Basic Value certificate from Sub Register
4) Ration Card / Aadhaar No./EPIC card

ఎస్. శ్రీ పద్మావతి, టి.ఎస్.ఐ.ఆర్.డి

నూతన చట్టమే ధ్యేయంగా...ఆదర్శ గ్రామాలే లక్ష్యంగా...

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టము, 2018 ప్రకారం తెలంగాణ రాష్ట్రములో 1 వ సాధారణ ఎన్నికలు జరిగి, గ్రామ పంచాయతీలలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పలు చేర్పులు, మార్పులతో18, ఏప్రిల్, 2018 నుండి నూతన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టము, 2018 అమలులోకి వచ్చింది. ఏళ్ళకు, ఏళ్ళుగా కునారిల్లుతున్న పల్లె పరిపాలనకు సరికొత్త సొబగులు దిద్ది ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వము కృతనిశ్చయంతో ఉన్నది. తెలంగాణ రాష్ట్రములోని 12,751 గ్రామ పంచాయతీలల్లో 12,704 గ్రామ పంచాయతీలకు నూతన సర్పంచ్, వార్డు సభ్యులను ఎన్నుకొని పల్లె వాకిట్లో గ్రామ పంచాయతీ పరిపాలన ఆరంభించడము జరిగింది. దేశానికి పట్టుగొమ్మలైన పల్లెలకు, పల్లె పరిపాలనలో ప్రథమ పౌరుడు ఆయా గ్రామ సర్పంచ్. ఇంతటి మహోన్నత మైన, బాధ్యతాయుతమైన పదవిలో ఆసీనులయిన సర్పంచ్‌లకు గ్రామ పరిపాలనలో తర్ఫీదును ఇవ్వడానికి శిక్షణ అవసరము. గ్రామ పంచాయతీల పరిపాలనలో ప్రజల జీవన విధానము, సంస్కృతితో పాటుగా వారి యొక్క అభివృద్ధి ముడిపడి ఉన్నది. అందుకే పంచాయతీ పాలకవర్గము ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరగడం గమనార్హము. పదవి అధికారము కోసం కాదు పల్లె ప్రజలకు సేవ చేయడానికి అనే మూలసూత్రాన్ని మర్చిపోకుండా సర్పంచ్ మరియు పాలకవర్గము తమ పరిపాలన జరపడం అత్యంత ఆవశ్యకము. అప్పుడే గ్రామీణ భారతావని సంస్కృతీ, సాంప్రదాయాలతో కళకళలాడుతూ పల్లె జీవనం పచ్చనిపైరులతో ముందుకు సాగుతుంది. అంతేకాకుండా విభిన్న మతాలు, కులాల కలయిక లేదా భిన్న కులాలతో సహజీవనం గావిస్తూ భారత లౌకిక స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ శాంతియుత వాతావరణంతో ముందుకు సాగుతున్న గ్రామసీమలకు సర్పంచ్ తన పదవి, అధికారముతో నిత్యం మతసామరస్యముతో, అశాంతి చెలరేగకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా కలదు.

తెలంగాణ రాష్ట్రములో పల్లెల రూపురేఖలు మార్చి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వము కంకణబద్దులయి నూతన చట్టములో పలు చేర్పులు, మార్పులు చేసింది. మారుతున్న జీవన విధానానికి అనుగుణముగా, మారుతున్న వాతావరణ, ఇతర మార్పులకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వము ఆదర్శ గ్రామాలే ఆశయంగా, సమగ్ర అభివృద్దే ద్యేయంగా చట్టమును రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. స్వాతంత్ర్యం సిద్ధించి ఏళ్ళు గడుస్తున్నా ఆశించినంతగా గ్రామీణజీవన విధానములో మార్పులు రాకపోగా, అభివృద్ధిలో సైతం ఆశించినంత మార్పులు లేకపోగా పల్లెల సమగ్ర అభివృద్దే ద్యేయంగా ప్రభుత్వం నూతన చట్టముతో ఆదర్శగ్రామాల రూపకల్పనకు బాటలు వేసింది. గ్రామాల్లో పరిశుభ్రమైన పచ్చని పరిసరాలు కలిగి ఉండడం, స్మశాన వాటిక, దహన వాటికలు కలిగి ఉండడం, సేకరించిన చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చే ఘన, ద్రవ వ్యర్ధపదార్ధాల నిర్వహణ వ్యవస్థ, గ్రామంలో బహిరంగ మలవిసర్జన లేకుండా చేయడం, అందరూ మరుగుదొడ్డు వాడే విధంగా చేయడం, ప్రతీ ఇంటికీ మరుగుదొడ్డిని నిర్మించుకుని బహిరంగ మలవిసర్జన లేకుండా చేస్తూ పరిసరాల పరిశుభ్రతను కాపాడడం, వ్యవసాయాధారితమైన గ్రామసీమల్లో సరియైన మార్కెట్ వ్యవస్థ కలిగి ఉండడం మరియు ఆట స్థలాలు కలిగి ఉండి శారీరకంగా, ఆరోగ్యంగా జనజీవనం ఉండేలా చేసి చక్కని ఆరోగ్యవంతమైన గ్రామాలు తీర్చిదిద్దడం లాంటి పలు వినూత్నమైన ఆశయాలతో పరిపాలనను కొనసాగిస్తూ రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర పల్లెలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం పూనుకుని, ఆ క్రతువులో అందరినీ భాగస్వాములను చేస్తున్నది. అంతేకాకుండా ప్రత్యక్ష ప్రజా స్వామ్యానికి ఆలవాలమైన గ్రామ పంచాయతీల పరిపాలన లోనూ ఈ ఆదర్శవంతమైన గ్రామాల భావనను చొప్పించి అందుకు అనుగుణంగా సరియైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నది.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో యువతరం రాజకీయాలల్లో అడుగిడి, వినూత్నమైన ఆలోచనలతో గ్రామాలను సమగ్రముగా అభివృద్ధి చేయాలని కంకణబద్ధులై ప్రజల ఆశీర్వాదముతో ఎన్నిక కావడం జరిగింది. యువతే తారకమంత్రంగా వెలుగొందుతున్న భారతావనిలో పంచాయతీ రాజ్ ఎన్నికలలోనూ అనేక మంది యువకులు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులుగా ఎన్నికకాబడి తమ గ్రామాల బాగుకోసం కార్యోన్ముఖులవుతున్నారు. గతముతో పోల్చితే యువతరం రాజకీయాల్లోకి అడుగిడి, అందల

మెక్కుతున్న వారి సంఖ్య అధికమవుతోంది. అంతేకాకుండా విద్యావంతుల సంఖ్య సైతం అధికమవుతుండడం గమనార్హం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ, ఆదర్శవంతమైన, నమూనా గ్రామపంచాయతీల సంఖ్య పెరుగుతూ మరింతగా వినూత్న పోకడలతో, ముందుకు సాగుతూ, మరిన్ని గ్రామాలకు స్ఫూర్తినిస్తూ ముందుకుసాగుతున్నది. గతములో రాష్ట్రములో ఉత్తమ గ్రామపంచాయతీగా పూర్వ వరంగల్ జిల్లాలోని గంగదేవిపల్లి, సహకార స్ఫూర్తిని పుణికిపుచ్చుకుని దశాబ్దాలుగా సహకార ఉద్యమస్ఫూర్తి ప్రతిబింబిస్తూ నేటికీ విజయవంతముగా అమలవుతున్న సహకార సొసైటీలు కలిగిన పూర్వ కరీంనగర్ జిల్లా లోని ములుకనూర్ గ్రామము మరియు పూర్వ నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ గ్రామాలు ఆదర్శవంతమైన గ్రామాలుగా కొనసాగుతుండగా నేడది అధికమవుతోంది. గంగదేవిపల్లి,ములకనూర్ మరియు అంకాపూర్ లే కాకుండా సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామము సైతం ఆదర్శ గ్రామముగా తయారయి, ఎందరికో స్ఫూర్తినిస్తూ, అవార్డులను వరిస్తూ అభివృద్ధి పథంలో ముందుకుసాగుతున్నది. ఇలా ఒకటేమిటి అంశాలవారీగా గ్రామాలు తనదైన శైలిలో ప్రత్యేకముగా ముందుకుసాగుతూ శతశాతం పన్నుల వసూలు గ్రామాలుగా, శత శాతం బహిరంగ మలవిసర్జన గ్రామాలుగా, శత శాతం డిజిటల్ గ్రామాలుగా, శత శాతం పారిశుధ్యం అవలంబిస్తున్న గ్రామాలుగా, శత శాతం బ్యాంక్ ఖాతాలు కలిగిన గ్రామాలుగా రూపొందుతూ అభివృద్ధిలో నూతన పంధాను అనుసరిస్తున్న నవభారత గ్రామీణ జీవన విధానమును రూపొందిస్తున్నాయి. ఇలాంటి మహత్తరమైన ప్రజాసేవకు పునరంకితమవడానికి యువతరం ముందుకురాగా, విధ్యా వంతులు అధికంగా ఉండడం పల్లెల ప్రాభవానికి పునరుజ్జీవం కలిగిస్తూ, అభివృద్ధికి ప్రాణం పోస్తున్నది. ఇలాంటి అత్యంత ఆవశ్యకమైన గ్రామీణుల అభివృద్దే ధ్యేయంగా కలిగిన పల్లెపరిపాలనలో సమూల మార్పులు చేపట్టే విధంగా నూతన పంచాయతీ రాజ్ చట్టములో అధికారాలు, విధులు, బాధ్యతలు రూపొందించుకుని వారికి శిక్షణ ఇప్పించి ప్రభుత్వం గ్రామోభ్యుదయానికి శ్రీకారం చుట్టింది.

నేటి గ్రామీణ పరిపాలనలో యువకులు, విద్యావంతులే కాకుండా మహిళా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం విరివిగా పెరిగింది. అవనిలో సగభాగం ఆక్రమించిన మహిళామణులకు స్థానిక స్వపరిపాలనలోనూ పెద్ద పీట వేసి యాభై శాతం రిజర్వేషన్ కల్పించడంతో మహిళా ప్రజాప్రతినిధులు యాభైశాతానికి పైకి ఎగబాకింది. అంతేకాకుండా కొన్ని చోట్ల జనరల్ స్థానాల్లోనూ అతివలు అందమెక్కడంతో అరవై,డెబ్బయి శాతంతో మహిళా ప్రజాప్రతినిధులు పదవుల్లో కొనసాగు తుండడంతో మహిళాశక్తి పెరిగింది. అంతేకాకుండా ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నట్లుగా గ్రామ ప్రథమ పౌరురాలుగా గ్రామానికి చక్కని వెలుగునిచ్చే కార్యక్రమాలతో గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధితో పయనింప చేస్తారనడంలో ఎలాంటి సందేహము లేదు. పంచాయతీ పరిపాలనలోని ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వము అంతే పదునైన, బాధ్యాతాయుతమైన చట్టాన్ని తీసుకొచ్చి పల్లెల్లో అభివృద్ధి ప్రభవించాలని కోరుకుంటున్నది. అంతేకాకుండా పల్లెల ప్రగతికి తొలిమెట్టు అయిన ప్రథమ పౌరులు/పౌరురాలు అయిన సర్పంచ్ పట్ల అంతే గురుతర బాధ్యతను కలిగి ఉన్నందున చట్టములో విధులు, బాధ్యతలు నెరవేర్చని వారి పట్ల కఠినమైన ధోరణిని అవలంభించే విధముగా పొందుపరుచుకోవడం జరిగింది. పల్లె ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వచ్చిన యువతరం, విద్యావంతులు, మహిళలు నూతన పంచాయతీ రాజ్ చట్టములోని అభివృద్ధి సారాన్ని ఆకళింపు చేసుకుని అందుకు అనుగుణంగా బాటలు వేయాలని ప్రభుత్వం, ప్రజలు కోరుకుంటున్నారు. తద్వారా సుస్థిరమైన, సమగ్రమైన, శాంతియుతమైన పల్లె జీవనవిధానాన్ని రూపొందించి బంగారు తెలంగాణలో బంగారు గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం పిలుపు మేరకు, తమకు రాజకీయ అవకాశాన్నిచ్చిన ప్రజల కోరిక మేరకు అభివృద్ధిలో భాగస్వాములవుతూ, కొంగొత్త గ్రామీణ జీవనాన్ని తయారుచేసి బంగారు

గ్రామాలుగా తీర్చిదిద్దాలి. ఎన్నిక కాబడిన పాలక వర్గము నూతన చట్టమే ధ్యేయంగా, ఆదర్శ గ్రామాలే లక్ష్యంగా పరిపాలనలో తమదైన రీతిలో ముందుకు సాగుతూ తెలంగాణ రాష్ట్రములోని పల్లెల సమగ్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి, రాష్ట్రానికి తద్వారా తమ గ్రామానికి వన్నె తెచ్చేవిధముగా పునరంకితమవ్వాలని కోరుకుంటున్నాము.

(ఆంధ్రప్రభ దిన పత్రికకు మాత్రమే పంపబడుచున్నది)

ఎ. శ్యామ్ కుమార్,
విస్తరణాధికారి(పి. ఆర్ &ఆర్. డి), వరంగల్ అర్బన్,

వృద్ధులు.. సంపూర్ణ జీవితానికి నిలువెత్తు నిదర్శనాలు..

వృద్ధులు.. సంపూర్ణ జీవితానికి నిలువెత్తు నిదర్శనాలు.. కుటుంబ వ్యవస్థకు ఆయువు పట్లు.. నేటి తరానికి మార్గదర్శకులు.. కానీ నేటి ఆధునిక సమాజంలో వాళ్ల చిరునామాలు అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు. మరీ కింది స్థాయి వాళ్లయితే ఫుటపాతలే. నాగరికమని చెప్పుకుంటున్న ఈ రోజుల్లో మన పెద్దల (వృద్ధులు) పట్ల అనాగరిక చర్యలకు నిలువెత్తు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి పరిస్థితులు. అందరూ కాకున్నా.. ఎక్కువ మంది వృద్దులు ఒంటరి జీవితాలు అనుభవిస్తున్నారు. తమ ఇళ్లల్లోనే పరాయి వాళ్లలాగా బతుకులు వెళ్లదీస్తున్నారు. కొడుకులు, కోడండ్లు, కూతుళ్లు, అల్లుళ్లు ఎవరైతేనేమి.. మనుమలు, మనుమరాళ్ల ముందు ఛీత్కారాలకు గురవుతున్నారు. నూటికి తొంభైమంది పరిస్థితి ఇదే అంటే కాదనే వాళ్లెవరూ ఉండరు. ఎందుకంటే ఇది సత్యం. మనకళ్ల ముందు కనిపిస్తున్న వాస్తవం. ఈ రోజుల్లో వృద్ధులకు ఎవ్వరూ అంత ప్రాధాన్యం ఇవ్వట్లేదు. కోడలైనా, అల్లుడైనా, సొంత కూతురైనా, కొడుకైనా.. తాము ఓ స్థాయికి ఎదిగాక ఎక్కివచ్చిన నిచ్చెనను కాలితో తోసేస్తున్నారు. వృద్ధాప్యంలో కన్నబిడ్డలే తమ పాలిట శత్రువులుగా మారుతున్నారు. దూషణలకు పాల్పడటమే కాకుండా కొందరు శారీరక హింసకూ పాల్పడుతుండటం పతనమవుతున్న మానవతా విలువలకు నిదర్శనం. డబ్బు సంపాదన పై పడి కడుపున పుట్టిన బిడ్డలనే కేర్ సెంటర్లలో చేర్చే ఈ రోజుల్లో వృద్ధులైన తల్లిదండ్రులను సైతం ఓల్డేజ్ హోముల్లో చేర్చేస్తున్నారు. ఆప్యాయతగా మాట్లాడే వారు లేకుండా పోవడంతో వృద్ధుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతోంది. ఈ విషయంలో పల్లె పట్నం తేడా లేదు, ధనిక, బీద భేదం లేదు. అందరివీ ఇవే బాధలు, కన్నీటి కథలు! నైతిక విలువలు కనుమరుగయ్యాయి. మానవ సంబంధాలు అవసరానికి మాత్రమే పరిమితమవుతున్నాయి. కడదాకా తోడుండి కాటికి పంపాల్సిన సంతానం కనుమరుగవుతున్నారు. మనం ఎదుర్కోబోయే కష్టాలను ముందే ఎదుర్కొని గుణపాఠాలు నేర్చుకొని మనం ఆ కష్టాలు ఎదుర్కోకుండా మనకొక మంచి మార్గం చూపిన వాళ్ళు.. మనం నడవబోయే దారిలో ముందే నడిచి ఎక్కడ ముళ్ళున్నాయో, ఎక్కడ మంచిమార్గం ఉందో ముందే తెలుసుకుని మనకు తెలియచేసిన వాళ్లు. ఇప్పటి సమాజాన్ని మనకంటే ముందు స్వప్నించిన వాళ్లు. దీని నిర్మాణానికి మనకంటే ముందు రాళ్లెత్తిన వాళ్లు. చరిత్రకు ప్రత్యక్ష సాక్షులు వాళ్లు. వాళ్లు.. మనవాళ్లు. మన పెద్దలు. వయోవృద్ధులు. ప్రతి అంశంలోనూ వాళ్లకు ఒక అనుభవం ఉంటుంది. ఆలోచన ఉంటుంది. తమదైన దృష్టికోణం ఉంటుంది. గతాన్ని భవిష్యత్తుతో ముడివేస్తూ వర్తమానంతో జరిపే సంభాషణ వాళ్ల జీవితసారం. అందుకే మన పెద్దలను కేవలం వయోవృద్ధులుగా చూడొద్దు. అనుభవాగ్యులుగా చూడండి. ఇంట్లో పరిస్థితులన్నీ వారితో చర్చించండి. వాళ్లూ మనలో ఒకరిగా గుర్తించి ప్రతి విషయాన్ని వారితో పంచుకోండి. మన పిల్లలముందు కించపరచకుండా వాళ్ల ప్రాధాన్యాన్ని పిల్లలు తెలుసుకునేలా చేయండి. లేకుంటే రేపు.. మన పిల్లలు కూడా.. మనల్ని ఇంకా ఘోరాతి ఘోరంగా చూడాల్సి రావొచ్చు. జీవిత చరమాంకంలో కుటుంబంలోని వృద్దులు ప్రశాంతంగా

కాలం గడపడానికి అవసరమైన చేయూత అందజేయడం కుటుంబసభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్న వారితో ప్రతిరోజు కాసేపైనా గడపండి. వారి అభిప్రాయాలను గౌరవించి కుటుంబంలో ఓ గుర్తింపు ఉన్నదన్న విశ్వాసాన్ని వారిలో కలిగించాలి. కుటుంబమే బాల్యానికి నాంది.

మన దేశంలో 60 ఏళ్ళకు మించిన వృద్ధులు దాదాపు 11కోట్ల మంది ఉన్నట్టు 2011 జనాభా లెక్కలు చెబుతున్నాయి. మరో 20 ఏళ్ళలో ఈ సంఖ్య రెట్టింపు కాగలదని అంచనా. అనగా మనిషి జీవన పరిమాణం పెరుగుతుంది. ఇది మంచి పరిణామమే. 1990లో ఐక్యరాజ్య సమితి వృద్ధుల కోసం ఒక ప్రణాళికను రూపొందించి ప్రపంచ దేశాలన్నీ తప్పనిసరిగా అమలు చేయాలని కోరింది. పర్యవసానంగా 1999 సంవత్సరంలో మన దేశంలో వృద్ధుల సంక్షేమానికి ఒక జాతీయ ప్రణాళికను ఏర్పాటు చేశారు. ఆర్థిక భద్రత, ఆరోగ్య రక్షణ, నివాస వసతి, ఈ మూడింటిని దృష్టిలో పెట్టుకొని ప్రణాళికను రూపొందించారు. అయితే అది ఎటువంటి కార్యాచరణకు నోచుకోలేదు. కాని పాశ్చాత్య దేశాలు వృద్ధుల సంరక్షణకు పలు చట్టాలు రూపొందించాయి. బతికినంతకాలం వృద్ధులను కుటుంబ సభ్యులు ఆదరణతో చూసుకునే విధంగా పటిష్ఠ నిబంధనలు చట్టంలో పొందుపరచారు. ఆర్థిక భద్రత సైతం వారికి లభిస్తుంది. ఎవరూ లేనివారికోసం ప్రత్యేక సంరక్షణ కేంద్రాలనూ అనేక దేశాలు ఏర్పాటు చేశాయి. మరీ ముఖ్యంగా వృద్ధుల్లో... వయసురీత్యా వచ్చే ఆత్మన్యూనత భావనలను పోగొట్టడానికి కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా సేవలంద జేస్తున్నాయి. వృద్ధుల భద్రతకోసం కొన్ని దేశాల్లో ప్రత్యేక పోలీసు సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే వృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. ఆసరాగా, బతుకుకు భరోసాగా నెలకు రూ. 1000 పింఛన్ అందజేస్తుంది. రాష్ట్రంలో 13,36,119 మందికి వృద్ధాప్య ఫించన్ అందుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ప్రతి నెల 133.62 కోట్లు ఖర్చు చేస్తుంది. అలాగే సీనియర్ సిటిజన్ కార్డును అందిస్తుంది. ఈ కార్డుతో బస్సు, రైలు ప్రయాణంలో రాయితీ లభిస్తుంది. ఇది కొంత వరకు మేలు కలిగించిన ప్రభుత్వాలు ఇంకా చేయవలసి వుంది.

ప్రతి బ్యాంకులో క్యూ తో నిమిత్తం లేకుండా సీనియర్ సిటిజన్లకు లావాదేవీలు జరిపే సదుపాయం కల్పించాలి. కార్పొరేట్ ఆస్పత్రులలో 25 శాతం రాయితీ కల్పించి ఆ విషయాన్ని ఆసుపత్రి బోర్డులపై ప్రచురించాలి. రాష్ట్ర ప్రభుత్వంలో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ఒక మంత్రిని నియమించాలి. సీనియర్ సిటిజన్లు ఎదర్కొంటున్న సామాజిక బాధలు పరిష్కరించడానికి ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలి. అనారోగ్యంతో బాధపడే వృద్ధులకు ఉచిత వైద్య సహాయం అందచేయాలి. 2007లో తల్లిదండ్రులు -పెద్దల పోషణ, సంక్షేమ చట్టం' అమలులోకి వచ్చింది. అయినా, చట్ట నిబంధనలు కాగితాలకే పరిమితం కావడంతో వృద్ధుల సమస్యలు తీరనేలేదు. అనేక రాష్ట్రాల్లో కనీస మాత్రంగానైనా చట్టం అమలవుతున్న దాఖలాలు కనబడటం లేదు. తల్లిదండ్రుల్ని పట్టించుకోనివారికి మూడు నెలల వరకు జైలు, అయిదు వేల రూపాయల జరిమానా లేదా రెండూ విధించే అధికారాన్ని ట్రిబ్యునళ్లకు ఈ చట్టం కల్పించింది. భరణాన్ని ఎగ్గొట్టినవారికి నెలరోజుల వరకు జైలుశిక్ష పడుతుంది. వృద్ధులకు అండగా నిలిచే ఇలాంటి నిబంధనలు ఎన్నో చట్టంలో ఉన్నాయి. చట్ట ప్రకారం వృద్ధులు తమ సమస్యలను నేరుగా ఆర్డీవో స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చు. కానీ, సరైన అవగాహన లేకపోవడంతో అధికశాతం వృద్ధులైన తల్లిదండ్రులు నేరుగా పోలీసులు, న్యాయ స్థానాలను ఆశ్రయిస్తున్నారు. వృద్ధులకు రైలు ప్రయాణంలో రాయితీ సౌలభ్యం ఉన్నా, అందుకు అనుగుణంగా సీట్లు ఉండవు. ఒంటరిగా జీవించే వృద్ధులకు ఇళ్లవద్ద భద్రత కొరవడుతోంది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినా, వారికి ప్రాధాన్యం దక్కడం లేదు. బ్యాంకులు, పింఛను కార్యాలయాల వద్ద నిత్యం వరసల్లో ఈసురోమంటూ నిలబడక తప్పడం లేదు. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి బాధ్యత యువత, ప్రభుత్వాలపై వుంది.

వృద్ధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :-

వయసుతో పాటే వచ్చే వ్యాధుల నుంచి, ఆ బాధల నుంచి తప్పించుకోవడం మన చేతుల్లోనే ఉంది. ముసలితనంలో జబ్బులు సహజమని చాలా మంది నమ్ముతుంటారు. నిజానికి యుక్త వయసు నుంచే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్య కరమైన జీవన విధానాన్ని అలవర్చుకుంటే మలి వయసులో ఆరోగ్యంతో ఆహ్లాదంగా జీవించవచ్చు. అందుకే యుక్త వయసులో చక్కటి జీవన సరళిని అలవర్చుకోవటమంటే ఒక రకంగా మలి వయసుకు మనం చేసే జీవిత భీమా. ఏమీ చేయలేని, చేసుకోలేని నిస్సహాయత, ఒంటరితనం, నిరాదరణ వంటి వృద్ధుల్లో చాలా ఎక్కువ. దీనికితోడు వృద్ధుల్లో 30 శాతానికిపైగా పేదరికంలోనే జీవిస్తున్నారని సర్వేల్లో వెల్లడైంది.

ఆర్థిక కారణాల వల్ల వృద్ధుల జీవన ప్రమాణాలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. భాగస్వామి మరణించడంతో ఒంటరితనం, లేదా భాగస్వామి ఎక్కడో దూరంగా ఉండటం, పిల్లలంతా బయటకు వెళ్లిపోతుంటే రోజంతా ఇంట్లో ఒంటరిగా గడపాల్సి రావడం ఇవన్నీ వృద్ధుల్లో కుంగుబాటుకు దారితీసేవే. ఈ సమస్యలు శారీరక, మానసిక ఆరోగ్యం పై కూడా ప్రభావం చూపుతున్నాయి. మన జీవన పరిస్థితులు వైద్య సదుపాయాలు మెరుగవుతున్న కొద్ది ఆయఃప్రమాణాలు మెరుగవుతున్నాయి.

ఒక రకంగా ఆధునిక వైద్యరంగం సాధించిన అద్భుత పురోగతి ఇది. అందుకే ఇప్పుడు పదవీ విరమణ అంటే మలి వయసు కింద లెక్క. కానీ ఇప్పుడు పదవీ విరమణ అంటే జీవితంలో మరో దశకు ఆరంభం.. మనం... జీవితంలో బాధ్యతలన్నీ తీరిపోయి, బంధీలన్నీ వదిలించుకున్న మలి వయసులో ఎంతో హాయిగా ఉల్లాసంగా గడిచిపోవాలి. కాలు మీద కాలు వేసుకుని కూర్చుని జీవితాన్ని ఆస్వాధించాల్సిన సమయం ఇది. కానీ వయసు మీదపడే కొద్ది కొన్ని రకాల వ్యాధులు వస్తుంటాయి. ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా వైద్యున్ని సంప్రదించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే ఊరట లభిస్తుంది. వృద్ధులు తమ దైనందిన జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా వ్యాధుల బారినపడకుండా చూసుకోవడంతోపాటు తమ జీవితాన్ని ఆనందంగా గడుపోచ్చు.

మన శరీర అవయవాలకు తగినంత శ్రమ, వ్యాయామం ఉండేలా చూసుకోవాలి. ఆహారం, వ్యాయామం, ముఖ్యంగా పరిశుభ్రత మీద శ్రద్ధ పెట్టాలి. మనవలు, మనవరాళ్లతో ఎక్కువ సమయం గడిపే వృద్ధులు శారీరకంగా, మానసికంగా మరింత చురుకుగా ఉంటున్నట్లు, దీంతో మరణం ముప్పు, ఆరోగ్య సమస్యలు 37 శాతం తగ్గుతున్నట్లు అధ్యాయ నాలు సూచిస్తున్నాయి.

నేటి బాలలే రేపటి పౌరులు, నేటి పౌరులే రేపటి పెద్దలు, వృద్ధులు కాబట్టి వృద్ధులు కూడా అవస్థలుపడకుండా అలమటించి పోకుండా చేసే బాధ్యత యువతకు, ప్రభుత్వానికి వుంది. అందుకే వృద్ధులను ఆదుకోండి ఎందుకంటే మనం కూడా ఎప్పుడో ఒక్కప్పుడు తప్పక వృద్ధులవుతారు కాబట్టి.

ఎం. ప్రదీప్ కుమార్,
రిసెర్చ్ అసోసియేట్, టి.ఎస్.ఐ.ఆర్.డి.

వేసవిలో నువ్వుల సాగు లాభదాయకం

ఖరీఫ్‌లో వర్షాధారంగా పండించే నువ్వుల కంటే వేసవిలో ఆరుతడిగా వేసినప్పుడు చీడపీడల బెడద తక్కువగా ఉండి, విత్తన నాణ్యత పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చు. మురుగు నీరు నిలువని తేలికైన నేలలు శ్రేష్టం. నీరు నిలిచే ఆమ్ల, క్షార గుణాలు గల నేలలు పనికి రావు. నేలనే 2-4 సార్లు మెత్తగా దున్ని, రెండు సార్లు గుంటక తోలి చదును చేయాలి.

ఎకరానికి 2.5 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనానికి మూడింతల ఇసుక కలిపి గొర్రుతో వరుసల్లో విత్తుకోవాలి. వరుసల మధ్య 30 సె.మీ (12 అంగుళాలు) మరియు మొక్క మధ్య 15 సె.మీ (ఆరు అంగుళాలు) దూరం ఉండేలా విత్తుకోవాలి. నువ్వుల రకాలైన శ్వేత, హిమ (జె.సి.యస్ 9426), రాజేశ్వరి, చందన, ఎలమంచిలి, 66(శారద), గౌరి వంటి వాటిని వేసవిలో సాగు చేయవచ్చును. వేసవిలో జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు విత్తుకోవాలి.

కిలో విత్తనానికి 3గ్రా॥ మాంకోజెబ్‌తో విత్తన శుద్ధి చేయాలి. పంట తొలిదశలో రసం పీల్చే పురుగుల బారి నుండి కాపాడటానికి ఇమిడాక్లోప్రిడ్ 2.0 మి.లీ.లో విత్తనానికి కలిపి శుద్ధి చేసుకోవాలి.

వేసవిలో ఆఖరు దుక్కిలో ఎకరానికి 4 టన్నుల పశువుల ఎరువు, 6 కిలోల నత్రజని, 8 కిలోల పొటాస్ మరియు 8 కిలోల భాస్వరాన్నిచ్చే ఎరువులు వేసుకోవాలి. విత్తన 30 రోజుల తరువాత మరో 18 కిలోల యూరియా అందజేయాలి. వీటితో పాటు 8 కిలోల నత్రజని (15-18 కిలోల యూరియా) అధనంగా పైపాటుగా వేసుకోవాలి.

వేసవిలో విత్తిన వెంటనే పలుచటి తడి ఇవ్వాలి. పూత, కాయ మరియు గింజకట్టు దశల్లో తడులు ఇవ్వాలి. నువ్వులు సాగు చేసే నేలల్లో తేమ ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో మొక్కల శాఖీయోత్పత్తి మాత్రమే జగిరి ఆకులు, కొమ్మలు ఎక్కువగా వచ్చి పూత మరియు కాయ రాకుండా నిలిచి పోవడం జరుగుతుంది. కావున ఈ పంట సాగు చేసేటప్పుడు ఎక్కువ మోతాదులో నీరు అందజేయకూడదు.

పెండి మిథాలిన్ 30% ఎకరానికి 600 నుంచి 800 లీటర్ల చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజు గాని పిచికారి చేసుకోవాలి. మొక్కలు మొలిచిన 15 రోజులకు అధనపు మొక్కలను తీసివేయాలి. విత్తిన 20-25 రోజులప్పుడు గొర్రుతో అంతరకృషి చేసుకోవాలి.

ఆకులు పసుపు రంగుకు మారి రాలటం ప్రారంభమైనప్పుడు 75% కాయలు లేత పసుపు వర్ణానికి వచ్చినప్పుడు పైరు కోయాలి. కోసిన పంటను కట్టలుగా కట్టి తలక్రిందులుగా నిలబెట్టాలి. 5-6 రోజులు ఎండిన తరువాత కట్టెలతో కొట్టి నూర్పిడి చేయాలి.

గింజల్లో తేమ 8 శాతానికి తగ్గే వరకు ఎండలో ఆరబెట్టాలి. గోనె సంచుల్లో నిల్వ చేయాలి. నిల్వ ఉంచిన సంచులపై మలాథియాన్ పొడిని చల్లాలి. పురుగు పట్టకుండా అప్పుడప్పుడు ఎండలో ఆరబెట్టాలి.

తెల్ల నువ్వుల రకాలకు, పొట్టు తొలగించిన నువ్వుల పప్పుకు ఎగుమతి ప్రాధాన్యత కలదు. ఒకే పరిమాణం గల నాణ్యమైన విత్తనం, పురుగు మందులు అవశేషాలు లేనిదిగా ఉన్న ఎడల ఎగుమతికి అనుకూలం ఈ విధంగా మెలుకువలను పాటిస్తే వేసవిలో నువ్వుల సాగు లాభదాయకంగా ఉంటుంది.

పి.సాధ్వి (విస్తరణ శాస్త్రవేత్త)

డా॥ ఆర్ ఉమారెడ్డి (సహ పరిశోధన సంచలకులు)

ఎన్. నవత (సేద్య విభాగ శాస్త్రవేత్త)

బి.మాధవి (సేద్య విభాగ శాస్త్రవేత్త)

Published by: Pausumi Basu, IAS Chief Executive Officer, on behalf of TSIRD,Govt. of Telangana, Hyderabad.